సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ వారపత్రిక

RNI No. APTEL 2015/ 66622

# రాజధాని వార్తలు

www.rajadhanivartalu.com facebook.com/rajadhaniv

అమరావతి సోమవారం 4 - ఆదివారం 10 జూలై, 2016 సంపుటి : 1 సంచిక 41 | ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు పత్రిక | Whatsapp No: 9440662699 | పేజీలు 8 వెల : రూ. 5.00

# జయహో

# తేజస్



**బెంగళూరు :** భారత శాస్త్రవేత్తల మూడున్నర దశాబ్దాల కఠోర శ్రమ ఫలించింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన యుద్ధవిమానం తేజస్ శుక్రవారం వాయుసేనలోకి ప్రవేశించింది.

ప్రభుత్వరంగసంస్థ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్) స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతోతయారుచేసిన తేలికపాటి యుద్ధవిమానాన్ని దక్షిణాది వాయుసేన అధిపతి ఎయిర్ మార్షల్ జస్బీర్ వాలియా, హెచ్ఏఎల్ ఛైర్మన్ సువర్ణ రాజు సమక్షంలో రెండు తేజస్‌లను వాయుసేనకు హెచ్ఏఎల్ అధికారులు బెంగళూరులో అందజేశారు. ఇటువంటి సందర్భాల్లో సర్వమతప్రార్థనలు నిర్వహించే వాయుసేన తదనుగుణంగా ప్రార్థనలు జరిపారు. అనంతరం.. హెచ్ఏఎల్ అధికారులు బెంగళూరు స్థావరంగా ఉన్న వాయుసేన 45వ స్క్వాడ్రన్‌కు ఈ విమానాలను అందజేశారు.

**మిగ్-21ల స్థానంలో..**

మిగ్ యుద్ధవిమానాలు పాతబడిపోయి, ప్రమాదాలకు ఆలవాలంగా మారటంతో ఇకపై తేజస్‌లను వినియోగించుకోనుంది. తేజస్ విమానాల్ని వాయుసేనకు అందించటానికి ముందు దానిపై పూర్తిస్థాయిలో సమగ్ర పరీక్ష జరిపారు. మూడువేలసార్లు గగనతలంలోకి ఎగిరిన తేజస్.. మొత్తంగా రెండు వేల గంటల పాటు ఎటువంటి అంతరాయం లేకుండా ప్రయాణించింది. యుద్ధవిమానాల్లో ప్లస్ నాలుగోతరానికి (ఫోర్త్‌ప్లస్ తరానికి) చెందిన తేజస్‌కు గాజుతో కూడిన పారదర్శక కాక్‌పిట్ ఉంటుంది. ఉపగ్రహాధారిత గమన మార్గనిర్దేశక వ్యవస్థ, గగనతలం నుంచి గగనతలంలోకి క్షిపణుల్ని ప్రయోగించేందుకు వీలుగా కంప్యూటర్ ఆధారిత ఏర్పాట్లు ఉన్నాయి. భూమ్మీద ఉన్న శత్రువుల స్థావరాలు, లక్ష్యాలపైకి కూడా బాంబుల్ని వేయగల సామర్థ్యం దీని సొంతం. కంటిచూపునకు అందని లక్ష్యాలపైనా తేజస్ క్షిణుల్ని ప్రయోగించగలదు. అంతేకాదు.. ఇంధనం అవసరమైనప్పుడు ఆకాశంలోనే ఒక తేజస్ నుంచి మరో తేజస్‌కు ఇంధనాన్ని బదిలీ చేయవచ్చు. తన శ్రేణికి చెందిన యద్ధవిమానాల్లో తేజస్ ప్రపంచంలోకెల్లా అత్యంత తేలికైనది, చిన్నది.

సరికొత్త తేజస్‌తో 'ఫ్లయింగ్ డాగర్స్' స్క్వాడ్రన్ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ మాధవ్‌రంగాచారి దాదాపు ఏడు నిమిషాల పాటు వినువీధిలో విన్యాసాలు చేశారు. గంటకు 900 కి.మీ.ల వేగంతో 1500 అడుగుల ఎత్తు వరకూ విమానాన్ని తీసుకెళ్లారు. అనంతరం తేజస్ కిందికి చేరుకున్నపుడు వాయుసేన సిబ్బంది జల ఫిరంగులతో నీటిని చిమ్ముతూ స్వాగతం పలికారు. రంగాచారి విలేకర్లతో మాట్లాడుతూ తేజస్‌లో తన ప్రయాణ అనుభవాల్ని వివరించారు. "1500 అడుగుల ఎత్తులో ఉన్నపుడు ప్రపంచంలోకెల్లా అత్యంత ఎత్తైన ప్రదేశంలో ఉన్నట్టుగా గొప్ప అనుభూతి కలిగిందని,వాయుసేనలో చేరిన తొలి తేజస్‌ను నడిపించటం గర్వకారణంగా భావిస్తున్నానన్నారు.

**సామర్థ్యం రెట్టింపు**

విమానాల అందజేత కార్యక్రమం అనంతరం హెచ్ఏఎల్ అధిపతి సువర్ణరాజు విలేకర్లతో మాట్లాడుతూ.. 'మూడో తేజస్ కూడా సిద్ధంగా ఉంది. అక్టోబరు నాలుగో తేదీన వాయుసేన దినోత్సవం రోజున దాన్ని అందజేస్తాం. ఈ ఏడాది పూర్తయ్యేలోపు ఐదో తేజస్‌ను కూడా అందిస్తాం' అని తెలిపారు. ప్రస్తుతం ఏడాదికి ఎనిమిది తేజస్‌లను హెచ్ఏఎల్ తయారుచేయగలదని, రూ.1200 కోట్ల వ్యయంతో ఈ సామర్థ్యాన్ని రెట్టింపు చేయనున్నట్లు చెప్పారు. వచ్చే ఏడాదికల్లా రెట్టింపు సామర్థ్యాన్ని సంతరించుకుంటామన్నారు. 2017లో తేజస్‌కు ఫైనల్ ఆపరేషనల్ క్లియరెన్స్ లభించగలదన్న భరోసాను వ్యక్తం చేశారు. 2018 నాటికి మొత్తం 18 (ఒక స్క్వాడ్రన్) తేజస్‌లను వాయుసేనకు అభివృద్ధి చెందిన దేశాల ఆంక్షల మధ్య సొంతంగా అన్నీ సమకూర్చుకొని తయారుచేయటానికి సమయం పడుతుందన్నారు. "తేజస్ తయారీలో స్వదేశీ సాంకేతికత 60 శాతం. విదేశాల నుంచి 126 రకాల విడి భాగాల్ని దిగుమతి చేసుకుంటున్నాం. వాటిని ఇక్కడే తయారు చేసేలా ప్రైవేటు సంస్థల్ని ప్రోత్సహిస్తున్నాం. ఆ సంస్థలు ఎంత త్వరగా విడిభాగాల్ని తయారుచేస్తే అంతవేగంగా తేజస్‌లను రూపొందివచ్చు" అని పేర్కొన్నారు.

## యుద్ధ విమానాల ఎగుమతికి సిద్ధం : పారికర్

"దేశం గర్వించే క్షణమిది. దేశీయంగా అభివృద్ధి చేసిన తేజస్ యుద్ధ విమానాలు వైమానిక దళంలోకి ప్రవేశించాయని పారికర్ ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వైమానిక దళానికి 2025 నాటికి 120 తేజస్ యుద్ధ విమానాలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. భారత మిత్ర దేశాలకు ఎగుమతి చేయడానికి ఈ యుద్ధ విమానాలు అందుబాటులో ఉంటాయని చెప్పారు. తేజస్ విమానాల పట్ల ఇప్పటికే శ్రీలంక, ఈజిప్టు ఆసక్తి కనబర్చినట్లు రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి.

## పుష్కరాల పనులపై ముఖ్యమంత్రి సమీక్ష



**రాజధాని ప్రతినిధి, విజయవాడ:** కృష్ణా పుష్కరాలపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. పుష్కర పనులు పూర్తి చేయడానికి నెల మాత్రమే సమయం ఉందని, పనులు ముమ్మరం చేయాలని సూచించారు. నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తికాకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. పుష్కరాలకు వచ్చే భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. భక్తుల కోసం రహదారికి ఒక వైపు బారికేడ్లు ఏర్పాటు చేయాలి, రహదారి నిర్మాణం, విద్యుత్ పనులు వేగంగా సాగాలని పేర్కొన్నారు. కృష్ణా పుష్కరాల కోసం ప్రభుత్వం రూ.216.42 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు.



మంత్రి మాణిక్యాలరావు 'రాజధాని వార్తలు' పత్రికను చదువుతున్న దృశ్యం...

## పుష్కరాలకు 'రాజధాని వార్తలు'

## ప్రత్యేక సంచిక రావడం హర్షణీయం

### రాష్ట్ర దేవాదాయ శాఖా మంత్రి మాణిక్యాలరావు

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** కృష్ణా పుష్కరాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి నుంచి ప్రచురింపబడుతున్న తొలి తెలుగు పత్రిక 'రాజధాని వార్తలు' ప్రత్యేక సంచికను రూపొందించడం హర్షించదగిన విషయమని, ఈ సంచికకు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని రాష్ట్ర మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెంలో శ్రీమద్ది ఆంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గన్న రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు 'రాజధాని వార్తలు' తెలుగు పత్రికను పరిశీలించారు. అనంతరం 'రాజధాని వార్తలు' అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

## ఈవారం రాజధాని

- భాగస్వామ్య కంపెనీల ద్వారా తెలుగు రాష్ట్రాలో ప్రాజెక్టుల పూర్తి
- మహిళా శిశుసంక్షేమ శాఖ కార్యాలయంను ప్రారంభించిన మంత్రి పీతల సుజాత
- చైనా పర్యటనలో భారీ పెట్టుబడులకు అవకాశం..సీఎం.చంద్రబాబు
- రైల్వే కౌంటర్ల వద్ద 5 నిమిషాలలో టికెట్టు లభ్యం : రైల్వే మంత్రిత్వ శాఖ
- ఉద్యోగులకు ఇంట నిర్మాణం అడ్వాన్సు పెంపు
- విజయవాడలో కృష్ణా పుష్కరాల పనులు నెలలోగా పూర్తి చేయాలి: చంద్రబాబు ఆదేశం
- కృష్ణా, గుంటూరు,కర్నూలు జిల్లాల్లో 379 పంచాయితీరాజ్ కార్యాలయాలు ఏర్పాటు

# ముఖ్య నగరాలలో విజయవాడ ప్రత్యేకం



జనంతో కిక్కిరిసన విజయవాడ


అమ్మవారి గుడికే కాదు, అక్కడి రాజకీయాలకు , ప్రజల మేథోసంపత్తికి, రాజకీయ చైతన్యానికి విజయవాడ ప్రత్యేకం.. పేరుకి అమరావతి, ఆంధ్రప్రదేశ్ రాజధాని అయినా,జనాభాలో మాత్రం విజయవాడదే పై చేయి. దీని పాపులారిటీ, గుంటూరుకి కూడా లేదు. నిజానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్య నగరాల్లో విజయవాడ స్థానం వేరు. ఆంధ్రప్రదేశ్ తాత్కాలిక రాజధాని విజయవాడ రెండేళ్ళ తర్వాత కళకళ్ళాడుతోంది. మొదట్లో ఇంకా సదుపాయాలు లేవన్న ఉద్యోగులు తాత్కాలిక రాజధానికి తరలి వస్తున్నారు. కొన్ని శాఖలు గుంటూరుకు వెళ్ళినా, చాలావరకు శాఖలు విజయవాడ వైపే మొగ్గు చూపాయి. అలా, విజయవాడ రోజురోజుకీ మరింత జనసమ్మర్ధం కలిగిన ప్రాంతంగా మారుతోంది. కొత్తగా హాస్టళ్ళు వెలుస్తున్నాయి.. కొత్త కొత్త హొటళ్ళు పుట్టుకొస్తున్నాయి. చిన్నా చితకా వ్యాపారాలూ జోరందుకుంటున్నాయి.

ఎన్ని కష్టనష్టాలున్నా ఉద్యోగులూ పెద్ద మనసు చేసుకున్నారు. కుటుంబాల్ని హైద్రాబాద్‌లో వదిలి కొందరు, కుటుంబ సమేతంగా మరికొందరు ఉద్యోగులు విజయవాడకు ఏతెంచారు. దీంతో, విజయవాడలో ఎటు చూసినా సందడి వాతావరణమే కన్పిస్తోంది. కొత్త కార్యాలయాల్లో ఉద్యోగులు పూర్తిస్థాయిలో విధుల్లో పాల్గొంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల నుంచీ ప్రభుత్వ కార్యాలయాల పనుల నిమిత్తం విజయవాడకు వస్తున్నవారి సంఖ్య పెరుగుతోంది. రద్దీగా వుండే విజయవాడ బస్టాండ్ ఇప్పుడు అస్సలేమాత్రం ఖాళీ వుండడంలేదు. రైల్వే స్టేషన్‌దీ అదే పరిస్థితి. షాపింగ్ కాంప్లెక్స్‌లు, పలు బజార్ రోడ్‌లు మునుపటితో పోల్చితే రెండింతలు, మూడింతలు బిజీగా వుంటున్నాయి. నెల రోజుల నుంచీ వ్యాపార పరిస్థితుల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తోందని వ్యాపారులు చెబుతున్నారు. అదే సమయంలో, రహదార్లపై ట్రాఫిక్ నరకయాతనను తలపిస్తోంది. ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇప్పటికే కొన్ని రహదార్లను విస్తరించినా, అవి ముందు ముందు అవసరాలకు ఏమాత్రం సరిపోవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడే ఇలా వుంటే, కృష్ణా పుష్కరాల సమయానికి పరిస్థితి ఎలా వుంటుందోననే ఆందోళన వ్యక్తమవుతోంది. ట్రాఫిక్ కష్టాలెలా వున్నా, రహదార్లు, షాపింగ్ కాంప్లెక్సులు, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటువుతున్న ప్రాంతాలు నిత్యం జనంతో కళకళ్ళాడుతుండడంతో బెజవాడ వాసులు ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. ఎలాగైతేనేం, విజయవాడకు రాజధాని కళ పూర్తిస్థాయిలో వచ్చేసింది. సొంత ఇల్లు సంగతి తర్వాత, అసలంటూ అద్దె ఇళ్ళు కూడా దొరకని పరిస్థితి నెలకొంది విజయవాడ పరిసర ప్రాంతాల్లో. మరోపక్క బహుళ అంతస్తుల నిర్మాణం విజయవాడ - గుంటూరు నగరాల పరిధిలో శరవేగంగా జరుగుతోంది. పెద్దయెత్తున విస్తరించనున్న నగరాలకు, కొత్త భవనాల నిర్మాణంతో కొత్త కళ రానుందన్నది నిర్వివాదాంశం.

## రంజాన్ వేళలు

ఇస్ దుఆ కో కస్‌రత్ సే పఢే.

అల్లాహుమ్మ ఖినా అజాబన్నారి వ ఆద్‌ఖిల్‌నల్ జన్నత మఅల్ అబ్‌రారి యా అజీజు యా గఫ్ఫారు



| తారీఖ్ | రోజే | రోజా | సహరీకా ఆఖ్‌రీ వఖ్త్ | ఇఫ్తార్ కా వఖ్త్ |
|---|---|---|---|---|
| 04-7-16 | పీర్ | 28 | 4-15 | 6-49 |
| 05-7-16 | మంగల్ | 29 | 4-15 | 6-49 |
| 06-7-16 | చహార్‌షంబ | 30 | 4-15 | 6-49 |

సహరీకే ఆఖరీ వఖ్త్ కే 5 మినిట్ బాద్ ఫజర్‌కీ ఆజాన్ దీజాయే







# రాజధాని వార్తలు

కలం

## దేశ సార్వభౌమత్వాన్ని కాపాడదాం...


ఇద్దరి మధ్య ఒక ఒప్పందం కుదురుతున్నదంటే.. అందులోని నిబంధనలు ఇరువురికీ ఆమోద్యయోగ్యంగా ఉండాలి. అదే రెండు దేశాలమధ్య అయితే మరింత జాగ్రత్తల తీసుకోవాల్సిఉంటుంది. కేంద్రం విదేశాలతో ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాల కోసం చేసుకునే ఒప్పందాల్లో దౌత్యాధికారులు కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటారు. దీనిలో భాగంగా ఇరు వర్గాలను నియంత్రించేలా నిబంధనలు రూపొందిస్తారు. ఎందుకంటే దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటం ఏ దేశానికైనా ప్రథమ కర్తవ్యం. ప్రస్తుతం వివిధ మాధ్యమాల ద్వారా తెలుస్తున్న నిబంధనల్ని బట్టి.. అసలు ఆయా కంపెనీలకు సంబంధించి వారు నిర్మాణ పనుల్లో విఫలమైనా, మోసం చేసినా ఎలాంటి శిక్ష, జరిమానా ఉంటుందో ఒక్క నిబంధన కూడా రూపొందించలేదు. అదే సమయంలో– ఏపీ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టే నిబంధనలు మాత్రం బోలెడు ఉన్నాయి. సింగపూర్ కంపెనీలతో ఒప్పందాన్ని భవిష్యత్తులో ఏ రకంగా రద్దుచేసినా కూడా ఏపీ సర్కారు మొత్తం పరిహారం చెల్లించాల్సి ఉంటుందనడం అసంబద్ధంగా ఉంది. ఎందుకంటే ప్రాజెక్టు నిర్మాణం పూర్తయిన తర్వాత సింగపూర్ కంపెనీ దివాళా తీసినా కూడా అప్పును ఏపీ సర్కారు చెల్లించాలనటం , ఏపీ సర్కారు గనుక ఒప్పందం రద్దు చేసుకుంటే 20 శాతం చక్రవడ్డీ కలిపి 150 శాతం వారి ఖర్చులను చెల్లించాలనటం దారుణం...

విపత్తుల వలన ప్రాజెక్టు రద్దయినా కూడా బీమామొత్తంతో పాటు వంద శాతంపెట్టుబడి ఖర్చులను కూడా ప్రభుత్వం చెల్లించాల్సిందే.. అంతే కాదు నిర్ణీత గడువులోగా ప్రభుత్వం వారికి భూమిని అప్పగించలేకపోతే ఒప్పందం రద్దు చేసుకునే హక్కు సింగపూర్ కంపెనీలకే ఉంది. ఇరు వర్గాలకు వివాదాలను లండన్ కోర్టులో తేల్చుకోవాలనడం ఎంతవరకు సబబు ? రాష్ట్రా ప్రయోజనాల కోసం ఒక్క నిబంధనకూడా లేకపోవడం విపక్షాలను, ప్రజలను మనస్సులను తొలిచేస్తోంది. నిర్ణీత గడువులోగా ప్రాజెక్టును పూర్తి చేయకపోతే ఆ కంపెనీకి జరిమానా, శిక్షలు వేయాలంటే ఎలా ? నాణ్యతను ఎవరు పరిశీలిస్తారు అనే అంశాలలో స్పష్టత లేదు. వారి పెట్టుబడి ఎంత ? మన పెట్టుబడి ఏమిటి ? అనేది ప్రజలకు వివరించాలి. నూతన రాజధానని నిర్మాణానికి సంబంధించిన నిర్ణయాల్లో పారదర్శకత ఉండాలి. గతంలో ముఖ్యమంత్రిగా రిలయన్స్‌తో చేసుకున్న ఒప్పందంలో కూడా ఎటువంటి నియమనిబంధనలు లేకపోవడంతో రాష్ట్రం దారుణంగా నష్టపోయిన విషయం తెలిసిందే...

అలాగే చైనా పెట్టుబడులలతో ఒప్పందాలు చేసుకొని పరిశ్రమలను స్థాపించాలనుకోవడం కూడా ఇక్కడి పారిశ్రామికవేత్తలను కలవర పరుస్తోంది. ప్రపంచంలో ఎక్కడ కొత్త ఆవిష్కరణను ప్రారంభించినా ఉదయానికి అచ్చుదానిలాగే ఉండే మరొక దానిని చౌకగా మార్కెట్లో విడుదల చేయడం చైనాకు వెన్నతో పెట్టిన విద్య... వారి సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అధునాతనంగా ఉంటుంది. వారి పెట్టుబడులు కూడా అధిక మొత్తంలో ఉంటాయి. ఇక్కడ ఒక్క సిమెంటు పరిశ్రమ పెడితే రాష్ట్రంలో పది సిమెంటు పరిశ్రమలు మూత పడటం ఖాయం అని పరిశ్రమల సమాఖ్య తెలుపుతోంది. ఆధునిక యంత్రాలను ఉపయోగించడం ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య మరింత ఎక్కువవుతోంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని చంద్రబాబునాయుడు పెట్టుబడులను ఆహ్వానించాలి గాని ,రాష్ట్ర ప్రయోజనాలను, దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా ఉండకూడదని సామాన్యులు కోరుకుంటున్నారు. ప్రస్తుత సింగపూర్ ఒప్పందం చూస్తే రండి బాబూ...రండి...దోచుకుపొండి అన్న చందంగా ఉందని రాష్ట్రీయ, దేశీయ ఆర్థికవేత్తలు అసహనం వ్యక్తం చేయడం ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవాలి. అప్పుడే నిజమైన నవ్యాంధ్రకు రూపకర్తగా ముఖ్యమంత్రి చరిత్రలో నిలిచి పోతారు.

## రుణాలపై శ్వేతపత్రం విడుదల చేయాలి: సీపీఐ

**రాజధాని ప్రతినిధి – విజయవాడ :** రాష్ట్రంలో బ్యాంకుల ద్వారా ఎంతమంది రైతులకు, కౌలుదారులకు రుణాలు మంజూరు చేశారో ప్రభుత్వం శేతపత్రం విడుదల చేయాలని సీపీఐ రాష్ట్ర కర్యాదర్శి కె. రామకృష్ణ డిమాండ్ చేశారు. కౌలు రైతులందరికీ రుణ అర్హత పత్రాలు ఇచ్చి కొత్త రుణాలు మంజూరు చేయాలని సీపీఐ ఆధ్వర్యంలో విజయవాడలో ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఆయన మాట్లాడుతూ కౌలుదారులకు అప్పులివ్వకుండా వ్యవసాయం ఎలా బాగుపడుతుందని ప్రభుత్వాన్ని నిలదీశారు. 10 లక్షల మంది కౌలురైతులకు రుణ అర్హత కార్డులు జారీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం అయిదు లక్షల మందికి మాంత్రమే ఇచ్చిందన్నారు. ఆ కార్డులు తీసుకుని బ్యాంక్‌కు వెళితే అప్పు పుట్టట్లేదన్నారు. దీంతో లక్షలాది మంది రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. చెప్పారు. ప్రభుత్వానికి బాధ్యతను గుర్తు చేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



**ప్రభుత్వ బడి - అమ్మ ఒడి**
**ప్రభుత్వ విద్య - ఉచిత విద్య**
**సర్కారు బడి పిల్లలు - సత్తా కలిగిన పిడుగులు**
**ప్రభుత్వ బడిలో చేర్పించు- పిల్లాడి తలరాత మార్చు**
**ఎక్కడికో ఎందుకు దండగ - ప్రభుత్వ బడి ఉండగ**

**ప్రజలారా దయచేసి మీ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించండి...వారిని విద్యావంతులుగా మేం తీర్చిదిద్దతాం**

# ప్రజల నాడి పట్టిన బొండా

**యస్.** యస్.సి.తో చదువుకు స్వస్తిపలికి భవన నిర్మాణరంగంలో అంచెలంచెలుగా ఎదిగారు. రాజకీయంగా స్థిరపడి, విజయవాడ మధ్య నియోజకవర్గం నుంచి శాసనసభ్యునిగా విజయం సాధించారు. ఇరవై ఏళ్ల రాజకీయ అనుభవం కలిగి ఉన్నప్పటికి, విజయవాడ మధ్య నియోజకవర్గం నుంచి విజయం సాధించటం ఆషామాషీ విషయం కాదు. గెలుపు నల్లేరుపై నడక కాదు. రాజకీయ రంగంలో అడుగు పెట్టినప్పటి నుంచి విజయవాడలో విజయదుందుభి మోగించే వరకు ఎన్నో అడ్డంకులను అవరోధాలను దాటుకుంటూ వచ్చారు. విజయవాడలో శాసనసభ నియోజకవర్గం ఒక విలక్షణమైనది.1952లో మొదటి సార్వత్రిక ఎన్నికలు ప్రారంభించిన నాటికి విజయవాడ మొత్తం ఒకే అసెంబ్లీ నియోజకవర్గం ఉండేది.అప్పటి విజయవాడ ఓటర్లు 72,087 మాత్రమే. 1955 రెండవసారి సార్వత్రిక ఎన్నికల నాటికి విజయవాడను రెండు అసెంబ్లీ నియోజకవర్గంగా విభజించి విజయవాడ ఉత్తరం, విజయవాడ దక్షిణం నియోజకవర్గాలుగా పేర్లు పెట్టారు. ఉత్తర నియోజకవర్గం ఓటర్లు 48,752 కాగా దక్షిణ నియోజకవర్గం ఓటర్లు 49,194 మాత్రమే.1962లో జరిగి మూడవ సార్వత్రిక ఎన్నికల నాటికి కూడా విజయవాడ ఉత్తరం విజయవాడ దక్షిణంగానే కొనసాగాయి.1967 ఎన్నికలు నాటికి విజయవాడ పశ్చిమం, విజయవాడ తూర్పు నియోజకవర్గాలుగా పేర్లు మారాయి. మొదటి సారస్వత ఎన్నికల నాటికి ఒకటిగాను,రెండు, మూడు సారస్వత ఎన్నికల నాటికి



విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు
శ్రీ బొండా ఉమామహేశ్వరరావు
పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు

రెండు(ఉత్తర,దక్షిణ) గాను, ఉన్న విజయవాడ నాల్గవ సారస్వత ఎన్నికల నాటికి తూర్పు, పడమరలుగా రూపుదిద్దుకొంది.2004 సార్వత్రిక ఎన్నికల వరకు అలాగే కొనసాగాయి.

విజయవాడ నగరపరిధి విస్తరించటం, జనసాంద్రత పెరగటం ఓటర్లు అధికం కావటం లాంటి కారణాల వల్ల విజయవాడను మూడు నియోజకవర్గాలుగా విభజించవలసిన అగత్యం ఏర్పడినది.2004 ఎన్నికల తర్వాత నియోజక వర్గాల పునర్విభజనలో భాగంగా విజయవాడ తూర్పు,విజయవాడ పశ్చిమ నియోజకవర్గాలలో కొంతభాగము విడదీసి విజయవాడ మధ్యమ నియోజకవర్గం ఏర్పాటు చేశారు. మొదటి సార్వత్రిక ఎన్నికల 1952 నాటికి ఏక నియోజక వర్గంగా ఉన్న విజయవాడ ఓటర్లు కేవలం72,087 మాత్రమే 2009 ఎన్నికలకు ముందు నియోజకవర్గాల పునర్విభజన నాటికి మూడు నియోజకవర్గాలుగా విభజించబడినపుడు,విజయవాడ పశ్చిమ, నియోజకవర్గం ఓటర్లు 2,23,746,2009 ఎన్నికలనాటికి విజయవాడ తూర్పు నియోజకవర్గం ఓటర్లు 2,06,280.1952లో కేవలం72,087గా ఉన్న విజయవాడ ఓటర్లు 2009 నాటికి ఆరు లక్షల ఎనభైవేలకు దాటింది.విజయవాడ త్వరితగతిని అభివృద్ధి చెందటానికి ముఖ్య కారణం రాజకీయ కేంద్రం. వ్యాపార కూడలి, రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండటమే. అందుకే ఈ అభివృద్ధి అంచనా వేసుకోనే నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి విజయవాడ సరిహద్దులో కొత్తరాజధాని ఏర్పాటుకు సుముఖత వ్యక్తం జరిగింది.

మిగిలిన విషయాల్లో విజయవాడ ముందున్నట్లుగానే రాజకీయ పరిణితిలో కూడా ముందే ఉంటుంది. కాంగ్రెస్ అతిరథమహారథులుగా కీర్తింపబడిన అయ్యదేవర కాళేశ్వరరావు, తెన్నేటి వెంకట శోభనాచలపతిరావు విజయవాడ రాజకీయ ఓనమాలు దిద్దుకున్నవారే. అలానే మరుపిళ్ల చిట్టి, కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు తమ్మిన పోతరాజు విజయవాడ నుంచి వెలుగులోకివచ్చినవారే. జిల్లాలో మిగిలిన నియోజకవర్గాలకన్నా విజయవాడ నియోజక వర్గాల గెలుపు ఓటములు కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఉండేవి.1983తో తెలుగుదేశం పార్టీ ఏర్పడి, ప్రభంజనంలో మినహా విజయవాడ నుండి ఆ పార్టీ అభ్యర్థులు విజయం సాధించక పోవటం గమనార్హం.2009 సారస్వత ఎన్నికల్లో సైతం విజయవాడలోని మూడు నియోజకవర్గంల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు అపజయాలను మూటకట్టుకొన్నారు.ఒక్క మాటలో చెప్పాలంటే విజయవాడ తెలుగుదేశం పార్టీకి అచ్చిరాని నియోజకవర్గం మొదటలో నిలుస్తుంది. నవ్యాంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు విజయవాడలో పట్టు సంపాయించటం కోసమే విజయవాడ సరిహద్దున కొత్త రాజధాని ఏర్పాటు చేస్తున్నాడనే వాఖ్యలు కూడా ఉన్నాయి.రాజకీయ క్లేశాలతో క్లిష్టాలతో నిండవున్నది విజయవాడ.

తెలుగుదేశం పార్టీకి అచ్చిరాని విజయవాడ నుంచి పోటీ చేయటమంటే సాహసమే. విజయం సాధించటం మరింత గొప్పతనం. అత్యధిక మెజారిటీ ఓట్లు పొందటం ప్రజలనాడిని పట్టుకొన్నారనటానికి చక్కటి తార్కాణం. విజయం సాధించిన ఉమామహేశ్వరరావు కృషికి నిదర్శనం. ప్రజలతో మమేకం కావటం ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం చిన్నప్పటి నుంచి ఆయనకు అబ్బినవిద్య,కొందరు పదవులకోసం పరుగులు తీస్తారు. పైరవీలు చేస్తారు. ఉమామహేశ్వరరావును పదవులే వెదుక్కుంటూ రావటం మనకు కనిపిస్తుంది.

– దాసరి ఆళ్వారస్వామి
(కృష్ణా జిల్లా శాసనసభ్యులు పుస్తకం నుంచి)

### బొండా ఉమ ప్రస్థానం

1999లో గద్దె రామ్మోహన్ సమీక్షంలో ఉమామహేశ్వరరావును తెలుగు దేశంలో చేరాడు. 2005లో విజయవాడ అర్బన్ తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు.రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించారు.తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా పార్టీని పటిష్టపరచే పవిత్ర బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించారు. ఉత్తరాంధ్ర జిల్లాలైన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్టణం, జిల్లాలో పార్టీబలోపేతానికి అలుపెరగకుండా అహర్నిశలు శ్రమించారు. 2009లో విజయవాడ తూర్పు టికెట్ లభిస్తుందని కొండంత ఆశతో ఉన్నా.. నిరాశేమిగిలినది. అయినా చింతించలేదు.వెనుకడుగు వేయలేదు. పార్టీని బలపరచే కార్యక్రమాలెన్నో తలపెట్టారు.ప్రజల అభిమానం చూరగొన్నారు.పార్టీకి మంచి బలంలేనిచోట విజయం సాధింటంపై ఉమామహేశ్వరరావుకే సాధ్యమని పరిశీలకులు సైతం అభిప్రాయంపడుతున్నారు. విజయవాడ మధ్యమ నియోజక వర్గం నుంచి భారీ మెజారిటీ విజయం సాధించిన బొండా ఉమామహేశ్వరరావు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులుగా నియమితులయ్యారు. ఆయన పేరును రాష్ట్ర అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. పబ్లిక్ అకౌంట్స్ కమిటీ అత్యంత ప్రతిష్ఠాత్మకమైంది. ఈ కమిటీ ప్రజాపద్దుల వ్యవహారాలన్నింటినీ పర్యవేక్షించి, సమీక్షించి, అసెంబ్లీకి నివేదిక ఇస్తుంది.అన్ని శాఖల ఆర్థికలావాదేవీలను పరిశీలించి,తనిఖీలు చేసే అధికారం ఈ కమిటీకి ఉంటుంది. ఈ కమిటీ లేవనెత్తే అంశాలకు అసెంబ్లీ తక్షణం స్పందించాల్సి ఉంటుంది. ఈ నియోజక వర్గంలో విజయవాడ కార్పొరేషన్‌లోని 14 నుంచి31, 33,34,35,42,44,45,47,48,78 వార్డులు. విజయవాడ అర్బన్ మండలంలోని కొన్ని గ్రామలు ఉన్నాయి. ఇక్కడ నుంచి వై.కా.పా., కాంగ్రెస్, సి.పి.యం. నేషనలిస్ట్, కాంగ్రెస్, బి.యస్.పి., లోక్‌సత్తా, రాజ్యాధికారం పార్టీ, ఆమ్ ఆద్మీ, నవభారత్ నేషనల్, ఆంధ్ర రాష్ట్ర ప్రజాసమితి పార్టీల అభ్యర్థులతోపాటు మరో ఐదుగురు స్వతంత్ర్య అభ్యర్థులు పోటీ చేశారు.

## ఏపీ ప్రజలపై కొత్త వ్యాట్ ?

**రాజధాని, ప్రతినిధి – విజయవాడ :** ఏపీ ప్రజలపై కొత్త వ్యాట్ (విజయవాడ అడిషనల్ టాక్స్) పడబోతోందా? అవుననే అనిపిస్తోందంటున్నారు సోషల్ మీడియా జనాలు. ఇది ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారిపోయింది. ఇప్పటివరకు ఏపీకి చెందిన 13 జిల్లాల ప్రజలు తమ పనుల కోసం హైదరాబాద్ కు వచ్చేవారు. సచివాలయానికి వచ్చి ఫైళ్లను నడిపించుకునేవాళ్లు. ఇందు కోసం పదో పరకో సమర్పించుకునేవారు. కానీ ఇప్పుడు సచివాలయం విజయవాడకు మారింది. దాంతో 13 జిల్లాల ప్రజలు కొంత వరకు సంతోషించారు. దూరాభారం తగ్గుతుందని సంబరపడ్డారు. కానీ సరిగ్గా ఇక్కడే ఒక చిక్కొచ్చి పడింది... ఫైలు కదలడానికి వ్యాట్ (విజయవాడ అడిషనల్ టాక్స్) పడుతుందేమోనని కంగారు పడుతున్నారు. సచివాలయంలో ఉండే కొందరు ఉద్యోగులు ఫైలు కదలాలంటే విజయవాడలో తాము ఉండటానికయ్యే ఖర్చును కూడా ఫైలుపై వేస్తున్నారట. ఈ కొత్త వ్యాట్ నుంచి ఏపీ ప్రజలను రక్షించేదెలా? వారుండే నివాస, భోజన, కాఫీ వగైరా ఖర్చులన్నీ ఫైలుపై వేస్తారేమో తస్మాత్ జాగ్రత్త అంటూ సోషల్ మీడియాలో ఒక సందేశం తెగ చక్కర్లు కొడుతోంది. ఉద్యోగులను బలవంతంగా విజయవాడకు తరలించడం, అక్కడ వాళ్లకు సదుపాయాలు ఏమీ పెద్దగా లేకపోవడంతో నానా బాధలు పడుతున్నారట. అదీ సంగతి.

## ఈశ్వరాను గ్రహంతోనే మంచి వర్షాలు


### వేణునాథ్ సిద్ధాంతి

**రాజధానిప్రతినిధి, విజయవాడ :** సహజంగా ఋతుపవనాలు నైరుతి నుండి భారతదేశంలోకి ప్రవేశిస్తుంటాయి. వరుణదేవుడు ఎక్కడ పరిపాలనలో ఉంటే అక్కడ ఆకర్షణతో వర్షాలు కురుస్తుంటాయని, ప్రముఖ సిద్ధాంతి ఆకుల వేణునాథ్ తెలిపారు. ఉత్తర భారత దేశంలోని హిమాలయాలు జ్యోతిర్లింగాలు కాశీ, కేదార్ అనేక శివ లింగాలకు నిత్యం ఏకాదశ, రుద్రాభిషేకాలు జరపటంవల్ల రుతుపవనాలు ఆకర్షణపొంది, పార్వతిదేవి సహకారంతో ఈశ్వరానుగ్రహం వల్ల వర్షాలు కురుస్తుంటాయని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో 1996 నుండి 2003 వరకు వర్షాలు అనుకూలించకపోవుటానికి కారణం వరుణదేవుడు పడమర నైరుతి నుండి వాయువ్యం వరకు పరిపాలిస్తూ, ఉత్తర ఈశాన్య దిక్కుకు ప్రయాణించడమేనన్నారు. , ఆంధ్రప్రదేశ్ రాయలసీమ దక్షిణ నైరుతి నుండి ఈశాన్యం శ్రీకాకుళం వరకు కోస్తా భాగంలో ఉంది. కాని ఇక్కడ వర్షాలు పడవు, కారణం దక్షిణ నైరుతి జిల్లాలలో అభిషేకాలు తక్కువ దీంతో వర్షాభావ పరిస్థితులు నెలకొంటున్నాయి. దీని నివారణ కోసం రాయలసీమలోని ప్రతి పల్లెలో జలంతో అభిషేకాలు, సహస్ర రుద్రాభిషేకాలు నిర్వహిస్తే దక్షిణ భాగంలో వర్షాలు కురిసి ఆ తర్వాత వాయువ్య ఉత్తర భాగంలో వర్షాలు కురుస్తాయని వేణునాథ్ అన్నారు. దేవుడు ముందు మనకే అవకాశం ఇచ్చినా మనకు వినియోగించుకోవడలం రావడం లేదని, కనీసం చైత్రమాసం నుండి బాద్రపదమాసం వరకు నిత్య అభిషేకాలు రాయలసీమలో ప్రతి శివలింగాలు మీద అభిషేకాలతో వరుణ దేవుడిని ప్రసన్నం చేసుకోవచ్చని ఆయన విశదీకరించారు.

జూన్‌లో వచ్చే ఆరుద్రా కార్తి/ జూన్‌లో మిథున సంక్రాంతి మృగశిర నక్షత్రం 3వ పాదం ప్రవేశం నుంచి ఆశ్లేష 4 వ పాదం కార్తి వరకు విశేషమైన కుంభాభిషేకాలు, 108 లేదా 1000 కుండల నీళ్లతో అభిషేకాలు చేస్తే రాయలసీమే మాత్రమే కాకుండా రాష్ట్రం అంతా రత్నాలసీమగా పాడిపంటలతో కళకళలాడుతుందని ఆయన సెలవిచ్చారు. నిజానికి రాయలసీమలో కోటీశ్వరులు ఉన్నారనీ, ఉత్తర భాగం కంటే దక్షిణ భాగంలోని ఆలయాల్లో ఈశ్వరానుగ్రహం పొందడం సులభంఅని, అందుకే ఈశ్వరుడు దక్షిణామూర్తిగా ప్రసిద్ధి చెందాడని ఆయన తెలిపారు. రాయలసీమ ప్రముఖులు టి.జి.వెంకటేష్‌గారు, మోహన్‌బాబు శివలింగాభిషేకం, శివప్రేరణ శక్తి, సినిమా చేసి ఈశ్వరానుగ్రహం పొందారన్నారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకొని మాన్యులంతా శివానుగ్రహం కోసం అభిషేకాలు జరిపితే రాష్ట్రం అభివృద్ధి పథాన నడుస్తుందని ఆయన ఘంటాపథంగా చెబుతున్నారు. అంతే కాని నారా చంద్రబాబు నాయుడు వల్ల మన రాష్ట్రంలో వర్షాలు కురియట్లేదు అనుకోవటం తప్పని వేణునాథ్ సిద్ధాంతి విశదీకరించారు.

## వ్యవసాయ పనులు ముమ్మరం

**రాజధాని, ప్రతినిధి–తుళ్ళూరు :** ప్రభుత్వం తుళ్ళూరు మండలంలో రాజధాని ప్రాంతంగా ప్రకటించి వ్యవసాయ భూములను సమీకరించింది.మండలంలో మొత్తం 21 గ్రామాలు ఉండగా 18 గ్రామాల్లో వ్యవసాయ భూములను ల్యాండ్ పూలింగ్‌లో సమీకరించిన ప్రభుత్వం పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురంలను మినహాయించింది.దీంతో ఆ మూడు గ్రామాలలో రైతులు పంటలు సాగుచేస్తున్నారు. కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తుండడంతో వ్యవసాయపనులు ఊపందు కున్నాయి. దుక్కులు దున్ని పంటల సాగుకు శ్రీకారం చుట్టారు.పెదపరిమిలో 6 వేల ఎకరాలు, వడ్డమానులో 2 వేల 125 ఎకరాలు, హరిశ్చం ద్రపురంలో 1875 ఎకరాలలో పంటలు సాగవుతున్నాయి.గతేడాది అత్యధికంగా 6,500 ఎకరాలలో పత్తి, మిర్చి 400 ఎకరాలు మిగిలిన వాటిలో ఇతర పంటలు సాగైయ్యాయి. ఈ ఏడాది కూడా పత్తి సాగుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు.గతేడాది ఆశించిన మేరకు దిగుబడులు రాకపోవడంతో రైతులు నిరాశకు గురయ్యారు. ఈ ఏడాదైనా పత్తి గిట్టుబాటు అవుతుందన్న ఆలోచనతో రైతులు సాగుకు సన్నాహాలు చేస్తున్నారు.



పెదపరిమిలో సాగవుతున్న పత్తి (ఫైల్)

## చినుకుపడితే.. చీదరే!

### రాయపూడి కాలనీలో మౌళిక వసతులు నిల్..

**రాజధాని, ప్రతినిధి–తుళ్ళూరు :** 'చినుకుపడితే మనస్సు పులకరిస్తుంది.. కానీ రాయపూడి విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఉన్న కాలనీ వాసులకు మాత్రం చీదర పుట్టిస్తోంది.. కొద్దిపాటి వర్షానికే కాలనీ మురుగుమయంగా మారుతోంది.పేరు గొప్ప ఊరు దిబ్బ అన్న చందంగా రాజధాని ప్రాంతమైనప్పటికి చినుకుపడితే రోజుల కొద్ది తిప్పలు తప్పడంలేదని' కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండల పరిధిలోని రాయపూడి విద్యుత్ ఉపకేంద్రం వద్ద ఉన్న కాలనీలో యస్.సి., యస్.టి., బి.సి., ముస్లిం మైనారిటీలకు చెందిన సుమారు 200 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి.కాలనీలో నామమాత్రంగా సిమెంటు రోడ్లు నిర్మించగా అత్యధికంగా మట్టిరోడ్లే ఉన్నాయి.మురుగునీరు తరలించేందుకు సైడ్ కాలవల నిర్మాణం జరపకపోవడంతో కొద్దిపాటి వర్షం కురిసిన కాలనీ జలమయమౌతోంది.వర్షం నీరు రోడ్లపైకి చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాలనీ పల్లపు ప్రాంతంలో ఉండడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే నీరు కాలనీలో నిలిచిపోతోంది. రోజుల తరబడి నీరు నిలిచి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, ఫలితంగా పలు వ్యాధులు వ్యాపిస్తున్నాయని మండిపడుతున్నారు.గ్రామాల్లో మౌళిక వసతుల కోసం చర్యలు తీసుకుంటున్నామంటూ ప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేస్తోందని, వాస్తవంలో భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయనేందుకు రాయపూడి కాలనీయే ఉదాహరణని చెబుతున్నారు.పంచాయితీ అధికారులు ఇటీవల కాలనీ స్థితిగతులను పరిశీలించి,సాధ్యమైనంత తొందరలో రోడ్లు, సైడ్ కాల్వల నిర్మాణం లాంటి మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



## ప్రాశస్థ్యం ఉన్నా ..ఆదరణ సున్నా..

### గుంతలమయంగా అనంతవరం రోడ్డు

**రాజధాని, ప్రతినిధి–తుళ్ళూరు :** మండలంలోని అనంతవరం కొండపై వేంచేసి ఉన్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు ప్రాశస్థ్యం ఉన్నప్పటికి ఆదరణ కరువైందన్న విమర్శలు చోటు చేసుకుంటున్నాయి.శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంను ఇటీవల తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రభుత్వం విలీనం చేసింది.ఉగాది వేడుకలు, వనమహోత్సవం లాంటి కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ప్రభుత్వం అనంతవరంలో నిర్వహించింది.తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు,పుష్పయాగం, వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వహణ కమిటీ తిరునాళ్ళు నిర్వహిస్తుంటుంది.ఇంతటి ప్రాధాన్యం కలిగిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు సౌకర్యాలు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందోన్న మాటలు వినపడుతున్నాయి.శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు వెళ్ళేందుకు సరైన రహదారులు లేవని భక్తులతో పాటు స్థానికులు విమర్శలు గుప్పిస్తున్నారు.తుళ్లూరు–వడ్డమాను మధ్యగా అనంతవరం వెళ్ళే రహదారి ప్రయాణ యోగ్యంగా లేదని మండిపడుతున్నారు.సదరు రోడ్డు కొద్దిపాటి వర్షం కురిసినా రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతోందని వాపోతున్నారు.రోడ్డు గుంతల మయంగా మారి ఇక్కట్లకు గురిచేస్తుందని చెబుతున్నారు.ఉగాది వేడుకలు,వనమహోత్సవాల సందర్భాల్లో రోడ్డు మరమత్తుకు కొద్దిపాటి చర్యలు చేపట్టి అనంతరం పట్టించుకోవడం మానేశారని వాపోతున్నారు. ఈ రోడ్డు గుండా తుళ్ళూరు,దొండపాడు,అబ్బరాజుపాలెం, బోరుపాలెం,రాయపూడి తదితర గ్రామాల నుంచి భక్తులు శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంకు వస్తుంటారు.ప్రభుత్వం స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.





'ముదితల్ నేర్వగరాని విద్యకలదే ముదమార నేర్వగన్' అన్నాడో కవి, దానికి నిదర్శనంగా భారత వైమానిక చరిత్రలో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. తొలిసారి మహిళలు కూడా యుద్ధ రంగంలో తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించబోతున్నారు అవనీ చతుర్వేది, భావన కాంత్, మోహనా సింగ్‌లు. "రక్షణ రంగంలో మగవారి ఆధిపత్యం ఉంటుంది అనుకుంటారు. కానీ..,నిజానికి మమ్మల్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దడానికి ఎంతో మంది అధికారులు మాకోసం కష్టపడ్డారు. అడుగడునా వెన్నుతట్టి ప్రొత్సహించారు. లింగవివక్ష మాకు ఎదురు కాలేదు" అంటూ,యుద్ధవిమాన పైలట్లుగా దిండిగల్‌లో శిక్షణ ముగించి, బీదర్‌లో మరింత కఠోర శిక్షణకు తరలివెళ్లారా యువతులు. ఇంజినీరింగ్ చదువుకుని... పట్టుదలగా అరుదైన ఈ రంగాన్ని ఎంచుకున్న ఈ అమ్మాయిలు యుద్ధపరంగా ఎలాంటి సవాలుకైనా సిద్ధమంటున్నారు. ధైర్యసాహసాలకు మారుపేరైన నేటితరం యువతులకు ప్రతీకలు వీరు.

# నింగీ, నేలా మాదే...

### భావనా కాంత్..

విద్యావంతుల కుటుంబానికి చెందిన భావనా కాంత్.. పుట్టిపెరిగింది బీహార్ రాష్ట్రంలోని దరారేగా, ఆమె తండ్రి తేజ్ నారాయణ్ కాంత్.. బరౌనీ రిఫైనరీ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లో ఇంజినీర్. భావనకు చిన్నప్పట్నుంచీ సాహస క్రీడలంటే చాలా ఇష్టం. ఈత, ఆటలూ, డ్రైవింగ్ అంటే ప్రాణంపెట్టేది, బోలెడు పతకాలు..పైలట్ అవ్వాలని భావన నిర్ణయించుకోవడం ఎంతో గొప్పగా అనిపించింది అంటారు ఆమె తల్లి. నిజానికి రక్షణరంగంలో పనిచేయాలని ఆమె తండ్రి కలలు కనేవారు.ఈ నేపథ్యంలో వాయుసేనలో చేరాలన్న కుమార్తె నిర్ణయం ఆయనకు ఎంతో సంతోషాన్నిచ్చింది. పైలట్‌గా ఎగరాలనే దృఢసంకల్పంతో ఇంటర్ అయ్యాక బెంగళూరులో మెడికల్ ఎలక్ట్రానిక్స్‌లో బీటెక్ పూర్తి చేసి ఎయిర్‌ఫోర్స్ సర్వీస్ కమిషన్‌లో చేరింది. అందుకోసం టీసీఎస్‌లో వచ్చిన ఉద్యోగాన్నీ వదలుకుంది. తన ప్రతిభతో యుద్ధవిమానాల పైలట్‌గా ఎంపికై అమ్మానాన్నలకు పేరుతెచ్చింది.

శిక్షణ కఠినం. వ్యాయామానికీ, పోషకాహారానికి ప్రాధాన్యమివ్వాలి. కేవలం వారాంతంలోనే ఎవరితోనైనా ఫోన్ మాట్లాడేది.బీహార్‌లోని బౌర్ అనే మారుమూల గ్రామం నుంచి వచ్చిన ఆమె తండ్రి తేజ్ నారాయణ్ ఆనందం అంతా ఇంతాకాదు.. 'వరద బాధిత ప్రాంతాల్లో మా గ్రామం నుంచి నా కూతురు ఈ స్థాయికి వచ్చిందంటే.. కలా నిజమా అనిపిస్తోంది.అంటూ ఆనందభాష్పాలతో చెబుతున్నారు.

### మోహనా సింగ్‌ది వారసత్వమే

తాత, తండ్రి స్ఫూర్తిని అందిపుచ్చుకున్న మోహనా సింగ్‌ది వారసత్వమే.. చిన్నప్పట్నుంచీ వారినే చూస్తూ పెరగడంతో.. శిక్షణలో చేరి యుద్ధవిమాన పైలట్‌గా గుర్తింపు తెచ్చుకుంది. ఆమె పుట్టి పెరిగింది రాజస్థాన్‌లోని ఝుంఝునూ మోహన తండ్రి ప్రస్తుతం భారత వైమానిక దళంలోనే పనిచేస్తున్నారు. ఆమె తాత ఏవియేషన్ పరిశోధన కేంద్రంలో పనిచేసేవారు. వారి కుటుంబం ఎప్పుడూ విమానాల్లోనే ప్రయాణించేది. చిన్నతనం నుంచి మోహన విమానాల్లో సమయం గడపడం వల్ల వాటిని నడపాలని అప్పుడే నిర్ణయించుకుంది. ఇంటర్ వరకూ దిల్లీలో చదివింది. తరవాత అమృత్‌సర్‌లో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్‌లో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. అయితే, తన స్నేహితులు కొందరు ఐటీ వైపు వెళ్లినా మోహన అటువైపు మొగ్గుచూపలేదు. నాన్నా, తాత మాదిరి భారత వాయుసేన వైపు వెళ్లాలని నిర్ణయించుకుంది. ఆమె నిర్ణయానికి అమ్మానాన్నలు ఎంతో సంతోషించారు. 'వారసుడిలా అందిపుచ్చుకున్నావ్ అంటూ నాన్న ఎంతో పొగిడారంటూ సంబరపడుతోంది మోహన. రాత్రివేళల్లో విమానం నడపడం ఎంతో అద్భుతంగా ఉంటుంది. పై నుంచి కిందకు చూస్తే చాలు... దీప కాంతులతో మెరిసిపోతున్న భూమి కనువిందు చేస్తుంది. ఆ దృశ్యం చూడ్డానికి ఎంత బాగుంటుందో మాటల్లో వర్ణించడం కష్టం. మహిళగా ఈ రంగం సరైందేనా అని చాలామంది అడుగుతున్నారు. మన ఆరోగ్యం, ఫిట్‌నెస్ మన చేతుల్లో ఉన్నప్పుడు ఈ రంగం కూడా బాగానే ఉంటుంది' అంటూ చెప్పింది మోహనా సింగ్.

ఆమె



రక్షణ మంత్రి మనోహర్ పారికర్‌తో మొదటి బ్యాచ్ మహిళా యుద్ధ పైలెట్లు భావనాకాంత్; మోహనాసింగ్ , అవనీ చతుర్వేది

### కల్పనా చావ్లా కావాలనుకున్నా

'శిక్షణలో ఉండగా..మొదట్లో అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో తెలియక కంగారు పడ్డాను. కానీ పైలట్‌కు ఉండకూడనిదే కంగారు. ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో అయినా.. సరైన నిర్ణయం తీసుకుని అమలు చేయాలి. ఇప్పుడు నేను యుద్ధ విమానం నడపడంలో బాగానే పట్టు సాధించా. అమ్మానాన్నల ఆనందానికైతే అవధుల్లేవు' అంటూ గర్వంతో నిండిన స్వరంతో చెబుతోంది అవనీ చతుర్వేది. మధ్యప్రదేశ్‌లోని సత్నాలో పుట్టి పెరిగింది అవని. తండ్రి దినకర్ చతుర్వేది జలవనరుల విభాగంలో ఉన్నతోద్యోగి. తల్లి సావిత్రి గృహిణి. అన్నయ్య సైన్యంలో పనిచేస్తున్నారు. ఎప్పుడూ చదువుల్లో ముందుండే అవని జైపూర్‌లోని బనస్థలి విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్సులో ఇంజినీరింగ్ పూర్తి చేసింది. కల్పనా చావ్లా అంటే ఆమెకు చిన్నప్పట్నుంచీ ఇష్టం. ఆమెలా తానూ వ్యోమగామి అవ్వాలని ఆశపడేది.. ఇంతకీ...,అవని ముద్దు పేరు ఏమిటో తెలుసా! 'బుల్‌బుల్'. నేడు ఆమె విమాన పైలట్ కావడం తనకు ఎంతో గర్వకారణంగా ఉందంటారు ఆమె సోదరుడు.

**- అవనీ చతుర్వేది**

## దొనకొండకు దశ తిరిగింది

**రాజధాని ప్రతినిధి ,(విజయవాడ) :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చైనా పర్యటనకు అనూహ్య స్పందన లభించింది. ప్రకాశం జిల్లా దొనకొండలో రూ.43వేల కోట్ల పెట్టుబడులతో అంతర్జాతీయ పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఒప్పందం కుదిరింది. చైనా అసోసియేషన్ ఆఫ్ స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రెన్యూర్స్, చైనా స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ గ్రూపు లిమిటెడ్ (బీజింగ్)లతో ఏపీ ఈడీబీ, ఇండస్ట్రీస్ కామర్స్ మినిస్ట్రీ అవగాహన ఒప్పందం చేసుకుంది. మొత్తం 6.4 బిలియన్ యుఎస్ డాలర్ల పెట్టుబడితో 55 వేల మందికి ఉపాధి లక్ష్యంతో ఇంటర్నేషనల్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు కానుంది. మొత్తం రూ.43,120 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఈ ప్రాజెక్టును మూడు దశల్లో పూర్తి చేస్తారు. మొదటి దశలో పెట్టుబడి రూ.10,106.2 కోట్లు, రెండవదశలో రూ.12,127.6 కోట్లు, మూడో దశలో రూ.14,148.8 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. పార్కు నిర్మాణంలో భాగంగా రూ.6036 కోట్ల పెట్టుబడులతో బిల్డింగ్ మెటీరియల్ ఇండస్ట్రియల్ పార్కు రూ.36,889 కోట్లతో మోడ్రన్ బిల్డింగ్ మెటీరియల్ లాజిస్టిక్ పార్కు ఏర్పాటవుతాయి. ఇందుకు అవగాహనా ఒప్పందాలు కుదిరాయి. 40 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ప్రకాశం జిల్లా దొనకొండలో 10 వేల ఎకరాల్లో ఈ పార్కును నిర్మించతలపెట్టారు. ఎకో సిటీలో 30 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 50 వేల గ్రీన్ హోమ్స్ నిర్మించారు. 2008లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఈ సంవత్సరం పూర్తయింది. ఎకోసిటీలో పూర్తిగా గ్రీన్ హోమ్స్ ఏర్పాటయ్యాయి. రవాణ సైతం గ్రీన్ కాన్సెప్ట్‌తో రూపొందించారు. ఈ పర్యావరణ నగరంలో 3,500 కంపెనీలు, స్కూళ్లు నైబర్‌హుడ్ సెంటర్లు, పార్కులు, థీమ్ పార్కులున్నాయి.

## ఆగష్టు 15 నుంచి ఫైబర్‌గ్రిడ్ ఏర్పాటు

ప్రధానితో వీడియో కాన్ఫరెన్స్‌లో చంద్రబాబు

**విశాఖపట్నం :** " మీ ఆలోచనలో భాగమైన డిజిటల్ ఇండియాను వినూత్నరీతిలో అత్యంత తక్కువ ఖర్చుతో మేము ఆచరణలో పెడుతున్నాం.ఏపీలో రూ.5వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసిన ఫైబర్‌గ్రిడ్‌ను మేం రూ.370 కోట్లతోనే పూర్తి చేశాం. విద్యుత్ స్తంభాల ద్వారా వైర్లు వేసి రికార్డు సమయంలో పనులన్నీ పూర్తిచేయగలిగాం.ఆగస్టు 15 నుంచి ఫైబర్‌గ్రిడ్ సేవల్ని ఏపీలో అందుబాటులోకి తీసుకొస్తున్నాం.ప్రతి ఇంటికి నెట్ సౌకర్యం కల్పిస్తున్నాము." అని సీఎం చంద్రబాబునాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి వివరించారు. జాతీయ స్థాయిలో 'స్మార్ట్‌సిటీ మిషన్ ' ను పుణేలోని ఛత్రపతి శివాజీ స్టేడియం నుంచి ప్రధాని మోదీ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో విశాఖలోని జీవీఎంసీ కార్యాలయం నుంచి సీఎం చంద్రబాబు పాల్గొని మోదీతో మాట్లాడారు. డిజిటల్ ఇండియా,స్మార్ట్‌సిటీలుగా ఎంపికైన విశాఖ, కాకినాడల్లో చేపడుతున్న ప్రాజెక్టుల గురించి సీఎం వివరించారు.హుద్‌హుద్ తుపాను అనంతరం విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించామని వివరించారు.ఏడాది కాలంలోనే 94 వేల వీధిలైట్లను ఎల్ఈడీలుగా మార్చి 100 శాతం ఎల్ఈడీ లైట్లు కలిగిన నగరంగా తీర్చిదిద్దామన్నారు.విశాఖలో పౌరసేవలన్నీ ఆన్‌లైన్‌లోనే అందించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. విపత్తులను సమర్థంగా ఎదుర్కొనేందుకు నగరంలో కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

## ప్రభుత్వ భవనాలకు రూ.6 వేల కోట్లు

**కార్యాలయాలకు స్థలాలను నిర్ధారించిన సీఆర్‌డీఏ**

**హైదరాబాద్ :** రాష్ట్ర నూతన రాజధానిలో ప్రభుత్వ కార్యాలయాల శాశ్వత భవనాల నిర్మాణానికి సుమారు రూ.6,000 కోట్ల వ్యయం అవుతుందని రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ (సీఆర్‌డీఏ) పేర్కొంది. గుంటూరు జిల్లా రాయపూడి సమీపంలో 900 ఎకరాల్లో సర్కారు భవనాల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. శాశ్వత సచివాలయాన్ని 9.22 లక్షల చదరపు అడుగుల్లో నిర్మించనున్నారు. శాఖాధిపతుల కార్యాలయాలు, రాజ్‌భవన్, ముఖ్య మంత్రి నివాసం, మంత్రుల నివాసం, హైకోర్టు, శాసనసభ, శాసన మండలి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివాసం, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస క్వార్టర్లు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస క్వార్టర్ల నిర్మాణాలకు ఎన్ని చదరపు అడుగులు కావాలో తేల్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలు మొత్తం 1,60,41,863 చదరపు అడుగుల్లో ఉంటాయని సీఆర్‌డీఏ పేర్కొంది.

## అమరావతిలో స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లకు బ్రేక్

- ప్రభుత్వానికి సీఆర్‌డీఏ తాజా ప్రతిపాదన
- సింగపూర్ సంస్థలకు మేలు చేసేందుకేనని అనుమానం.

**రాజధాని- హైదరాబాద్ :** రాజధాని అమరావతిలో స్థిరాస్తుల క్రయ విక్రయాలపై నిషేదానికి రంగం సిద్ధమవుతోంది. రాజధాని రైతుల భూ సమీకరణ యాజమాన్య సర్టిఫికేట్ల (ఎల్‌పీఓసీ) రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అమరావతిలో స్థలాలక్రయ విక్రయాలపై నిషేదం విధించాలని రాజధాని ప్రాంత అభివృద్ధి సంస్థ (సీఆర్‌డీఏ) ప్రతిపాదించింది. అలాగే రాజధాని పరిసరాల్లో ఉన్న 19,226.99 ఎకరాల అటవీ భూమిని రాజధాని అవసరాల కోసం బదలాయించాలని కోరింది.ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో చేసిన తీర్మానాల మేరకు ఈ ప్రతిపాదనలు చేసింది. రిజిస్ట్రేషన్లపై నిషేదం విధిస్తే తమకు ఇబ్బంది అవుతుందని ల్యాండ్ పూలింగ్ కింద భూములిచ్చిన రైతులతో పాటు ఇవ్వని రైతులు కూడా ఆందోళన చెందుతున్నారు. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాల పరిధిలో భూములు, స్థలాల క్రయ విక్రయాలు అనధికారకంగా ఇప్పటికే ఆగిపోయాయి. తమ నుంచి నిరభ్యంతర పత్రాలు (ఎన్‌ఓసీ) ఉంటే తప్ప రాజధాని ప్రాంతంలో స్థిరాస్తుల క్రయ విక్రయ రిజిస్ట్రేషన్లు చేయరాదంటూ సీఆర్‌డీఏ గుంటూరు జిల్లా రిజిస్ట్రార్‌ను కోరింది.దీనిపై'ఆగిన రిజిస్ట్రేషన్లతో రైతులకు చిక్కులు', దీంతో ఎవరైనా కోర్టుకు వెళితే రిజిస్ట్రేషన్ల నిలిపివేత చెల్లదని గుర్తించిన సీఆర్‌డీఏ... ప్రభుత్వం ద్వారానే రిజిస్ట్రేషన్ల నిషేద ఉత్తర్వులు జారీ చేయించాలని నిర్ణయించింది.

## రాజధానికి 20 నిమిషాలకో బస్సు

**పరిశీలించిన ఆర్టీసీ ఆర్ఎం శ్రీహరి, అధికారులు**

**రాజధాని,ప్రతినిధి -గుంటూరు :** గుంటూరు నుంచి వెలగపూడికి ఆర్టీసీ సర్వీసులు లాంఛనంగా ప్రారంభమయ్యాయి. గుంటూరు నుంచి వయా తాడికొండ, తుళ్ళూరు మీదుగా సచివాలయానికి రాకపోకలు సాగించనున్నాయి. రోజు ఉదయం 5 గంటల నుంచి రాత్రి పదిన్నరగంటల వరకు ఆర్టీసీ సర్వీసులు అందుబాటులో ఉంటాయని రీజనల్ మేనేజర్ జ్ఞానంగారి శ్రీహరి పేర్కొన్నారు. మంగళగిరి నుంచి తుళ్ళూరు వరకు వయా సచివాలయం మీదుగా రాకపోకలు సాగించేలా అదనపు సర్వీసులు ఏర్పాటు చేశామన్నారు. రెయినట్రీ పార్కు నుంచి ఉదయం 8.45 గంటలకు, 9.05 గంటలకు, సచివాలయం నుంచి రెయిట్రీ పార్కునకు సాయంత్రం ఐదు గంటలకు, 5.20 గంటలకు బస్సు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే గుజ్జనగుండ్ల నుంచి సచివాలయానికి, సచివాలయం నుంచి గుజ్జనగుండ్లకు మరికొన్ని సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ శ్రీహరితో పాటు ఆర్టీసీ అధికారులు వెలగపూడిలోని సచివాలయాన్ని సందర్శించి ఆర్టీసీ సర్వీసుల రాకపోకలను పరిశీలించారు.

## పక్కాగా కృష్ణానీటి ప్రవాహ లెక్క

- సాగర్,శ్రీశైలం సహా 14 చోట్ల టెలీమెట్రీ విధానం అమలు
- ఇరు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు లేఖలు


**రాజధాని ,(హైదరాబాద్) :** కృష్ణా నదీ జలాల వినియోగం, విడుదలకు సంబంధించిన లెక్కలు పక్కాగా ఉండేలా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు చర్యలు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య నీటి పంపకాల్లో చుక్కనీటికి కూడా తేడాలు రాకుండా నాగార్జునసాగర్, శ్రీశైలం సహా ప్రధాన ప్రాజెక్టుల వద్ద టెలిమెట్రి విధానాన్ని తీసుకువచ్చేందుకు సిద్ధమైంది. దీనికి సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని ఇరు రాష్ట్రాలకు బోర్డు లేఖలు రాసింది. సాగర్,శ్రీశైలం,పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్, హంద్రీనీవా, కల్వకుర్తి, సాగర్‌కుడి, ఎడమ కాల్వలు,ఏఎంఆర్‌పీ ప్రాజెక్టుల్లో మొత్తంగా 14 పాయింట్లలో రిజర్వాయర్ల లెవల్, ఇన్‌ఫ్లో,అవుట్ ఫ్లోను గణించేందుకు వీలుగా టెలిమెట్రో విధానాన్ని అమలు చేయాలని సూచించింది. వీటి నిర్వహణ బాధ్యతలను చూసేందుకు మొత్తంగా 15 మంది అధికారులను కేటాయించాలని కోరింది. ఇద్దరు ఎస్ఈ, నలుగురు ఈఈ, ఐదుగురు ఏఈఈలతోపాటు అదనంగా మరో నలుగురు అధికారులను ఇవ్వాలని పేర్కొంది. ఇరు రాష్ట్రాలు సమ్మతిస్తే ఈ ఏడాది నుంచే నీటి ప్రవాహ లెక్కలను పక్కాగా తేలుస్తామని, దీని ఆధారంగా వినియోగం, పంపకాలపై నిర్దిష్ట అంచనాకు వస్తామని వెల్లడించింది.

**వరద అంచనాకై రంగంలోకి 'ఇస్రో'...**

నాగార్జునసాగర్ వద్ద కృష్ణానదీ ప్రవాహాలపై అధ్యయనం చేసేందుకు భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో) రంగంలోకి దిగింది. కృష్ణాలో వరదలు సంభవించిన సమయంలో ఎక్కువగా దాని ప్రభావం సాగర్‌పై ఉంటోందని, దీని దృష్ట్యా సాగర్ వద్ద గతంలో నమోదైన వరద వివరాలను తమకు ఇవ్వాలని, దాని ఆధారంగా వరద సంభావ్యతలను ముందుగా గుర్తించి అప్రమత్తం చేసేందుకు ఉపయుక్తంగా ఉంటుందని ఇస్రో అధికారి ఒకరు నీటి పారుదల శాఖకు లేఖ రాశారు.

# బాబు.. దేవాలయాలనూ వదలడం లేదు

- వైఎస్సార్‌సీపీ నేత పార్థసారథి ధ్వజం
- దేవుడంటే ఆయనకు భయం లేదు
- విచక్షణారహితంగా గుడులు, మసీదుల్ని కూల్చేస్తున్నారు
- ఒక్క విజయవాడలోనే 30 వరకు ప్రార్థనాలయాలు కూల్చేశారు
- సదావర్తితోపాటు రాష్ట్రమంతటా దేవాలయ భూముల కబ్జాకు కుట్ర
- ప్రజల మతభావాలపై ప్రభుత్వం దాడి చేస్తోంది.
- అడ్డుకునేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలి. మత సంస్థలు కలసిరావాలి



**హైదరాబాద్ :** సీఎం చంద్రబాబు నిర్మిస్తున్న రాష్ట్ర రాజధానిలో దళితులు, బలహీనవర్గాలు, మైనారిటీలతోపాటుగా దేవుళ్లకూ స్థానం లేకుండా చేయాలనుకుంటున్నారని వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి కొలుసు పార్థసారథి ధ్వజమెత్తారు. ఆయన పార్టీ కేంద్రకార్యాలయంలో విలేఏకరులతో మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో రాజధాని ప్రాంతంలో విచక్షణారహితంగా టీడీపీ ప్రభుత్వం దేవాలయాల్ని, మసీదుల్ని కూల్చివేస్తోందని మండిపడ్డారు. చంద్రబాబు చర్యలు ఘజనీ, ఘోరీలను తలపిస్తున్నాయన్నారు. గుళ్లనూ చంద్రబాబు వదలడం లేదనపి, దేవుడంటే ఆయనకు భయం లేదని విమర్శించారు. దేవాలయాలేగాక మసీదులనూ విచక్షణారహితంగా పడగొడుతు న్నారన్నారు. ఇప్పటికి విజయవాడ పరిసర ప్రాంతాల్లో 25 నుంచి 30 వరకు దేవాలయాల్ని,కొన్ని మసీదుల్ని పడగొట్టారన్నారు. స్థానిక ప్రజలు వ్యతిరేకించినా, బంద్ పాటించినా, కలెక్టర్‌కు మొరపెట్టుకున్నా లెక్కచేయకుండా దేవాలయాలు, మసీదుల్ని కూల్చేసుకుంటూ పోవడాన్ని తమపార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. విజయవాడలో సీతమ్మ పాదాలు, శనీశ్వరాయం, ఆంజనేయ స్వామి దేవాలయం, సాయిమందిరం వంటివాటన్నింటితో పాటు రామవరప్పాడు మసీదును పడగొట్టడం దారుణమన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న ముస్లింలను రాత్రిపూట అరెస్టు చేసి మరీ కూల్చివేశారన్నారు.

**ప్రభుత్వం మాటలు నీటిమూటలే...**

గోశాలకు చెందిన శ్రీకృష్ణ దేవాలయాన్ని కూల్చివేయడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.గోశాల ఉన్న భూమిలో సగం గోశాలకే చెందినదని, మరో సగం ఇరిగేషన్ శాఖదన్నారు. ప్రభుత్వ అవసరాలకోసం గోశాల భూముల్ని గోశాలకప్పగిస్తూ కేవలం 20 రోజులక్రితమే సాగునీటిశాఖ మంత్రితో ఒప్పందం జరిగిందన్నారు. కృష్ణ దేవాలయానికి ఎలాంటి హాని కలిగించబోమని ఆరోజు చెప్పి, ఈరోజు కూల్చివేయడ మంటే ప్రభుత్వం మాటలు నీటిమూటలేనని స్పష్టమవుతోందన్నారు. టీడీపీ ఎమ్మెల్సీ ఆస్తుల్ని కాపాడ్డం కోసమే ఉద్దేశపూర్వకంగా గోశాలను, అందులోని కృష్ణ ఆలయాన్ని ప్రభుత్వం ధ్వంసం చేసిందన్నారు. తద్వారా దశాబ్దాలుగా భక్తుల మనోభావాల్ని అగౌరవపర్చిందన్నారు. దేవాలయ భూముల్ని ఎడాపెడా అమ్మేసే హక్కు, అధికారం ప్రభుత్వానికి లేవని, అవేమీ ప్రభుత్వ భూములు కావని కోర్టు చెప్పినా హిందూ, మైనారిటీల మతభావాలపై ప్రభుత్వం దాడిచేస్తోందని ఆయన మండిపడ్డారు.


**సదావర్తి భూముల వేలాన్ని రద్దు చేయాలి**

చంద్రబాబుకు చిత్తశుద్ధుంటే... సదావర్తి భూముల వేలంలో తూతూమంత్రంగా వేలం నిర్వహించిన అధికారిపై చర్యలు తీసుకోవడంతోపాటు వేలాన్ని రద్దుచేయాలని వేలం నిర్వహించి రూ.వెయ్యికోట్ల విలువైన భూమిని కేవలం రూ.22 కోట్లకు ధారాదత్తం చేశారని మండిపడ్డారు. గతంలో ప్రభుత్వ, ప్రభుత్వరంగ సంస్థల భూముల్ని, సహకారసం స్థల భూముల్ని స్విస్‌ఛాలెంజ్ విధానంలో కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టిన చంద్రబాబు ఇప్పుడు తాజాగా దేవాలయాల భూములపైనా కన్నేశారన్నారు. సదావర్తి భూములే కాదు.. తిరుపతిలో కోట్లాది రూపాయలు విలువ చేసే వంగలూరు సీతమ్మ ట్రస్టు, సింహాచలం భూముల్నీ తన సొంత మనుషులకు, తమ పార్టీవారికి,తనకు ముడుపులు చెల్లించినవారికి కట్టబెట్టేందుకు చంద్రబాబు పథకం సిద్ధం చేసుకుంటూన్నారని మండిపడ్డారు.

**కేంద్రం ఆపాలి.. మతసంస్థలు స్పందించాలి**

దేవాలయాల్ని, మసీదుల్ని పడగొట్టడాన్ని కేంద్రం జోక్యం చేసుకుని ఆపాలని పార్థసారథి కోరారు. టీడీపీ ప్రభుత్వంలో భాగస్వాములైన బీజేపీవారు దేవాలయాల కూల్చివేతపైన వెంటనే స్పందించాలన్నారు. మసీదుల కూల్చివేతపైన ముస్లి మైనారిటీ సంస్థలు, క్రిస్టియన్ మైనారిటీ పెద్దలు స్పందించాలని కోరారు. అభివృద్ధి వద్దని తామనట్లేదని, అయితే అదేసమయంలో మతభావాల్ని గౌరవించాలని ఆయన అన్నారు.

## ఏపీ రాజధానికి మరో మూడు కొత్త రైళ్లు



**సూపర్‌ఫాస్ట్‌గా.. విజయవాడ- ధర్మవరం, విజయవాడ - న్యూఢిల్లీ, విశాఖ-విజయవాడ డబుల్ డెక్కర్**

**రాజధాని, ప్రతినిధి - అమరావతి :** నవ్యాంధ్ర రాజధాని అమరావతి రాష్ట్రానికి రైల్వేపరంగా కావాల్సిన ప్రాజెక్టులు, కొత్త రైళ్ళకు సంబంధించిన పనులు జెట్‌వేగంతో జరుగుతున్నాయి. రాయలసీమ ప్రాంతానికి చెందిన ఉద్యోగులు అమరావతికి రావటానికి మరో నూతన రైలు త్వరలో ప్రారంభం కానుంది. విజయవాడ-ధర్మవరం మధ్య రాకపోకలు సాగించే ఈ రైలు వారినికి మూడు రోజులు పాటు నడవటానికి విజయవాడ రైల్వే డివిజన అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, రైల్వే మంత్రి సురేష్ ప్రభు ప్రారంభించనున్నారు.

**విజయవాడ - న్యూఢిల్లీ...**

రైల్వే మంత్రి సురేష్ ప్రభుతో నెలకు ఒకసారి సమావేశం నిర్వహించి రెండు నెలలకు ఒక కొత్త రైల్వే ప్రాజెక్టును పట్టాలమీదకు ఎక్కిస్తానని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించినట్లుగానే కొత్త రైళ్ళు ప్రాజెక్టులకు సంబంధించిన ఫైళ్ళన్నీ న్యూఢిల్లీలో చక చకా కదులుతున్నాయి. విజయవాడ - ధర్మవరం సూపర్‌ఫాస్ట్ రైలు ప్రారంభోత్సవం తర్వాత, రాష్ట్ర రాజధాని అమరావతి నుంచి దేశరాజధాని న్యూఢిల్లీకి రాజధాని ఎక్స్‌ప్రెస్ కూడా త్వరలో పట్టాల మీదకురానుంది. వారానికి ఒక్క రోజు నడిపే విధంగా రైల్వే బోర్డు సన్నాహాలు చేస్తోంది. రైల్వే బోర్డు గ్రీన సిగ్నల్ ఇవ్వగానే రాజధాని రైలు కూడా విజయవాడ నుంచి ప్రారంభం అవుతుంది.

**డబుల్ డెక్కర్‌కు గ్రీన సిగ్నల్....**

విశాఖపట్నం - విజయవాడ మధ్య రాకపోకలు సాగించటానికి డబుల్ డెక్కర్ రైలు కూడా సిద్ధంగా ఉంది. ఇటీవల ట్రయల్ రన నిర్వహించిన ఈ రైలుకు సంబంధించిన కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ (సీఆర్ఎస్) సర్టిఫికెట్ కోసం, విజయవాడ రైల్వే డివిజన అధికారులు ప్రత్యేకంగా సికింద్రాబాద్ వెళ్ళారు. అనుమతి సర్టిఫికెట్ రాగానే ప్రారంభోత్సవ తేదీని ప్రకటిస్తారు.

## అధ్వానంగా రాజధాని రహదారులు



శిదిలావస్థకు చేరిన వెంకటపాలెం - కృష్ణాయపాలెం రోడ్డు

**రాజధాని ప్రతినిధి - తుళ్ళూరు :** తుళ్ళూరు మండలం రాజధాని ప్రాంత గ్రామీణ రహదారులు అధ్వానంగా మారాయి. వర్షాలు కురుస్తుండడంతో రోడ్లపై వున్న గుంతలలో నీరు చేరి రాకపోకలకు ఇబ్బందికరంగా తయారయ్యాయి. మండలంలోని వెంకటపాలెం నుంచి కృష్ణాయపాలెం మధ్య ఉన్న తారురోడ్డు శిదిలావస్థకు చేరింది. వెంకటపాలెం నుంచి ద్విచక్ర వాహనాలు, ఆటోలలో ప్రజలు నిత్యం కృష్ణాయపాలెం మీదుగా మంగళగిరికి రాకపోకలు సాగిస్తుంటారు. ఈ రోడ్డు మార్గాన కృష్ణానదిలోని ఇసుక రేవుకు నిత్యం లారీలు రాకపోకలు సాగిస్తుండడంతో రోడ్డు అధ్వానంగా తయారైందని ప్రజలు వాపోతున్నారు.తుళ్ళూరు - వడ్డమాను రోడ్డు సైతం గోతులు పడి రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. తుళ్ళూరు నుంచి నేలపాడు, శాకమూరు మీదుగా ఐనవోలు వెళ్లే తారురోడ్డు మరమత్తులకు గురైంది. వడ్డమాను - హరిశ్చంద్రపురం రోడ్డు కూడా మీనహాయింపు కాదు. రాజధాని నేపథ్యంలో ప్రధాన రాహదారులను సుందరంగా నిర్మిస్తున్న ప్రభుత్వం గ్రామాలలోని మారుమూల రోడ్ల అభివృద్ధిని విస్మరిస్తోందని మండల ప్రజానీకం విమర్శలు గుప్పిస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రోడ్ల అభివృద్ధిపై దృష్టిసారించాలని కోరుతున్నారు.


## క్లాసిఫైడ్స్

రాజధాని ప్రాంతంలో స్థలాలు, పొలాలు కొనదలచిన, అమ్మాలన్నా సంప్రదించగలరు.
దాదా : 9441754056, రాయపూడి
వి. రవిశంకర్ : 9989360960, విజయవాడ.
ఎస్‌కె నాగుల్ : 9912192112, తుళ్ళూరు
ఎస్. రామోహనరావు : 8801933160, మందడం.

**దాదా మెడికల్ ఫాన్సీ స్టోర్స్**
& జిరాక్స్ తీయబడును
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి, రాజధాని ప్రాంతం
కౌసర్ : 9989035143, రాయపూడి.

**ఖాజా ఖాదర్ రైస్ & జనరల్ స్టోర్స్**
సరసమైన ధరలకు అన్ని కంపెనీల బియ్యం
సబ్‌స్టేషన్ సెంటర్, రాయపూడి పోస్ట్, తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా .
షేక్ జానీ, సెల్ : 9948450791

**వివాహ బంధం**
అన్ని కులముల, మతముల వారికి పెళ్ళి సంభంధములు చూడబడును.
షేఖ్ జానీ : 9985394613
అయ్యప్పనగర్, విజయవాడ.

**REALESTATE**

అనంతవరం గ్రామంలో పూలింగ్‌లో లేనిది, దారి, నీటివసతికల 5 నుంచి 10 ఎకరముల పొలము కావలెను. సంప్రదించండి 9440662699

కంచికచర్ల,దొనబండ ఏరియాలలో 25 ఎకరముల పొలం కావలెను. ఫోన్ : 9676844442

**రేమండ్ టైలర్స్**
మెయిన్ బజారు, తుళ్ళూరు

**చంద్రిక ట్రేడర్స్**
సిమెంట్, ఐరన్, హార్డ్‌వేర్, ఎలక్ట్రికల్స్, సానిటరి వేర్ హోల్‌సేల్ అండ్ రిటేల్
రాయపూడి, తుళ్ళూరు మం. గుంటూరు జిల్లా.
ఫోన్ : 9908073516

**కె.జి.ఎన్ కార్ ట్రావెల్స్**
24 గంటలు కార్లు సప్లయ్ చేయబడును
ఫోన్ : 97040748420

సన్నిధి వెంకట పున్నారావు ,ఎల్ఐసి ఏజెంట్
కేరాఫ్ వైభవ్ డ్రస్సెస్
బ్యాంక్ రోడ్డు, తుళ్ళూరు
సెల్ నెం. 9848407935

స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ దుర్ముఖినామ సంవత్సరం

# నాడీ జ్యోతిష్యం

ఆకుల వేణునాథ్ సిద్ధాంతి
cell : 90324 50197

## 12 రాశుల ఫలితాలు జూలై 3 - 9

**మేషరాశి :** ప్రతి విషయములో నిదానంగా అభివృద్ధి జీవనపోరాటం బందుమిత్రుల వల్ల ఆటంకాలు ఎదో ఒక మాయ చేసి ముందే భవిష్యత్ వెతుకొనుట అదృష్టం లాటరీయోగం ఉన్న అంతర్గిత: మానసిక వెంటాడుతుంటుంది. దైవక్రియలు చేయుట వల్ల శుభం. అనుకోకుండా పెళ్లి శుభకార్యాలు నెరవేరును.దైవం, పెద్దలు, అధికారుల సలహాలు పాటిస్తారు.

**వృషభరాశి:** అనుకోకుండా వివాహాది శుభకార్యములు గృహలాభం సర్వసుఖలాభాలు ఎమిటి ఈ అదృష్టం అన్నట్లు అంతా శుభం స్త్రీలకు పురుషులకు స్త్రీల వల్ల లాభాలు పొందుతారు.సంతానం వల్ల లాభం కొద్దిపాటి అంతర్గత: ఆ స్త్రీలు విషయంలో ఆందోళనలు వెంటాడును స్త్రీల యోగం అదృష్టం వల్ల అంతా శుభము కలుగును. సన్యాసయోగంలో రాజయోగం సంతృప్తి.

**మిధునరాశి :** సర్వవిధాలుగా అందరివల్ల లాభం అనుకూలతలు వృత్తిలో ప్రమోషన్ లభించును. అన్యోన్య దాంపత్యం స్త్రీ సంతానం లాభం ప్రతి రూపాయి ఆచి తూచి అడిగి ఇది మంచి కార్యము అనుకున్నట్లు అయితేనే ధనము ఖర్చు చేస్తారు. హస్త, సాహిత్య,సంగీత, లలితకళా రంగంలో అభివృద్ధి ఆస్వాధించుట ఆనందించుట పూర్తి సంతృప్తిగా ఉండును.

**కర్కాటక రాశి:** అనేక మానసికటెంక్షన్స్ శత్రు, ఋణ, రోగ భయం లేకుండుట దైవభక్తి క్రియలు చేయుట పెద్దలు తల్లితండ్రుల కోసం నిల్వ ధనం ఖర్చు అగుట సంతాన విషయంలో భయందోళనలు సర్వం కోల్పోవుతాయి. అన్న భయం వారి నడవడిక టెంక్షన్స్ అలోచింపచేయుట స్త్రీలు పెద్దలు అధికారులు అండదండలతో అంతర్గిత:, ఆత్మసంతృప్తి చెందును.

**సింహరాశి:** సర్వసుఖసౌఖ్యప్రాప్తి వృత్తి ఉద్యోగాలలో స్త్రీల వల్ల లాభం భూమి ఆస్తి విషయాలలో కొంతయుద్ధం ఉండవచ్చు. అంతర్గిత: నరాల బలహీనం సంసారసౌఖ్యం లోపం పెద్దలు అరోగ్య విషయాల్లో ఆటంకాలు శారీరక మానసిక బలహీనం ఓదార్పుతో జీవించుట ప్రతివిషయములో అలోచించి జాగ్రత్తలు తీసుకొనుట మంచిది.

**కన్యరాశి:** ఆత్మశక్తితో జీవించుట ప్రతి విషయములో జీవనపోరాట అనేక అనుభవాలు తెలుసుకొనుట శత్రు,ఋణ, రోగ, బాకీలు నిమిత్తం ధనము ఖర్చు అగును. కావలసినంత వరకు బందుమిత్ర సహకారంతో ధనప్రాప్తి ఉండుట అంతర్గిత: స్త్రీల వల్ల లాభములు పొందుట ఓదార్చుట వృత్తి ఉద్యోగంలో సంతృప్తిపొందును.

**తులారాశి :** సర్వవిధాలుగా అందరి వల్ల లాభం అదృష్టం లాటరీయోగం జీవితం అంతా తన ఆధీనంలో ఉండుట స్త్రీలు మహారాణి ఖర్చులు వల్ల ధనము తగ్గుట, సంతానం అభివృద్ధి కోసం ఖర్చులు అగుట వారి వల్ల సదా మానసికటెంక్షన్స్ ఉండుట అభవృద్ధిపరమైన జీవితం కనపడకపోవుట అసంతృప్తి వ్యక్తి పరుచును.

**వృశ్చికరాశి :** శారీరక మానసిక బలహీనతలు ఆరోగ్యం సంతృప్తికరం కాదు ఎదో జీవించుట అన్నీ విషయాల్లో ఆటకం, అవరోధనలు, ఎందుకు బ్రతుకుతున్నామో తెలియని పరిస్థితి సన్యాసయోగంలో రాజయోగం మహారాజు/రాణి యోగం ఖర్చులు ఈ పరిస్థితి ఎటు వెళ్లిపోతుందో తెలియని పరిస్థితిలో అలోచనలు కూడా వదిలివేయును.

**ధనస్సురాశి :** వాక్,ధన,దైర్యం,చలామణి లోపం కొన్ని సందర్భములలో అందరు దొంగలే అలోచించి నిర్ణయాలు తీసుకొనుట మహారాజు/రాణిల వలె అందరు డైరెక్టర్స్ ప్రవర్తనం చలామణి అంతర్గత: సంతాన విషయంలో అనేక మానసిక టెంక్షన్స్ వ్యక్తిగతంగా సంతాన విషయంలో చికాకులు ఉండును.

**మకరరాశి :** శారీరక మానసిక వాక్, ధన,రహస్యంగా గుట్టుగా ఉన్న ప్రతి విషయం గుట్టురట్టు అవుతుంది. సెంట్రల్ గవర్నమెంట్ లేదా అధికారుల వల్ల అనేక మానసిక టెంక్షన్స్ అప్త, అవమానభంగములు సర్వ ఆస్థి పాస్తులు కోల్పోవును. తాకట్టు అరణ్యవాసం అన్నట్లుతోచుట బందుమిత్రుల సపరివారంతో జాగ్రత్తలుగా ఉండుట ఎవరిని నమ్మలేని జీవితం స్త్రీలకు బహిర్గత:బలహీనం అంతర్గత: సంతృప్తి దైవభక్తి క్రియలు చేసిన వారికి సుఖమైన జీవితము, సంతానం యోగా అదృష్టం హెలికాప్టర్స్. విమానం అడవులు జనసంచారంలేని ప్రదేశం నిర్జల ప్రదేశం ప్రయాణం అరిష్టం 65 నుండి 72 సం॥ వయస్సు వారు అన్ని విధాలుగా జాగ్రత్తలు స్త్రీలు/ పురుషులు తీసుకొనుట మంచిది. వృద్ధాప్యంలో కష్టాలు జీవితం అంతర్గిత: బహిర్గత: శత్రు క్షేత్రంలో ఉండును.

**కుంభరాశి:** అనేక మానసిక టెంక్షన్స్. వృత్తి, ఉద్యోగ, వ్యవహారాలు యందు అభివృద్ధి యందు నిదానంగా జరుగుట, అంతా సన్యాసయోగంలో రాజయోగం సంతాన అభివృద్ధి కోసం జీవించుట. అంతర్గత: సంతృప్తి ఉండుట స్త్రీలు, తల్లి, తండ్రి, వల్ల కొంత ఓదార్పు. సంతాన యోగం అదృష్టం కూడా పర్వాలేదు సంతృప్తి పొందును.

**మీనరాశి :** కుటుంబ వ్యవస్థ వ్యవహారం వృత్తి ఉద్యోగంలందు అందరు మహారాజ/రాణి యోగంగా చలామణి అగుదురు. మంచి మాటకారులు ప్రతి విషయంనోటి మాటతోనే చలాయింపు ఖర్చుల లోపాలు ఉన్నప్పటికి ధీమాకు తక్కువ ఉండదు.సోదర,రీ మణులకు లాభం సర్వవిధాలుగా గృహ అలంకరణ కోసం ఖర్చులు చేస్తారు.అంతర్గత: తద్వారా ఆందోళన, ఆతురత ఉండును.

# కోటీశ్వరుల రాజధానిగా అమరావతి

- అన్ని వర్గాల ప్రజలకు స్తానమేది?
- రాజధాని మన రాష్ట్రానికా? సింగపూర్‌కా?
- విదేశీ సంస్థలకు అనుకూలంగా నిబంధనలు
- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యేల కో-ఆర్డినేటర్ గడికోట ధ్వజం



**హైదరాబాద్ :** రాష్ట్రానికి రాజధాని అంటే అన్ని వర్గాల ప్రజలు నివసించేదిగా ఉండాలి గానీ ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రం కోటీశ్వరుల రాజధానిగా ఎమ్మెల్యేల కో-ఆర్డినేటర్ గడికోట శ్రీకాంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు తీరు చూస్తుంటే అమరావతిలో నిర్మించేది మన రాష్ట్ర రాజధానా? లేక సింగపూర్ రాజధానా? అనే అనుమానం కలుగుతోందన్నారు. కోటీశ్వరుల కోసమే రాజధాని అన్నట్లుగా ముఖ్యమంత్రి వ్యహరిస్తున్నారని మండిపడ్డారు.

**చంద్రబాబు హడావుడి ఆశ్చర్యకరం :** రాజధాని నిర్మాణం విషయంలో సింగపూర్ సంస్థలు కోరుకున్న విధంగా రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను రూపొందించిందని శ్రీకాంత్‌రెడ్డి విమర్శించారు. ప్రజలను మోసగించి భారీగా దోపిడీ చేసుకునేందుకు ప్రభుత్వం సహకరిస్తోందన్నారు. రెండేళ్లుగా నిద్ర నటించిన చంద్రబాబు ఇప్పుడు హడావుడిగా రాజధాని, సచివాలయాన్ని తరలించుకుపోవడం విడ్డూరంగా ఉందన్నారు. తాత్కాలిక సచివాలయంలో ఒక్క గది కూడా సిద్ధం కాకుండానే అక్కడికి వెళ్లి హడావుడిగా ప్రారంభోత్సవాలు చేయడం హడావుడి ఆశ్చర్యం కలిగిస్తోందన్నారు. రాజధాని సింగపూర్‌కు భుములు కట్టబెట్టడాన్ని తాము ప్రతిపక్షం కనుక వ్యతిరేకించడం లేదని, రాష్ట్ర ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వ్యతిరేకించామని శ్రీకాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

**సింగపూర్‌పై ఎందుకంత ప్రేమ? :** ముఖ్యమంత్రికి సింగపూర్‌పై ఎందుకంత ప్రేమో అర్థం కావడం లేదన్నారు. భారతదేశంలో బ్రహ్మాండమైన ఇంజినీర్లు, ప్రపంచం గర్వించదగ్గ నిపుణులు ఉండగా, వారిని కాదని రాజధానిని విదేశీ సంస్థల చేతుల్లో పెట్టడం ఏమిటని నిలదీశారు. చంద్రబాబు దేశవిదేశాల్లో తిరిగినప్పుడు రూ. లక్షల కోట్లు పెట్టుబడులు వచ్చేస్తున్నాయని చెప్పారని, అవన్నీ నిజంగా వచ్చాయా? అని శ్రీకాంత్‌రెడ్డి ప్రశ్నించారు. కడపలో ఉక్కు పరిశ్రమను నిర్మించడానికి అంగీకరించినట్లు గా చెబుతున్న చైనా సంస్థ ఆర్థిక సంక్షోభంలో ఉన్న సంస్థ అని చెప్పారు. ఐరాస భద్రతా మండలిలో భారత్‌కు సభ్యత్వం రాకుండా అడ్డుకుంటున్న చైనాపై ఏ నమ్మకంతో ఒప్పందాలు చేసుకుంటారని శ్రీకాంత్‌రెడ్డి దుయ్యబట్టారు.

# ప్రేగులను ఎవరెవరు క్లీన్ చేసుకోవాలి ?

ప్రేగులను క్లీన్ చేయడానికి కొందరు మాత్రలు వాడితే, కొందరు ఆముదం, ఇంకొందరు ఉప్పు నీళ్ళు తాగడం ఇలా రకరాలుగా ప్రయత్నిస్తారు. ఆ మార్గాన్నీ ప్రేగులను కొంత శుభ్రం చేసినప్పటికీ శరీరానికి 1,2 రోజులలోనే కొంత నీరసాన్ని కూడా కల్గిస్తుంటాయి. ఆ మార్గాలు ప్రేగులలో ఉన్న మలాన్ని పూర్తిగా శుభ్రం చేయలేవు. మనిషి ఏదో ఒక సమయంలో తను వాడుకునే అన్ని వస్తువులను, వాహనాలను పూర్తిగా శుభ్రం చేస్తూ ఉంటాడు. చివరకు 10, 12 సం॥రాల కొకసారైనా సెప్టిక్ ట్యాంక్ కూడా పూర్తిగా శుభ్రపడుతున్నది. దానికున్న అదృష్టం కూడా మన ప్రేగులకు ఈ రోజుకీ లేదు. దానినిండా తట్టెడు పేరుకున్నా మనకు పట్టడం లేదు. మలం ప్రేగు ఆరోగ్యాన్ని బట్టి మన ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. దానిని బట్టే మనలో రోగనిరోధకశక్తి ఉంటుంది. ప్రేగులను పరిశుభ్రంగా ఉంచుకోవడం కొరకు ముందు వాటిలో ఉన్న చెత్తను పూర్తిగా క్లీన్ చేసి ఆ తరువాత రోజూ సాఫీగా 2,3 సార్లు విరేచనం అయితే ఇక ఎప్పటికీ వాటి ఆరోగ్యం చెడిపోదు. ఏలక్షణాలు ఉన్నవారు క్లీన్ చేసుకోవాలో ఆలోచిద్దాము. నీళు ్ళ తాగి మనస్సు పెట్టి ప్రయత్నించినా విరేచనం సాఫీగా కానివారు, ఒకవేళ అయినా ఎక్కువ పడుతున్న వారు, ఎక్కువ కాలం నుండీ బాగా మలబద్ధకం ఉన్నవారు, విరేచనం బాగా పెంటికలుగా వచ్చేవారు, ప్రేగులలో బంక బాగా ఉన్నవారు. ఎమీబియాసిస్, నులి పురుగులు, నలుగు పాములున్నవారు, గ్యాస్ ట్రబుల్ బాగా ఎక్కువగా ఉన్నవారు, ఆకలి అసలు వేయని వారు, కడుపునొప్పి తరచుగా వచ్చేవారు, దానికి తోడుగా ఆహార నియమాలను, నీటి నియమాలను పాటించడం మంచిది.

## ప్రేగులను క్లీన్ చేయడం ఎలా ?

ప్రేగుల పరిశుభ్రతను బట్టే శరీరం లోపల పరిశుభ్రత ఉంటుంది. ప్రేగులను క్లీన్ చేయడానికి "ఎనిమా" అనేది అన్నింటికంటే తేలికైనది, ఖర్చులేనిది, సైడ్ ఎఫెక్ట్సు రానిది, పూర్తిగా శుభ్రపరిచేది. ఆ ఎనిమా అంటే 'ఛీ' అని అనకండి. తట్టెడు మలం లోపల ఉంచుకున్నందుకు మనిషి సిగ్గుపడటం లేదుగానీ దాన్ని కడుక్కునే ఎనిమా అంటే సిగ్గుపడటం ఆశ్యర్యంగా ఉంది కదూ! మీ ఇంట్లో ఉండి మీకు మీరుగా, మీ ప్రేగుల్ని ఎవరికీ కనబడుకుండా ఎంత చక్కగా ఎనిమాతో శుభ్రం చేసుకోవచ్చో తెలుసా! ఇంకెదుకాలస్యం? వెంటనే ఎనిమా డబ్బా కొనెయ్యండి. ఇంట్లో ఒక ఎనిమా డబ్బా ఉంటే ఒక డాక్టర్ ఉన్నట్లేనని మరువకండి. ఎనిమా ఎలా చేసుకోవాలి. ఒకవేళ నీరు తాగినా, అరగటం గడిచాకా నైనా చేసుకోవచ్చు. ఎనిమా డబ్బాలో గోరువెచ్చటి నీటిని నిండా పొయ్యండి. ఆ నీటిలో మందులుగానీ, సబ్బులు గానీ కలపకూడదు. మలద్వారంలో పెట్టుకునే గొట్టానికి కొంచెం కొబ్బరినూనె రాయండి. మీరు బాత్‌రూమ్‌లో ఒక ప్రక్కకు తిరిగి నేలపై పడుకుని మలద్వారంలో ఎనిమా గొట్టాన్ని 1,2 అంగుళాలు లోపలకు పెట్టుకోండి. తరువాత నీరుపోసి ఉంచిన ఎనిమా డబ్బాను ఒక మీటరు ఎత్తులో తగిలించడంగానీ చేతితో బాగా పైకి పట్టుకొవడం గాని చెయ్యండి. డబ్బా ఎత్తుమీద ఉండడం వల్ల అందులోని నీరు మీ మలాశమం లోనికి వెళుతుంది. డబ్బాలో నీరు అయిపోయాక గొట్టాన్ని తీసి దొడ్లోకి వెళ్ళవచ్చు. దొడ్లో 10,15 ని॥లైం పడుతుంది. మధ్య మధ్యలో నిలబడి బొడ్డు క్రింద, పైన చేతులతో నొక్కి మరలా కూర్చుంటే ఎక్కిన నీళ్ళు, కదిలిన మలం బాగా బయటకు వస్తాయి. ఎనిమా 2,3 రోజులలో అలవాటు అయ్యాక రెండు డబ్బాల నీరు కూడా ఎక్కించుకోవచ్చు. ఈ విధంగా గోరువెచ్చని నీటితో ఎనిమాని రోజుకి ఒకసారి ఉదయం పూట చేసుకోవాలి. ఇలా 3,4 రోజులు చేసాక వేపాకు నీటి ఎనిమా చేసుకోవడం మంచిది. దోసెడు వేపాకును 2 లీటర్ల నీటిలో వేసి పొయ్యి మీద పెట్టి మరిగించి, ఆ నీటిని గోరువెచ్చగా చల్లార్చి, వడకట్టి, ఆ ఆకుపచ్చ నీటిని ఎనిమా డబ్బాలో పోసి ఎనిమా చేసుకుంటే ప్రేగులలో ఉన్న పురుగులు, క్రిములు, పాములు లాంటివి పూర్తిగా బయటకు వచ్చేస్తాయి. ఈ వేపనీటి ఎనిమా 3,4 రోజులు వరుసగా చేసుకోవచ్చు.ఆ తరువాత 2,3 రోజులు గోరు వెచ్చని నీటి ఎనిమా చేసుకుని, ఇక శుభ్రం అయితే ఆపవచ్చు. ఎనిమా చేసుకొవలసిన వారు వారం, పది రోజులు లేదా ఇరవై రోజులైనా అవసరాన్ని బట్టి రోజూ చేసుకోవడం మంచిది. ఎన్ని రోజులు చేసినా నష్టముండదు. అలవాటుగా మారదు. 2 సం॥ల వయస్సు పిల్లల నుండీ ముసలి వారి వరకు ఎవరైనా ఎనిమా చేసుకోవచ్చు. ఇంత లాభాన్ని కలిగించే ఎనిమా డబ్బాని మాత్రం కొని ఇంట్లో పెట్టుకోవడం మానకండి మరి నా కోరిక కాదనకుండా తీరుస్తారా? మీరు మీ అమ్మాయికి పెళ్ళిచేసి కాపురానికి, పంపేటప్పుడు మీ అమ్మాయి కాపురానికి కావలసిన బియ్యపుడబ్బా, స్టౌవ్, బిందెలు, డబ్బాలు, గిన్నెలు మొ॥లవీ అన్నీ ఎంతో అవసరమనుకుని, మీ కనీస బాధ్యత అనుకుని ఎలా పెట్టి పంపిస్తున్నరో, అలాగే దానితో పాటు ఖర్చులో ఖర్చు ఇంకో వందరూపాయలు మీవి కాదనుకుని ఒక ఎనిమా డబ్బా కొని ఆ బియ్యపు డబ్బాలో పెట్టి పంపించండి. మీ అమ్మాయి అవసరానికి కదుక్కోవడానికి ఉంటుంది. పైగా మీ అల్లుడుగారికి ఇంకో డబ్బా కొనాల్సిన ఖర్చు మీకెందుకులెండి, ఆ డబ్బాతోనే సర్దుకు పొమ్మని నా మాటగా చెప్పండి.


ఆరోగ్యం



డాక్టర్. మంతెన సత్యన్నారాయణ

# అమరావతి నిర్మాణానికి సహకరించండి

- జీఐఐసీని కోరిన సీఎం చంద్రబాబు
- రూ.వెయ్యి కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిన అప్పో
- చైనాలో నాలుగోరోజు కొనసాగిన ముఖ్యంత్రి పర్యటన



**రాజధాని ప్రతినిధి – హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని అమరావతి నిర్మాణానికి సహకారం అందించాలని గిజో ఇంటర్నేషనల్ ఇన్‌వెస్ట్‌మెంట్ కార్పొరేషన్ (జీఐఐసీ)ను సీఎం చంద్రబాబు కోరారు. గియాన్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఈఎఫ్) ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ప్రపంచంలోని పది అత్యుత్తమ రాజధానుల్లో అమరావతి ఒకటిగా ఉండాలనేది మా ఆకాంక్ష అని చెప్పారు. ముఖ్యమంత్రి చైనా పర్యటన వివరాలను హైదరాబాద్‌లోని ప్రభుత్వ సమాచార సలహాదారు కార్యాలయం వెల్లడించింది. పర్యటనలో భాగంగా గిజోజో ప్రావిన్స్‌లోని గియాన్ నగరాన్ని చంద్రబాబు బృందం సందర్శించింది. రాజధాని అమరావతిని హరితవనంలా, పుష్కల నీటి వనరులతో జీవకళ ఉట్టిపడే నగరంలా నిర్మించనున్నామని, అందుకు మీ సహకారం కావాలని ప్రావిన్స్ వైస్ గవర్నర్ 'క్విన్‌రుపీ'ని చంద్రబాబు కోరారు. రూ. వెయ్యి కోట్ల పెట్టుబడులు పెట్టడం ద్వారా 25 వేల మందికి ఉపాధి కల్పించేందుకు సెల్ ఫోన్ తయారీ కంపెనీ అప్పో సంసిద్ధత వ్యక్తం చేయడంతో ప్లాంట్ నిర్మాణానికి తగిన ప్రణాళిక, ప్రతిపాదనలతో ముందుకు రావాల్సిందిగా సీఎం కోరారు. గియాన్ నగరంలో పర్యటించిన చంద్రబాబు చైనాలోని అతిపెద్ద డేటా సెంటర్ యైనా యూనికామ్‌ను సందర్శించారు. మొబైల్ తయారీ సంస్థ ఫ్యాక్స్‌కాన్ ఫెసిలిటీ సెంటర్‌ను కూడా చంద్రబాబు బృందం సందర్శించింది. గియాన్‌లో విశ్వవిద్యాలయాల ప్రాంగణాన్ని సందర్శించిన చంద్రబాబు వైద్య విశ్వవిద్యాలయ విద్యార్థులతో మాట్లాడారు. జీఐసీసీ పారిశ్రామిక పార్కులో పరికరాల ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన చంద్రబాబు విశాఖపట్నంలో తాము ఏర్పాటు చేస్తున్న వైద్య ఉపకరణాల తయారీ కేంద్రంలో భాగస్వాములు కావాల్సిందిగా కోరారు. గుయాన్ పర్యటనలో భాగంగా చంద్రబాబు చైనా కన్‌స్ట్రక్షన్ ఫోర్త్ ఇంజనీరింగ్ డివిజన్ కార్పొరేషన్ లిమిటెడ్, పవర్ చైనా, సౌత్ హ్యాటన్, షెలికో, కెడాక్లిన ఎనర్జీ ప్రతినిధులతో భేటీ అయ్యారు. ఇదిలా ఉంటే చైనాలోని గిజో ప్రావిన్స్‌తో భేటీ అయ్యారు. ఇదిలా ఉంటే చూనాలోని గిజో ప్రావిన్స్‌తో సిస్టర్ స్టేట్‌గా ఏపీ అవగహన ఒప్పందం కుదుర్చుకుంది. చైనా కమ్యూనిస్ట్ పార్టీ గిజో ప్రావిన్స్ కార్యదర్శి చన్ మినేరాతో భేటీ అయిన చంద్రబాబు.. ఐటీ, ఫార్మా రంగాల్లో తాము సహకారం అందిస్తామని, పారిశ్రామిక, మౌలిక సదుపాయాల కల్పనా రంగాల్లో మాట్లాడుతూ పర్యాటన రంగంలో తాము ఏపీకి సహకరిస్తామన్నారు. ఈ పర్యటనలో మంత్రులు యనమల రామకృష్ణుడు, పి నారాయణ, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ పరకాల ప్రభాకర్, ఈడీబీ సీఈవో జె. కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పశు సంవర్థక శాఖలో మరో 495 ఉద్యోగాలు

**హైదరాబాద్ :** పశుసంవర్థకలో 495 కొత్త ఉద్యోగాలకు, 194 ప్రస్తుత పోస్టుల స్థాయిపెంపు (అప్ గ్రెడేషన్)కు అనుమతిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ శాఖలో మిగులుగా ఉన్న 96 పోస్టులను స్వాధీనం చేసుకొని వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి, పునర్వవస్థీకరించాలని పశు సంవర్థక శాఖ చేసిన, విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖ సైతం ఆర్థిక పరమైన అనుమతి ఇచ్చింది. 2022కు రూ.లక్ష కోట్ల విలువైన పాలు, మాంసం, గుడ్ల ఉత్పత్తి సాధించాలన్న లక్ష్యంలో భాగంగా సర్కారు ఈ మార్పులు చేసింది. కొత్త పోస్టుల్లో 430 పశు సంవర్థక విభాగం, 65 జిల్లా లైవ్ స్టాక్ ప్రొడక్షన్ యూనిట్ కార్యాలయాలకు కేటాయించారు. వీటిల్లో 330 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లు (క్లాస్-ఏ), 33 అసిస్టెంట్ డైరెక్టర్లు,39 అసిస్టెంట్ డైరెక్టరు (లైవ్‌స్టాక్), 26 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (లైవ్‌స్టాక్) తదిరత పోస్టులున్నాయి. 125 మంది వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్లను అసిస్టెంట్ డైరెక్టరుగా, నలుగురు డిప్యూటీ డైరెక్టర్లను జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతి కల్పిస్తారు. పశుసంవర్థక విభాగంలో మిగులుగా ఉన్న 96పోస్టులను ప్రభుత్వానికి తిరిగి స్వాధీనం చేస్తారు.

## 18 నుంచి వర్షాకాల సమావేశాలు

### ఎజెండాలో అగ్రస్థానంలో జీఎస్టీ బిల్లు

**న్యూఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై 18 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పార్లమెంటు వ్యవహారాల కమిటీ తేదీలను ఖరారు. చేసింది. జూలై 18 నుంచి ఆగస్టు 12 వరకు పార్లమెంటు సమావేశాలు జరగనున్నట్లు పార్లమెంటు వ్యవహారాల మంత్రి వెంకయ్య నాయుడు ప్రకటించారు. ఇప్పటివరకు 20 రోజుల పాటు పార్లమెంటు సమావేశాలు జరపాలని నిర్ణయించామని.. అవసరాన్ని బట్టి రెండు మూడు రోజులు కుదించడం గాని, పెంచడం గాని చేస్తామన్నారు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాలకు సంబంధించిన కేబినెట్ కమిటీ భేటీలో నిర్ణయం తీసుకున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆర్థిక శాఖ అరుణ్ జైట్లీ, విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి సుష్మా స్వరాజ్ తదితరులు హాజరైన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగినట్లు వెంకయ్యనాయుడు తెలిపారు. అణు సరఫరా దేశాల బృందం (ఎన్ఎస్‌జీ)లో సభ్యత్వం, ప్రధాని మోదీ విదేశీ పర్యటనలు తదితరాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తితే తాను వాటికి సమాధానం చెబుతానని సుష్మా స్వరాజ్ ముందుకొచ్చారని వెంకయ్య నాయుడు చెప్పారు. ఈ సమావేశాల్లో ప్రతిష్ఠాత్మకమైన గూడ్స్ అండ్ సర్వీస్ ట్యాక్స్ (జీఎస్టీ) బిల్లు పాసవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంటులో ఈ బిల్లు ఆమోదం పొందితే భారత్ ఆర్థికంగా మరింత వృద్ధి చెందుతుందన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అన్ని రాజకీయ పార్టీలు ఈ బిల్లు ఆమోదానికి సహకరించాలన్నారు. రాజ్యసభలో 45 బిల్లులు, లోక్‌సభలో 11 బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. బినామీ లావాదేవీల నిరోధక సవరణ బిల్లు, వినియోగదారుల సంరక్షణ బిల్లులతో సహా మెజారిటీ బిల్లులకు ఈసారి మోక్షం లభిస్తుందన్నారు.

## కౌలు రైతులకు రుణాలు

**రాజధాని ప్రతినిధి - అమరావతి :** కౌలు రైతులకు రుణాలు ఇపించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వ్యవసాయశాఖ డైరెక్టర్ ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. గుంటూరులోని వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 18 నుంచి 20 లక్షల మంది కౌలు రైతులు ఉన్నారని. గత ఏడాది 94 వేల మందికి రూ.243 కోట్ల రుణాలు మాత్రమే ఇచ్చినట్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. రుణ మాఫీకి రూ. 2,346 కోట్లు విడుదల : వ్యవసాయ రుణ ఉపశమన పథకానికి రూ.2,346.56 కోట్లు విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రుణమాఫీ పథకం కింద వివిధ బ్యాంకులకు ఈ మొత్తాన్ని సర్దుబాటు చేస్తారు. త్వరలో రుణ దరఖాస్తులు : వివిధ కార్పొరేషన్‌ల కింద రుణాలు ఇచ్చే కార్యక్రమాన్ని జులై నుంచి ప్రారంభించేందుకు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్‌బీసీ) ఆమోదముద్ర వేసింది. కమిటీ సమావేశం చంద్రబాబు అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కాగా, బ్యాంకురుణం ఇచ్చిన తరువాతనే సబ్సిడీని రిలీజ్ చేయాలని ప్రభుత్వ నిర్ణయంపై అసంతృప్తి వ్యక్తమవుతోంది. దీనిని 'బ్యాంకెండ్ సబ్సిడీగా' పిలుస్తున్నారు.

## '11నుంచి గ్రామీణ యువకులకు ఉచిత శిక్షణ'

**హైదరాబాద్:** గ్రామీణ నిరుద్యోగ యువకులకు వచ్చే నెల 11 నుంచి 45 రోజుల పాటు ఉచిత ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ బ్యాంకర్ల గ్రామీణ, జౌత్సాహికుల అభివృద్ధి సంస్థ (ఏపీ బైరెడ్) పేర్కొంది. హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ క్యాంపస్‌లో నిర్వహించే శిక్షణ కార్యక్రమాలకు 18-30 మధ్య వయసున్న ఆసక్తిగల గ్రామీణ నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆ సంస్థ డైరెక్టర్ మేకా కృష్ణారావు ఓ ప్రకటనలో కోరారు. మొబైల్ సర్వీసింగ్ శిక్షణకు టెన్త్ ఉత్తీర్ణత, యం.యస్.ఆఫీస్, అడ్వాన్స్‌డ్ పీసీ హార్డ్‌వేర్ శిక్షణకు ఇంటర్ ఇత్తీర్ణత (ఆపైన), డొమెస్టిక్ ఎలక్ట్రీషియన్, అగ్రికల్చర్ పంప్‌సెట్ రిపెయిర్ శిక్షణకు టెన్త్ ఫెయిల్ (ఆ పైన) విద్యార్హతలు ఉండాలని తెలిపారు. శిక్షణ కాలంలో వసతి, భోజనం పూర్తిగా ఉచితమని వెల్లడించారు. ఆసక్తి గల అభ్యర్థులు సంస్థ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని లేదా సంస్థ ఫోన్ నంబర్లు 040-60026350/60026351లో సంప్రదించవచ్చని సూచించారు.

# ఉద్యోగావకాశాలు

**గుంటూరు జిల్లా ఉద్యానవన శాఖ.. ఒప్పంద ప్రాతిపదికన మల్టీపర్పస్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ హార్టికల్చర్ (ఎంపీఈఓ) ఖాళీల భర్తికి దరఖాస్తులు కోరుతోంది.**

- **మొత్తం ఖాళీల సంఖ్య :** 57
- **అర్హత :** బీఎస్సీ (హార్టికల్చర్/ అగ్రికల్చర్/ హార్టికల్చర్ పాలిటెక్నిక్ డిప్లమో ఉత్తీర్ణులై ఉండాలి. లేదా బీఎస్సీ/ ఎమ్మెస్సీలో ఆపషనల్‌గా లేదా బీఎస్సీ (బీజెడ్‌సీ) చదివి ఉండాలి.
- **వయసు :** 2015 జులై ఒకటోతేదీ నాటికి 40 సంవత్సరాలు మించకూడదు.
- **ఎంపిక :** మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా.
- **దరఖాస్తు :** వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చు
- **దరఖాస్తుల స్వీకరణకు చివరితేదీ :** జులై 2
- **వెబ్‌సైట్ :** www. guntur.nic.in

**అర్హత పరీక్ష :** ఏపీ సెట్ – 2016 విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ.. 'ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ (ఏపీ సెట్) – 2016' ప్రకటన విడుదల చేసింది. దీనిద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని డిగ్రీ కళాశాలల్లో లెక్చరర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు అర్హత లభిస్తుంది.

- **సబ్జెక్టులు :** ఆర్కియాలజీ, కామర్స్, ఎకనామిక్స్, లైఫ్ సైన్సెస్, లింగ్విస్టిక్స్, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, సోషియాలజీ, తెలుగు, ఉర్దూ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్, జియాలజీ, లీ, హిస్టరీ మొదలగునవి.
- **అర్హత :** సంబంధిత విభాగంలో కనీసం 55 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ :** జూన్ 30 – జులై 25
- **వెబ్‌సైట్ :** http://apset.net.in
- **ప్రవేశాలు :** అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో డిగ్రీ కోర్సులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2016 -17 విద్యాసంవత్సరానికి బీఏ/ బీకాం/ బీఎస్సీ ప్రోగ్రాముల్లో ప్రవేశాలకు అర్హత పరీక్ష ప్రకటన విడుదల చేసింది. (అభ్యర్థుల వినతి మేరకు దీనిని రెండోసారి నిర్వహిస్తున్నారు)
- **అర్హత :** ఇంటర్/ అందుకు సమాన అర్హత లేని అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి.
- **వయసు :** 18 సంవత్సరాలు నిండి ఉండాలి.
- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరితేదీ :** జులై 28
- **పరీక్ష తేదీ :** ఆగస్టు 7
- **వెబ్‌సైట్ :** www. braou.ac.in

**ఐఓసీఎల్‌లో కార్పొరేట్ కమ్యూనికేషన్ ఆఫీసర్స్ పోస్టులు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) వివిధ విభాగాల్లో కార్పొరేషన్ కమ్యూనికేషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తికి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.**

- **ఖాళీలు :** 17
- **అర్హత :** జర్నలిజం/ మాస్ కమ్యూకేషన్/ పబ్లిక్ రిలేషన్స్/ విటికి సమానమైన కోర్సులో పీజీ డిప్లమో లేదా మాస్టర్స్ డిగ్రీ ఉండాలి. సంబంధిత విభాగంలో యూజీసీ నెట్ – 2016లో అర్హత సాధించాలి.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జులై 10.
- **వెబ్‌సైట్ :** www. ioci.com

**ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీలు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్).. చెన్నై యూనిట్ కోసం దిగువన పేర్కొన్న ఖాళీలను భర్తీ చేయనుంది.**

- **ఇంజినీరింగ్ అసిస్టెంట్ ట్రెయినీలు :** 16 (ఈసీఈ- 8, మెకానికల్ -8), అర్హత : ఎలక్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్/ మెకానికల్ ఇంజనీరింగ్‌లో మూడు సంవత్సరాల డిప్లమో కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. వయసు 28 సంవత్సరాల
- **హవిల్దార్ (సెక్యూరిటీ) :** 2
- **అర్హత :** పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు రక్షణ దళాల్లో 15 సంవత్సరాలు పనిచేసిన అనుభవం అవసరం. వయసు 45 సంవత్సరాలకు మించకూడదు.
- **జూనియర్ లేడీ సెర్చర్ :** 2
- **అర్హత :** పదో తరగతి ఉత్తీర్ణతతోపాటు రక్షణ/ పారామిలటరీ దళాల్లో కానీసం మూడుసంవత్సరాలు పనీచేసి ఉండాలి.
- **దరఖాస్తు విధానం :** వెబ్‌సైట్ ఇచ్చిన నమూనాలో పంపాలి.
- **దరఖాస్తుకు చివరితేదీ :** జులై 12, 2016
- **వెబ్‌సైట్ :** www. bel.india.com

**సిడ్బీలో అసిస్టెంట్ మేనేజర్లు స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సిడ్బీ) స్పెషలిస్ట్ ఆఫీసర్, కన్సలెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.**

- అసిస్టెంట్ మేనేజర్ -2 (సెక్యూరిటీ)
- ప్రైవేట్ సెక్రటరీ -3 (సెక్రటేరియల్)
- మేనేజర్ – 2 (ఎలక్ట్రికల్ ఇంజనీర్, ఎకానమిస్ట్)
- **కన్సల్టెంట్ - 1 ఆన్‌లైన్‌లో - చివరీతేదీ :** జులై 5, 2016
- **వెబ్‌సైట్ :** www.sidbi.in

# షబె ఖద్ర్ (ఘనమైన రాత్రి)

**(రంజాన్ సందర్భంగా)**

**(గతవారం తరువాయి)**

**28.1 షబెఖద్ర్ లేక లైలతుల్ ఖద్ర్**

సంవత్సరము మొత్తంలో శుభప్రదమయినది రమజాన్‌నెల. రమజాన్ నెలలో అత్యంత విలువైనది మరియు పుణ్యప్రదమయిన రాత్రి షబె ఖద్ర్. ఆ రాత్రిని అన్వేషించి, దానిని పొంది, పశ్చాత్తాప భావముతో అల్లాహ్‌ను ఆరాధించిన వ్యక్తి యొక్క అపరాధములన్నియు క్షమించబడతాయి.

ఎవ్వరైతే (నిష్కల్మషమైన) విశ్వాసముతో మరియు పుణ్యఫలాపేక్షతో షబె ఖద్ర్ (ఘనమైన రాత్రి) నందు అల్లాహ్ ఆరాధనలో గడిపాడో అతని వల్ల జరిగిన పాపాలు, జరుగబోయే పాపాలు క్షమించబడతాయి **(బుఖారి, అబూదావూద్)**

పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హదీసుల మూలముగా షబె ఖద్ర్ యొక్క ఘనత స్పష్టమవుచున్నది. ఇది వేయి నెలల కన్నా శ్రేష్ఠమైనది. అనగా వెయ్యి నెలలు ఆరాధించిన కలుగు పుణ్యఫలము కన్నా అత్యధిక పుణ్య ఫలము షబె ఖద్ర్‌లో ఆరాధించుట వలన కలుగును. **(బయానుల్‌ఖుర్‌ఆన్)**

"షబె ఖద్ర్‌లో అల్లాహ్ దూత జిబ్రాఈల్ అలైహిస్సలామ్ అల్లాహ్ దూతల సమూహముతో భూమిపై దిగును. నిల్చొని లేదా కూర్చొని అల్లాహ్ నామస్మరణలో నిమగ్నులైయున్న ప్రతి అల్లాహ్ దాసుని కొరకు కారుణ్యం, మన్నింపుల దుఆ చేస్తారు మరియు దాసులు దుఆ చేస్తున్నప్పుడుఆమీన్ పలుకుతారని" మన ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. **(బైహఖీ వ బయానుల్‌ఖుర్‌ఆన్)**

అల్లాహ్ దూతలు షబె ఖద్ర్ యొక్క రాత్రి యందు ప్రతి ముస్లిం ఇంటి యందు ప్రవేశించి దుఆ చేయుదురు. ఆ ముస్లింల సమస్త పాపములు క్షమించబడతాయి. కాని నాలుగు గృహాలలో అల్లాహ్ దూతలు ప్రవేశించరు. అవి : 01. కుక్క ఉన్న ఇల్లు, 02. పంది ఉన్న ఇల్లు. 03. సారాయి లేక సారా త్రాగినవారు ఉన్న ఇల్లు. 04. వ్యభిచారులు ఉన్న ఇల్లు. వీరు కాక మిగిలిన అందరి కొరకు ఉదయము వరకు దుఆ చేయుదురు. ఉదయమవుతున్నప్పుడు అల్లాహ్ దూతలు జిబ్రాఈల్ అలైహిస్సలామ్‌తో "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారి అనుచర సమూహము విషయముగా అల్లాహు తఆలా ఏమి నిర్ణయించిరని" ప్రశ్నింతురు. దానికి సమాధానముగా జిబ్రాఈల్ "నలుగురు దురదృష్టవంతులు తప్ప ముస్లిములందరి పాపములు క్షమించబడినవి. ఆనలుగురు ఎవరనగా 01. సారాయి త్రాగువాడు. 02. తల్లిదండ్రులకు అవిధేయుడు. 03. బంధువులతో చెడుగా ప్రవర్తించువాడు. 04. కపటము, ద్వేషము ఉంచువాడు" అని పలికిరి.

పవిత్రమైన రమజాన్ నెలలోని చివరి పది రోజులలోని బేసి సంఖ్య రాత్రులలో ఒక రాత్రి షబె ఖద్ర్ ఉండవచ్చును. అనగా 21, 23, 25, 27, 29 - తేదీలకు ముందు వచ్చే రాత్రి యంతయు బాగుగా ఆరాధించవలెను. వాటిలో ఏదో ఒక రాత్రి షబె ఖద్ర్ కావచ్చును.

28.2 షబె ఖద్ర్‌లో చేయు దుఆ

షబె ఖద్ర్ రాత్రి యందు దాసుడు తాను కోరిన దుఆ చేయవచ్చును. కానీ హదీసులో ఒక ప్రత్యేకమైన దుఆ ప్రస్తావించబడియున్నది. ఆ దుఆ చేయుట ఎంతో మంచిది.

అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ ఆఫ్వఫత్‌ఫు అన్నీ.

**(ఓ అల్లాహ్! నిస్సందేహముగా నీవు అధికముగా క్షమించేవాడిని. క్షమించుటకు నీవు మిక్కిలి ఇష్టపడువాడవు. కను నన్ను క్షమించుము)**

29. ఫిత్రా దానము (సద్‌ఖ యె ఫిత్ర్)

ఉపవాసము ఆచరించేవారి వలన జరిగిన పనికి మాలిన పనుల నుండి, నీతి బాహ్యమైన విషయాల నుండి వారిని పరిశుద్ధము చేయడానికి, పేదవారికి ఆహార పానీయాలు సమకూరడానికి ఫిత్రా దానము (ముస్లింలపై) విధి అయి యున్నది.

"ఉపవాసి వలన జరిగే అవాంఛనీయ విషయాలను ప్రక్షాళనము చేయడానికి, సమాజములోని నిరుపేదల్ని, అభాగ్యజీవుల్ని, ఆదుకోవడానికి ఫిత్రా దానము విధి చేయబడినది" (అబూదావూద్) రమజాన్ ఉపవాసాలు ఆచరించుటలో జరిగిన పొరబాట్లకు, లోపాలకు పరిహారముగా ఉపవాసాలు ముగిసించిన సందర్భముగా పేదలకు ఇవ్వవలసిన దానము ఇది. దీని వలన పేదలు కూడా సంతోషముగా పండుగ జరుపుకొనుటకు వీలు కలుగును.

"ఈద్ నమాజ్‌కు పూర్వమే ఫిత్రా దానము చెల్లిస్తే అది స్వీకృత దానము అవుతుంది. ఈద్ నమాజ్ ముగిసిన తరువాత ఫిత్రా చెల్లించిన అది సాధారణ దానముల వలె ఒకదానము అవుతుంది" అని అల్లాహ్ ప్రవక్త అయిన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లమ్ గారు తెలిపిరి. **(అబూదావూద్)**

సదఖయె ఫిత్రా ఆదేశము

ప్రతి ముస్లిమ్ పెద్దవాడయిననూ, పిన్నవాడయిననూ, స్త్రీ అయిననూ, పురుషుడయిననూ, తనపై జకాత్ తప్పనిసరి (వాజిబ్) అయినను, జకాత్ వాజిబ్ కాకపోయిననూ జకాత్ తప్పనిసరి (వాజిబ్) అగు విలువగల వస్తు సామాగ్రి అవసరానికి మించి యున్న యెడల, ఆ వస్తు సామాగ్రి వ్యాపార సంబంధమైనను, వ్యాపార సంబంధము కాకపోయినను, ఆ వస్తు సామాగ్రిపై సంవత్సరము గడిచినను, సంవత్సరము గడవకపోయినను, రమజాన్ పండుగ రోజు ఫిత్రా దానము చేయుట వాజిబ్ అయి యున్నది. దీనిని షరీఅత్‌లో (ధార్మిక పరిభాషలో) "సదఖయె ఫిత్ర్" అంటారు. **(బిహిష్తీ-జేవర్)**

సదఖాయె ఫిత్రా చెల్లించే సమయము

ఈదుల్ ఫిత్రా (రమజాన్ పండుగ) రోజు ఉషోదయము కాగానే ఫిత్రా దానము చేయుట వాజిబ్ అవుతుంది. "ఈద్‌గాహ్‌కు బయలుదేరే ముందే ఫిత్రా దానము ఇవ్వాలి" (బుఖారీ, ముస్లిమ్) పురుషులు ఈద్ నమాజ్‌కు ఈద్‌గాహ్‌కు వెళ్ళక పూర్వమే ఫిత్రా దానము చేయుట శ్రేష్ఠము. ఒకవేళ అట్లు ఇవ్వనిచో ఈద్ నమాజ్ తరువాత అయినా ఇవ్వవలెను. ఎవరైన పండుగ రోజు ఫిత్రా దానము చేయనిచో, అది క్షమించబడదు. ఏదో ఒక రోజు దానిని తప్పనిసరిగా చెల్లించవలెను.

**సదఖాయె ఫిత్రా పరిమాణము**

సదఖయె ఫిత్ర్ పరిమాణము 1 కిలో 574 గ్రాములు 640 మిల్లీగ్రాముల ఆహార ధాన్యము. ఆహార ధాన్యమైనను దానము చేవయచ్చును లేక దాని వెలకట్టి, నగదు రూపములో పేదలకు ఇవ్వవచ్చును.

**సదఖయె ఫిత్రా దానము చెల్లించు ఆదేశాలు**

స్థితిపరుడైన ప్రతి ముస్లిమ్ సదఖయె ఫిత్ర్ కేవలము తన తరఫునే కాక యుక్త వయస్సుకు చేరని తన పిల్లల తరఫున కూడా చెల్లించుట వాజిబ్ అయి యున్నది. అనగా యుక్త వయస్సుకు చేరిన పిల్లల తరఫున గాని, తల్లిదండ్రుల తరఫున గాని, తన భార్య తరఫున గాని, భార్య భర్త తరఫున గాని చెల్లించుట వాజిబ్ కాదు. **(బిహిష్తీజేవర్, 3/34)**


పిల్లలు సదఖయె ఫిత్ర్ వాజిబ్ అగుటకు కావలసిన సంపద కలిగిన వారైతే, వారి సంపద నుండి సదఖయె ఫిత్ర్ చెల్లించాలి. ఒక వేళ పిల్లలు పండుగ రోజు ఉషోదయము తరువాత పుట్టి యుండినచో, వారిపై సదఖయె ఫిత్ర్ వాజిబ్ కాదు. **(బిహిష్తీజేవర్, 3/34)**

ఎవరైన ఏదో కారణముతో రమజాన్ నెలలో ఉప వాసములు ఆచరించక పోయినను, సదఖయె ఫిత్ర్ చెల్లించుట వాజిబ్ అయి వున్నది. రమజాన్ ఉపవాసములు ఆచరించినను, ఆచరించకపోయినను, సదఖయె ఫిత్ర్ చెలిల్లంచుట వాజిబ్ అయి వున్నది, వీరిలో ఎటువంటి తేడా లేదు. **(బిహిష్తీజేవర్, 3/34)**

ఒకరి సద్‌ఖాయె ఫిత్ర్ మొత్తము ఒకే పేదవానికి ఇవ్వవచ్చును లేదా కొద్ది కొద్దిగా చేసి అనేక పేదలకు ఇవ్వవచ్చును. అనేకు సద్‌ఖాయె ఫిత్ర్ ఒకే పేదవానికి కూడ ఇవ్వవచ్చును. అన్ని విధాలు కూడా సమ్మతమే. కాని ఒక పేదవానికి కనీసము ఒకరోజు భత్యమునకు సరిపడునంతైనా ఇచ్చుట ఉత్తమము. ఎవరైతే జకాత్ తీసుకొనుటకు హక్కుదారులో, వారే సదఖాయె ఫిత్ర్‌కు కూడా హక్కుదారులు. **(బిహిష్తీజేవర్, 3/34)**

**గమనిక**

జకాత్ అయినా ఫిత్రా అయినా కేవలం దైవ ప్రసన్నత కొరకే చెల్లించు చున్నామన్న సంకల్పశుద్ధి ఎంతో అవసరము. స్వార్థం, పేరు ప్రతిష్టలు మొదలైన ఎలాంటి ప్రాపంచిక భావనలు ఉండకూడదు. సదఖా ఇస్తూ మనం ఏదో ఉపకారం చేస్తున్నామని భావించడం గాని, లేదా సదఖా స్వీకరిస్తున్న వారి నుంచి ప్రశంసల్ని, కృతజ్ఞతలను ఆశించడము గాని లేదా మరేదైన ప్రవర్తన మూలముగా వారి మనస్సును నొప్పించడము గాని జరిగితే మన దానధర్మాలకు అర్థమే ఉండదు. కావున పై వాటికి భిన్నంగా పేదల హక్కును పేదలకు అందజేస్తున్నామని భావించాలి. తనపై ఉన్న ఒక బాధ్యతా భారాన్ని దించుకుంటున్నానని, దానికి ఆ పేదవాడు మనకు సహాయపడ్డాడని అనుకోవాలి.



**30. పండుగలు**

ఇస్లామ్ నందు రెండే రెండు పండుగలు కలవు. అవి : 01. ఈదుల్ ఫిత్ర్, అనగా రామజాన్ పండుగ, 02. ఈదుల్ అజ్‌హా అనగా బక్రీద్ పండుగ. సంవత్స రములో ఈ రెండు రోజులు ఆనందో త్సాహాలతో గడపటానికి నిర్ణయింఎ బడియున్నాయి. హనఫీ ధర్మశాస్త్రము ననుసరించి ఇవి ముస్లిములకు వాజిబ్ అయి యున్నవి.

**30.1 ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ)**

పవిత్రమైన రమజాన్ నెల ముగిసిన తరువాత షవ్వాల్ నెల మొదటి తారీఖున ఈదుల్ ఫిత్ర్ పండుగ జరుపుకొందురు. రమజాన్ శుభమాసంలో దైవం నిర్ణయించిన ఆరాధనలు, ఉపవాస వ్రతాలు, తరావీహ్ నమాజ్‌లు, ఖుర్‌ఆన్ పారాయణం, దానధర్మాలు మొదలగు సత్కార్యాలను అల్లాహ్ అనుగ్రహంతో సక్రమంగా నెరవేర్చగలిగినందుకు, ముస్లిమ్‌లు అల్లాహ్ పట్ల కృతజ్ఞతా భావంతో "ఈదుల్ ఫిత్ర్" జరుపుకుంటారు.

పండుగ రోజున గుస్ల్ (తలస్నానము) చేయడం, సుగంధ ద్రవ్యాలు పూసుకోవడం, ఉన్నవాటిలో మంచి దుస్తులు ధరించడం, షరీఅత్ చూపిన పరిధులలో రుచికరమైన ఆహార పదార్థములు భుజించడం, శుభాకాంక్షలు తెలుపుకోవడం మన సాంప్రదాయము.

**30.2. ఈదుల్ అజ్‌హా (బక్రీద్)**

"జిల్‌హిజ్జా" నెల 10వ తారీఖున బక్రీదు (బఖర్ ఈద్)ను జరుపుకుందురు. హజ్రత్ ఇబ్రహీం అలైహిస్సలామ్ తన ముద్దుల కుమారుడు హజ్రత్ ఇస్మాఈల్ అలైహిస్సలామ్‌ను, బలివ్వడానికి సంసిద్ధులవడం, హజ్రత్ ఇస్మాఈల్ అలైహిస్సలామ్ అల్లాహ్ యొక్క అభీష్టానికి అనుగుణంగా తన ప్రాణ త్యాగానికి సంసిద్ధులు కావడం - ఈ అపూర్వ త్యాగాలను గుర్తుకు తెచ్చే సంస్మరణ దినం. ఈ సంస్మరణ దినాన్ని పాటించడం ద్వారా తమవద్దనున్న ధన ప్రాణాలను సైతం దేవుని ఆజ్ఞ అయితే ఆయన మార్గంలో త్యాగం చేయడానికి సంసిద్ధంగా ఉన్నామని మాటలతోను, చేతలతోను ప్రకటించుటయే దీని ధ్యేయము.

**30.3. పండుగ రాత్రుల యొక్క విశిష్టత**

"ఎవరైతే పుణ్యసముపార్జన సంకల్పముతో రెండు పండుగల రాత్రులందు మేల్కొని అల్లాహ్‌ను ఆరాధించుట యందు నిమగ్నులై యుంటారో, అందరి మనస్సు నశించురోజున, అతనియొక్క మనస్సు నశించదు'వ అని మన ప్రవక్త హజ్రత్ మహమ్మద్ సల్లల్లాహు అలైహి వ సల్లామ్ గారు తెలిపిరి. అనగా అందరు భయంకరమైన ప్రళయ దినాన మిక్కిలి క్లిష్ట పరిస్థితులలో యున్నను, ఇతనికి ఎటువంటి చీకు చింత యుండదని అర్థము.

**(బిహిష్తీ జేవర్. హి. తీన్ స. 76)**

**ముఖ్య గమనిక**

పండుగ రోజు రాత్రి అనగా పండుగకు పూర్వపు రాత్రి అని అర్థము. ముందు రాత్రి వచ్చిన తరువాత పండుగ (పగలు) వచ్చును.

**30.4. పండుగ సున్నీత్‌లు (సాంప్రదాయాలు)**

01. మిక్కిలి ముందుగా (పెందలకాడ) నిద్ర మేల్కొనుట.
02. మిస్వాక్ చేయుట. (పళ్ళు తోముపుల్లతో పళ్ళు తోముట)
03. గుస్ల్ (తలస్నానము) చేయుట.
04. తన దగ్గర ఉన్నవాటిలో మంచి దుస్తులను ధరించుట.
05. సుగంధ ద్రవ్యాలను పూసుకొనుట.
06. ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజు ఖర్జూరపు పండు లేక ఏదైనా తీపి పదార్థము తిని నమాజ్‌కు వెళ్ళుట.
07. ఈదుల్ అజ్‌హా (బక్రీద్) నమాజ్ తరువాత తాను ఇచ్చిన ఖుర్‌బానీ మాంసమును భుజించుట (దీనియాత్ 4 బిజి)
08. ఈద్‌గాహ్‌కు తొందరగా వెళ్ళుట.
09. ఈద్‌గాహ్‌కు పండుగ నమాజ్ కొరకు కాలినడకన వెళ్ళుట.
10. నమాజ్ కొరకు ఈద్‌గాహ్‌కు వెళ్ళేటప్పుడు ఒక మార్గాన, వచ్చేటప్పుడు ఇంకొక మార్గాన వచ్చుట.
11. ఈద్‌గాహ్ వెళ్ళేటప్పుడు బిగ్గరగా తక్బీరు పలుకుట.
12. అత్యధికముగా దానధర్మాలు చేయుట.
13. ఈద్‌నమాజ్‌కు పూర్వము ఎటువంటి సఫిల్ నమాజ్‌లు చదవకుండుట.
14. తమ వాడ యందలి మసీదులో ఫజ్ర్ (ఉదయపు) నమాజ్ చదువుట.
15. ఖుర్బానీ చేయదలసినవారు జిల్‌హిజ్జ నెలవంక చూసినప్పటి నుండి ఖుర్బానీ చేయు వరకు వెంట్రుకలు తీయించకుండుట, గోళ్ళు కత్తిరించకుండుట ముస్తహబ్ (అభిలషణీయము) అయి యున్నది. **(హవాల తహ్‌తావీ స. 293)**

**30.5 పండుగ రోజుల తక్బీరు**

ఈద్‌గాహ్ వెళ్ళే సమయాన దారియందు మరియు ఈద్‌గాహ్‌లోను నమాజ్‌కు పూర్వము ఈ తక్బీర్ చదువుతూ యుండాలి.

1. అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్ లాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్, వలిల్లాహిల్ హమ్‌ద్.

(అల్లాహ్ అందరికన్నా గొప్ప వాడు. అల్లాహ్ అందరికన్నా గొప్ప వారు. అల్లాహ్ తప్ప వేరే ఎవ్వరూ ఆరాధన యోగ్యులు లేరు. మరియు అల్లాహ్ అందరికన్నా గొప్పవాడు. అల్లాహ్ అందరికన్నా గొప్ప వాడు. సమస్త స్తోత్రము అల్లాహ్‌కే చెందును)

30.6. పండుగ నమాజ్‌లు

ఈదుల్ ఫిత్ర్, మరియు ఈదుల్ అజ్‌హా - ఈ రెండు పర్వదినాలలో అల్లాహు తఆలాకు కృతజ్ఞతలు అర్పించు కోవడానికి రెండు రకాతుల నమాజ్ ఆచరించుట పురు షులపై వాజిబ్ (అనివార్యం)గా నిర్ణయించబడింది. ఈ రెండు నమాజ్‌లోఅల అజాన్ గానీ, ఇఖామత్ గానీ ఇవ్వబడవు. ఏ వ్యక్తిపై జుముఅ నమాజ్ (శుక్రవారపు నమాజ్) వాజిబ్ అవుతుందో, ఆ వ్యక్తిపై ఈద్ నమాజ్ కూడా వాజిబ్ అవుతుంది. ఏ ప్రదేశములో జుముఅ నమాజ్ ఆచరించుట తగునో, అటువంటి ప్రదేశాలలో ఈద్ నమాజ్ కూడ ఆచరించుటకు తగినదిగా భవించబడుతుంది. ఈ రెండు పండుగల నమాజ్ సమయం సూర్యుడు ఉదయించిన 20 నిమిషాల తరువాత జవాల్ (మట్టమధ్యాహ్నమున)కు పూర్వము. వరకు ఉంటుంది. (దీనియాత్ 1 యం. స. 101)

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజున ఖర్జూరపు పండు లేదా యేదైనా తీపి పదార్థము తిని నమాజ్‌కు వెళ్ళుట సున్నత్ (ప్రవక్త గారి సాంప్రదాయము). ఈదుల్ అజ్‌హా (బక్రీద్ పండుగ) రోజున నమాజ్ తరువాత, తాను ఖుర్బానీ ఇచ్చిన జంతువు యొక్క మాంసము తినుట సున్నత్ (సాంప్రదాయము) (దీనియాత్ 5 బిజి. స. 101)

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజున నమాజ్ కొరకు ఈద్గాహ్ లేక మసీదుకు వెళ్ళునప్పుడు "తక్బీర్" మెల్లగా పలుకుట. ఈదుల్ అజ్‌హా (బక్రీద్ పండుగ) రోజున నమాజ్‌కు వెళ్ళునప్పుడు "తక్బీర్" బిగ్గరగా పలుకుట సాంప్రదాయము.

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్) నమాజ్ ఆలస్యంగా చదువుట, ఈదుల్ ఆజ్‌హా (బక్రీదు పండుగ) నమాజ్ త్వరగా చదువుట మస్‌నూన్ (సాంప్రదాయము), స్థోమతగలవారు ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) రోజున "సదఖాయ్ ఫిత్ర్" (ఫిత్రా దానం) చేయుట, ఈదుల్ అజ్‌హా (బక్రీదు పండుగ) రోజున "ఖుర్బానీ" ఇచ్చుట వాజిబ్ అయి యున్నది. (బిహిష్తీ సమర్, హిస్స అవ్వల్, స. 131)

ఈద్ (పండుగ) నమాజ్ చదివే ప్రదేశాలలో ఈద్ నమాజ్‌కు పూర్వము గానీ తరువాత గానీ వేరే నమాజ్‌లు ఆచరించుట మక్రూ (అప్రీతికరము) ఈద్ (పండుగ) నమాజ్ తరువాత ఇంటికి వచ్చి నమాజ్ ఆచరించిన మక్రూ కాదు. కానీ ఈద్ (పండుగ) నమాజ్‌కు పూర్వం ఇంటిలో నమాజ్ ఆచరించుట కూడా మక్రూ అగును. స్త్రీలు, మరియు ఏదైనా కారణాల వల్ల ఈద్ నమాజ్ ఆచరించనివారు కూడా ఈద్ (పండుగ) నమాజ్‌కు పూర్వం ఏవైనా నఫిల్ నమాజ్‌లు ఆచరించుట కూడా మక్రూ అవుతుంది. (బిహిష్తీ, సమర్, హిస్స అవ్వల్, స. 131)

**30.7. ఈద్ (పండుగ) నమాజ్ ఆచరించే విధానము**

1. నియ్యత్ (సంకల్పము)

ఈదుల్ ఫిత్ర్ (రమజాన్ పండుగ) నమాజ్ కొరకు నియ్యత్ (సంకల్పము) "నేను ఈదుల్ ఫిత్ర్ యొక్క రెండు రకాతుల వాజిబ్ నమాజ్, ఆరు అదనపు తక్బీర్‌లతో, కాబా దిశకు అభిముఖుడనై, ఈ ఇమామ్ యొక్క నాయకత్వాన, అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుట కొరకు ఆచరించుచున్నాను".

ఈదుల్ అజ్‌హా (బక్రీద్ పండుగ) నమాజ్ కొరకు నియ్యత్ (సంకల్పము). "నేను ఈదుల్ ఆజ్‌హా యొక్క రెండు రకాతుల వాజిబ్ నమాజ్, ఆరు అదనపు తక్బీర్‌లతో, కాబా దిశకు అభిముఖుడనై, ఈ ఇమామ్ యొక్క నాయకత్వాన, అల్లాహు తఆలాను ప్రసన్నుని చేయుట కొరకు ఆచరించుచున్నాను".

2. మొదటి రకాత్

పై విధముగా సంకల్పము చేసుకొన్న తరువాత, 'అల్లాహు అక్బర్' అని పలుకుచు, రెండు చేతులు చెవుల వరకు పైకెత్తి నాభి క్రింద భాగములో కట్టుకోవాలి.

రెండు చేతులను నాభి క్రింది భాగములో కట్టుకొన్న తరువాత, సనా చదవాలి. పిమ్మట ఇమామ్ గారు 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి క్రిందికి దించెదరు. మరల రెండవసారి 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి క్రిందికి దించెదరు. మరల మూడవసారి 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి నాభి క్రింది భాగములో కట్టుకొనెదరు. ముఖ్తదీలు కూడ అలాగే చేయాలి. (ఇప్పుడు మూడు అదనపు తక్బీర్‌లు అయినవి. ప్రతి తక్బీర్ తరువాత 'సుబ్‌హానల్లాహ్' చదువ గలిగేంతటి వ్యవధి నివ్వాలి)

తరువాత మౌనంగా ఇమామ్ గారు చదివే సూరాల (ఖిరాఅత్)ను శ్రద్ధగా వినాలి. ఇమామ్ గారు "తఅవ్వుజ్" (అవూజు బిల్లాహి...) "తస్మియా" (బిస్మిల్లాహి...) చదివి "సూరయె ఫాతిహా" చదివిన తరువాత మరొక సూరచదివెదరు. తరువాత మామూలు నమాజ్‌లలో వలె రుకూ, సజ్దాలు పూర్తి చేసి, రెండవ రకాతు కొరకు లేచి నిలబడాలి. (దీనియాత్)

3. రెండవ రకాత్

రెండవ రకాత్ కొరకు లేచి నిలబడిన తరువాత, ఇమామ్ గారు "తస్మియా" (బిస్మిల్లాహి...) చదివి "సూరయె ఫాతిహా" చదివిన తరువాత మరొక సూర చదివెదరు. ముఖ్తదీలు ఖిరఅత్‌ను నిశ్శబ్దంగా శ్రద్ధగా వినాలి. పిమ్మట ఇమామ్ గారు 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి క్రిందికి దించెదరు.

మరల రెండవసారి 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి క్రిందికి దించెదరు. మరల మూడవ సారి 'అల్లాహు అక్బర్' అని పలుకుచూ రెండు చేతులను చెవుల వరకు పైకెత్తి క్రిందికి దించెదరు. ముఖ్తదీలు కూడా అలాగే చేయాలి. (ఇప్పుడు మూడు అదనపు తక్బీర్ లు పూర్తయినవి) మరల నాల్గవసారి 'అల్లాహు అక్బర్' అని పలుకుచు రుకూ లోకి వెళ్ళిపోవాలి. తరువాత మాములు నమాజ్‌లలోవలే సజ్దా మొదలగునవి పూర్తి చేసి సలాం చేసి నమాజ్‌ను పూర్తి చేయాలి.

తరువాత ఇమామ్ గారు "దుఆ" చేసి, రెండు ఖుత్బాలు చదివెదరు. ముఖ్తదీలు (అనుకరించువారు) శ్రద్ధాబక్తులతో వినాలి. ఇమామ్ గారు ఖుత్బాలో "తక్బీరె తష్‌రీఖ్" అధికముగా పఠించాలి. **(దీనియాత్ 1 యం. స. 102)**

**30.8 తక్బీరె తష్‌రీఖ్**

"అల్లాహు అక్బర్, అల్లాహు అక్బర్,
లాఇలాహ ఇల్లల్లాహు వల్లాహు అక్బర్,
అల్లాహు అక్బర్, వలిల్లాహిల్ హమ్‌ద్."

ఈ తక్బీరె తషరీఖ్ 5 రోజులు చదువవలెను. ఈదుల్ అజ్‌హా (బక్రీదు పండుగ)కు ఒకరోజు ముందు అనగా జిల్‌హిజ్జా 9వ తేదీ (యౌమె అర్ఫా/అర్ఫారోజు) ఫజ్ర్ నమాజ్ నుండి జిల్‌హిజ్జా 13వ తేదీ అసర్ నమాజ్ వరకు, ప్రతి ఫరజ్ నమాజ్ తరువాత ఒకసారి చదువుట నాజిబ్ అయి యున్నది.ప్రతి ఫరజ్ నమాజ్ తరువాత, సలామ్ పలికిన వెంటనే పురుషులు బిగ్గరగా చదవాలి. స్త్రీలు మెల్లగా చదవాలి. ఒకవేళ ఇమామ్ గారు మరచి పోయినను, ముఖ్తదీలు తప్పక చదవాలి. మస్‌బూఖ్ (ఆలస్యముగా జమాఅత్‌తో కలిసిన వ్యక్తి) తన తప్పిపోయిన నమాజ్ ఆచరించిన తరువాత కొద్ది బిగ్గరగా ఈ తక్బీరె తష్‌రీఖ్‌ను చదవాలి.

**(దీనియాత్ 1 యం.స. 102) మసాయిల్ (సిద్ధాంతాలు)**

01. ఈద్ నమాజ్ జమాత్‌తో కలసి ఆచరించవలయును నియ మమున్నది. కనుక జమాత్ లేకుండా ఈద్ నమాజ్ నెరవేరదు. ఒకవేళ ఎవరికైనా ఈద్‌నమాజ్ తప్పిపోయినచో, ఇక ఆ వ్యక్తి తప్పిపోయిన ఈద్ నమాజ్‌ను ఒంటరిగా ఆచరించడానికి వీలులేదు. కావున పెందలాడే ఈద్‌నమాజ్‌కు వెళ్ళే ప్రయత్నము చేయవలయును.

02. ఎవరైనా ఈద్ నమాజ్‌లో పాల్గొని, మధ్యలో ఏదైనా కారణముచే, ఈద్ నమాజ్ భంగమైన (చెడిపోయిన) వ్యక్తి కూడా ఈద్ నమాజ్ ఒంటరిగా ఆచరించడానికి గానీ, దాని ఖజా నమాజ్ ఆచరించడానికి గానీ వీల్లేదు. ఈద్ నమాజ్ ఖజా నెరవేర్చవలసిన బాధ్యత కూడా అతనిపై లేదు. ఒకవేళ నమాజ్ ఆచరించని కొంతమంది జమకూడి నమాజ్ ఆచరించుచున్నచో, వారితో కలిసి సామూహికముగా ఈద్ నమాజ్ ఆచరించవచ్చును.

**(బిహిష్తీ సమర్, హిస్స అవ్వల్ స. 132)**

03. ఈద్ నమాజ్ ఏ కారణముచేతనైన ఆచరించనిచో, నమాజ్ విడిచిపెట్టిన పాపము కలుగును. కాబట్టి అల్లాహ్‌తో పాప క్షమాపణ వేడుకోవలెను.

**గమనిక**


01. ఈద్ నమాజ్‌లోని మొదటి రకాత్‌లో "సూరయె అఅ్‌లా", రెండవ రకాత్‌లో "సూరయె గాషియా" చదువుట సాంప్రదాయము (సున్నత్) అయి యున్నది.

02. పండుగ నమాజ్‌లలో ఆరు అదనపు తక్బీర్‌లు పలుకుట వాజిబ్ (తప్పనిసరి)

03. నమాజ్ ఆచరించిన తరువాత ఇమామ్ రెండు ఖుత్బాలు పఠించుట వాజిబ్.

04. ముఖ్తదీలు ఖుత్బా వినుట వాజిబ్. అనగా ఖుత్బా చదువునప్పుడు నమాజ్ ఆచరించుట, మాట్లాడుట మొదలగునవన్నియు నిషిద్ధము **(బిహిష్తీ, నమాజ్, హిస్స అవ్వల్, స. 129)**

---



# జననేత...రాజన్న

**( జూలై 8న వై.యస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా )**

**యెడుగూరి సందింటి రాజశేఖరరెడ్డి (జూలై 8, 1949 - సెప్టెంబర్ 2, 2009న జన్మించారు) ఆంధ్రప్రదేశ్ 16వ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకుడుగా ప్రపంచ ఖ్యాతిగాంచారు.**

1978లో తొలిసారిగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి శాసనసభలో అడుగుపెట్టిన రాజశేఖరరెడ్డి మొత్తం ఆరు సార్లు పులివెందుల నుంచి ఎన్నిక కాగా, నాలుగు సార్లు కడప లోక్‌సభ నియోజక వర్గం నుంచి పార్లమెంటులో అడుగుపెట్టాడు. ఆయన పోటీచేసిన ప్రతి ఎన్నికలలోనూ విజయం సాధించారు. జనతాపార్టీ ప్రభంజనాన్ని తట్టుకొని విజయం సాధించిన తొలి ఎన్నికల్లో వెంటనే మంత్రిపదవి పొందాడు. ఆ తరువాత వెనువెంటనే ముగ్గురు ముఖ్యమంత్రులు మారినా.. ఆ మూడు మంత్రి మండళ్లలో స్థానం సంపాదించాడు. ఆ తరువాత చాలా కాలం పాటు ఎటువంటి ప్రభుత్వ పదవీ దక్కలేదు. 1989-94 మధ్య ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నించినా అవకాశం రాలేదు. 1999లో మళ్ళీ శాసన సభకు ఎన్నికై ప్రతిపక్షనేతగా ఉంటూ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు వ్యూహం రచించాడు. 2003లో మండువేసవిలో 1460 కిలోమీటర్లు సాగిన పాదయాత్ర మరియు ఉచిత విద్యుత్ ప్రచారం అతని విజయానికి బాటలు పరచింది.

2004 ఎన్నికలలో పులివెందుల నియోజకవర్గం నుంచి 40వేలకు పైగా మెజారిటీతో విజయం సాధించడమే కాకుండా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలు పొందడంతో ముఖ్యమంత్రి పీఠం వై.ఎస్. రాజశేఖరరెడ్డికే దక్కింది. ఆయన సెప్టెంబర్ 2, 2009న చిత్తూరు జిల్లాలో రచ్చబండ కార్యక్రమానికి హాజరవడానికి వెళ్తూ నల్లమల అడవులలో హెలికాప్టర్ ప్రమాదానికి గురై దుర్మరణం పాలయ్యాడు. వైఎస్ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన అవినీతిపై ఆయన మంత్రివర్గ సభ్యులే కాకుండా కేంద్రమంత్రులు, ప్రస్తుత మంత్రులు, ప్రధాన ప్రతిపక్ష నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని ఆయన ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే మైసూరారెడ్డి లెక్కలువేయగా అప్పటి మంత్రి పి.శంకర్రావు వ్యాఖ్యలను కోర్టు సుమోటాగా స్వీకరించి విచారణ చేపట్టింది. వైఎస్సార్ కాలంలో అవినీతి జరిగిందని సీబీఐ ప్రాథమిక విచారణలో వెల్లడించింది. "క్విడ్ ప్రో కో " రూపంలో జగన్‌కు చెందిన కంపెనీలలో పెట్టుబడులు వచ్చినట్లు సీబీఐ చార్జిషీటులో పేర్కొంది.

**రాజకీయ జీవితం :**

కళాశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి చూపిన రాజశేఖరరెడ్డి 1980-83 కాలంలో రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిపదవిని నిర్వహించాడు. కడప లోక్‌సభ నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎన్నికయ్యాడు. పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 6 సార్లు విజయం సాధించాడు. రాష్ట్ర శాసనసభ ప్రతిపక్షనేతగానూ, రెండు సార్లు రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగానూ పనిచేశాడు. 1980 నుంచి 1983 దాకా గ్రామీణాభివృద్ధి, వైద్యశాఖ, విద్యాశాఖ మొదలైన కీలకమైన మంత్రి పదవులను నిర్వహించాడు. తెలుగు దేశం నేత నారా చంద్రబాబు నాయుడు మొదటగా కాంగ్రెస్‌లో ఉన్నపుడు ఇరువురూ మంచి మిత్రులు. 1985 నుంచి 1998 వరకు పార్టీలో వై.ఎస్. నిత్య అసమ్మతివాదిగా పేరుపడ్డారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులందరితో ఆయన పోరాటం చేయాల్సి వచ్చింది. 1989-94 మధ్య కాలంలో ముఖ్యమంత్రి కావాలని ప్రయత్నించినా సాధ్యపడలేదు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి, కోట్ల విజయ భాస్కర్ రెడ్డి వంటి నేతలతో ఆయన రాజకీయ యుద్ధమే చేశారు. వారికి వ్యతిరేకంగా క్యాంపులు నడిపాడు. మర్రి చెన్నారెడ్డిని, నేదురు మల్లి జనార్ధన్‌రెడ్డిని పదవినుండి తొలగించడానికి ప్రధాన కారణమైన హైదరాబాదు నగరంలో జరిగిన అల్లర్లలో రాజశేఖర్ రెడ్డి వర్గపు పాత్ర ఉందన్న ఆరోపణలు వచ్చాయి. అదే తాను ముఖ్యమంత్రి అయ్యేనాటికి అలాంటి శిబిరాలు లేని పరిస్థితిని సృష్టించుకోగలిగాడు. రాజకీయాల్లో ముక్కు సూటితనానికి, నిర్మొహమాట ధోరణికి రాజశేఖరరెడ్డి ప్రసిద్ధుడు.

### ముఖ్యమంత్రిగా



2004 మేలో జరిగిన 12వ శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు సాధించడంతో అదివరకే పార్టీలో పేరు సంపాదించిన వై.ఎస్. రాజశేఖరరెడ్డి ముఖ్య మంత్రి పీఠాన్ని అధిష్టించాడు. పాదయాత్ర వలన జనాదరణ పొందడమే కాకుండా ఎన్నికల ప్రచారంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, పెండింగులో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తిచేయటం, జలయజ్ఞం లకు ప్రాధాన్యం ఇవ్వడంతో ముఖ్యమంత్రి పీఠం ఎక్కిన పిదప తొలి సంతకం ఉచిత విద్యుత్తు ఫైలు పైనే చేశాడు. 2009 ఏప్రెల్లో జరిగిన 13వ శాసనసభ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలలో విజయం సాధించడానికి కృషిచేసి వరుసగా రెండో పర్యాయం ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టాడు.

**పీసీసీ అధ్యక్షుడిగా :**

ఆంధ్ర ప్రదేశ్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి రెండు సార్లు పనిచేశాడు. తొలిసారి 1983 నుంచి 1985 వరకు మరియు రెండో పర్యాయం 1998 నుంచి 2000 వరకు ఆ పదవిలో ఉన్నాడు. 1999 నుంచి 2004 వరకు 11వ శాసనసభలో ప్రతిపక్షనేతగానూ వ్యవహరించాడు.

**పాదయాత్ర :**

2003 వేసవికాలంలో ప్రతిపక్షనేతగా ఉన్న సమయంలో పాదయాత్ర చేపట్టి 1,467 కిలోమీటర్లు పర్యటించాడు. పాదయాత్ర వలన వ్యక్తిగతంగా వైఎస్.కు మంచి జనాదరణ లభించడమే కాకుండా ఆ తదుపరి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి దోహదపడింది.

**మృత్యువాత:**

సెప్టెంబర్ 2, 2009న చిత్తూరు జిల్లా పర్యటనకు బయలుదేరగా ఉదయం 9.35 నిమిషాలకు హెలికాప్టరుతో సంబంధాలు తెగిపోయాయి. ముఖ్యమంత్రి ఆచూకీ కోసం గాలించగా 25 గంటల తరువాత ప్రమాదానికి గురైన హెలికాప్టర్ ఆనవాళ్ళు లభించాయి. వై.ఎస్.తో సహా మొత్తం ఐదుగురు హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. తమ అభిమాన నాయకుడి మరణాన్ని జీర్ణించుకోలేక రాష్ట్ర మంతా దాదాపు 67 మంది మరణించారు. ప్రమాదస్థలమైన రుద్రకొండ కర్నూలు-ప్రకాశం జిల్లా సరిహద్దులో ఆత్మకూరు - వెలుగోడు కు సమీపంలోని నల్లమల అడవుల్లో ఉంది.

### చిన్ననాటి సంగతులు




వై.యస్.రాజశేఖర్ రెడ్డి జూలై 8, 1949 న వైఎస్ఆర్ జిల్లా, జమ్మలమడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ మిషన్ ఆసుపత్రిలో జన్మించాడు. ఆయన తల్లిదండ్రులు జయమ్మ, రాజారెడ్డి. ఆయన తండ్రి బళ్ళారిలో కాంట్రాక్టరుగా పనిచేస్తుండటం వల్ల ఆయన పాఠశాల చదువంతా బళ్ళారిలోని సెయింట్ జాన్స్ పాఠశాలలో సాగింది. ఆ తర్వాత విజయవాడ లయోలా కళాశాలలో చేరాడు. 1972లో గుల్బర్గా విశ్వ విద్యాలయం నుంచి వైద్యవిద్యలో పట్టా పుచ్చు కున్నాడు. గుల్బర్గాలోని మహాదేవప్ప రాంపూరే వైద్య కళాశాలలో వైద్యవృత్తిని అభ్యసిస్తుండగానే కళాశాల విద్యార్థి సంఘానికి అధ్యక్షుడిగా వ్యవహ రించాడు. శ్రీ వెంకటేశ్వర వైద్యకళాశాల (యెస్.వి.ఆర్.ఆర్), తిరుపతి నుంచి హౌస్‌సర్జన్ పట్టా పొందాడు. విద్యార్థి దశ నుంచే రాజకీయాల వైపు ఆకర్షితుడైన రాజశేఖరరెడ్డి యెస్.వి.ఆర్.ఆర్ కళాశాలలో పనిచేస్తుండగానే అక్కడ హౌస్‌సర్జన్ సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యాడు. తరువాత కొద్దిరోజులపాటు జమ్మలమడుగులోని సి.ఎస్.ఐ. కాంప్‌బెల్ ఆసుపత్రిలో వైద్య అధికారిగా పనిచేశాడు. ఆ తరువాత 1973లో పులివెందులలో తండ్రి వై.ఎస్.రాజారెడ్డి పేరుతో కట్టించిన 70 పడకల ఆసుపత్రిలో వైద్యుడిగా పనిచేశాడు.

ప్రజల జీవన ప్రమాణాలు
ఇంకా మెరుగు పడాలి..
అందుకు అధికారులు
నిబద్ధత, పారదర్శకత,
కార్యదీక్షతో పనిచేయాలి


- వైఎస్ రాజశేఖర్‌రెడ్డి



# కృష్ణా పుష్కరాలకు 44 రోజులు







## కాకాని మల్లేశ్వరునికి ప్రీతి పాత్రాలు

(శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంపై ప్రత్యేక కథనం)

కృష్ణా పుష్కరాలకు వచ్చే యాత్రికులు తప్పనిసరిగా దర్శించుకోవాల్సిన దేవాలయాలు చాలానే ఉన్నాయి. అందులో ముఖ్యమైన వాటిలో పెదకాకానికి చెందిన శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానం ప్రముఖమైనది. ఈ వారం ఆ దేవస్థానం గురించి తెలుసుకుందా.. గుంటూరు పట్టణానికి అతి సమీపంలో ఉన్న పెదకాకానిలో వేంచేసి వున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం పురాణ, ఇతి హాసాలతో పాటు చారిత్రక చరిత్ర కూడా కలిగి భక్తుల పాలిటి కల్పతరువై వెలుగొందుతోంది. స్వామి వారికి ప్రభ బండ్లు కట్టి పాలపొంగళ్లు నివేదనలు ఇవ్వడం ఇక్కడ ప్రత్యేకత. అంతే కాకుండా ప్రతినిత్యం పిల్లల పుట్టువెంట్రుకలు తీయించడం , పోగులు కుట్టించడం, వివాహాలు, శివ క్షేత్రమైనప్పటికి శ్రీ సత్య నారాయణ స్వామి వారి వ్రతాలు , ఉపనయనాలతో నిత్య కళ్యాణం పచ్చతోరణంలా హర హర మహాదేవ శంభోశంకర అంటూ భక్తి భావాన్ని పెంపొందిస్తుంది. అన్నిటి కంటే గొప్ప విశేషం ఇక్కడ వాహన పూజలు విశేషంగా జరుగుతాయి.

**దేవాలయం చరిత్ర :**

ఈ దేవాలయంలో వేంచేసి వున్న శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారు శ్రీశైల క్షేత్రంలో వెలసి వున్న అష్టాదశ శక్తుల్లో ఒకరైన శ్రీ భ్రమరాంబదేవి ద్వాదశ జ్యోతిర్లింగంలోని శ్రీ మల్లికార్జునస్వామి వారి ప్రధా నాంశమైనందున ఈ దేవాలయం దర్శనం చేసుకున్న వారికి శ్రీ శైలక్షేత్ర దర్శనం చేసినందువల్ల కలిగే ప్రయోజనం సిద్ధిస్తుందని చెప్తారు. 1440 లో ఈ దేవాలయాన్ని శ్రీ కృష్ణదేవరాయులు సందర్శించి జీర్ణావస్థలో ఉన్న దేవాలయాన్ని జీర్ణోద్ధరణ కావించినట్లు దేవాలయంలోని శాసనాల్లో ఉంది. తిరిగి దేవాలయం జీర్ణావస్థకు చేరుకోవడంతో 1911 లో కాకాని వాస్తవ్యులు కొల్లిపర వెంకటరత్నం తిరిగి ఆలయ


**శ్లో॥ కాకాని నాథా కరుణా రస పూర్ణసింధో భక్తారి భంజన నిరంజన దేవబంధు దేవేంద్ర మౌళిమణి మండిత పాదయుగ్న శ్రీ మల్లికేశ్వర పరా త్పరవై నమస్తే.**

పున:ప్రతిష్ట చేశారు. ఆలయంలో శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరుడు, గణపతి, భద్రకాళి, వీరభద్రకళ్యాణ మూర్తులు, అంతరాలయంలో చిన్న నందీశ్వరుడు, ముఖ మండపంలో పెద్ద నందీశ్వరుడు, ధ్వజస్తంభం నిర్మితమై ఉన్నాయి. ఆలయ దక్షిణభాగంలో శివ తాండవమూర్తి, ఉత్తరభాగంలో మహిషాసురమర్థని, ద్వారానికి రెండువైపులా నందికేశుడు, మహాకాలుని విగ్రహాలున్నాయి. ఆలయ ఈశాన్య భాగంలో సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, దిక్పాల కుల విగ్రహాలు, రావి, వేప చెట్లు దర్శన మిస్తాయి. ఉత్తర ప్రకార మండ పంలో జ్యోతిర్లింగాల ఫలకం నిర్మితమై వుంది. ఆ యా తూర్పుదిశలో కొంచెం ఈశాన్యంగా స్వామి వారి కళ్యాణమండపం వుంది.

దేవాలయ తూర్పు భాగంలో భరద్వాజ మహాముని యజ్ఞం నిర్వహించి యజ్ఞ ఫలాలను బావిలో నిక్షిప్తం చేసిన యజ్ఞాల బావి ఉంది. ఈ బావిలోని జలాన్ని భక్తులు పొంగళ్లకు , పసిపిల్లలకు , బాలింతలకు , అస్వస్థులైన వారు సేవించడం వల్ల వారికి ఆరోగ్యం చేకూరుతుందని భక్తుల నమ్మకం.

– రాజధాని ప్రతినిధి, అమరావతి

## అందుబాటులో పుష్కర సమాచారం : కలెక్టర్ బాబు ఎ



**రాజధాని,ప్రతినిధి– విజయవాడ :** జిల్లాలో వివిధ పుష్కర ఘాట్లలలో జరుగుతున్న పనులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు విజయవాడలోని కలెక్టరు క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పుష్కర సెల్‌ను ఏర్పాటు చెయ్యడం జరిగిందని మంగళవారం ఒక ప్రకటనలో కలెక్టరు బాబు.ఎ తెలిపారు.జిల్లాలోని కృష్ణా పుష్కరాలు నిర్వహణపై ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందించే దిశగా ప్రత్యేక ఏర్పాట్లను టిట్వర్, ఫేస్ బుక్ ద్వారా వివరాలను అందించడం జరుగుతుందన్నారు. ఆయా టిట్వర్, ఫేస్ బుక్ ద్వారా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలు తెలుసుకునే అవకాశం కల్పిస్తున్నామని బాబు.ఎ తెలియజేశారు. పుష్కరాలకు వివిధ మార్గాల ద్వారా విరాళాలు చేయూత స్వచ్ఛంద సేవ కార్యక్రమాలకు ముందుకు వచ్చే వారు పుష్కర సెల్ ప్రతినిధులను సంప్రదించ వచ్చని కలెక్టరు పేర్కొన్నారు.

కలెక్టరు క్యాంపు కార్యాలయంలోని పుష్కర సెల్ ల్యాండ్ లైన్ నెంబర్లు 0866 – 2474700 మరియు 0866 – 2474701 లను 24గంటలు సంప్రదించ వచ్చని తెలియజేశారు. కృష్ణా పుష్కరాల కోసం మరియు పరిపాలనా పరంగా జిల్లాలో జరుగు తున్న వివిధ కార్యక్రమాల వివరాలను ఎప్పటికప్పుడు ట్విట్టర్, ఫేస్‌బుక్ లోను అను సంధానం చేయడం జరుగు తుందని వాటి ద్వారా వివరాలు తెలుసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ ప్రత్యేక సెల్ నందు డిప్యూటి తహ శీల్దార్, సీనియర్ అసిస్టెంట్, ఆర్.ఐ, కంప్యూటర్ ఆపరే టర్లు, మూడు షిఫ్టులుగా పనిచేయడం జరుగు తోందని అనంతకృష్ణ తెలిపారు. ఈ సమాచారాన్ని ఎప్పటి కప్పుడు అప్‌డేషన్ చేయుటం జరుగుతోదంని ఆ వివ రాలను ఈ దిగువ తెలిపిన ట్విట్టర్ మరియు ఫేస్ బుక్ ద్వారా తెలుసుకోవచ్చు అని తెలిపారు.

# పని భారం..ప్రాధాన్యత శూన్యం

• సమస్యలతో సతమతమవుతున్న వీఆర్వోలు • ఏళ్ల తరబడి ఇంక్రిమెంట్ల ఊసే లేదు • కార్యాలయాలు లేక ఇక్కట్లు

**గ్రామ స్వరాజ్యం రావాలంటే పరిపాలనా విభాగం బాగుండాలి. పరిపాలనా విభాగం బాగుండాలంటే అధికారుల పనితీరు బాగుండాలంటే వారికి సౌకర్యాలు కల్పించాలి. దీనికి ప్రభుత్వం, ఉన్నతాధికారుల నుంచి సహకారముండాలి. ఇది లేనప్పుడు క్షేత్రస్థాయిలో పని చేసే ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి లోనవుతారు. దీనికి రెవెన్యూ శాఖలో వీఆర్వోలే నిదర్శనం. మృతదేహం పంచనామా నుంచి ప్రొటోకాల్ విధుల వరకు రేయింబవళ్లు విధుల్లో ఉండే వీరి గురించి ప్రభుత్వం కాస్తయినా ఆలోచించడం లేదు. వీరి ఇంక్రిమెంట్ల గురించి ఊసే ఎత్తడం లేదు.**



**రాజధాని ప్రతినిధి,(గుంటూరు) :** జిల్లాలోని 57 మండలాలకుగాను 845 మంది వీఆర్వోలు పని చేస్తున్నారు. మొత్తం 935 పోస్టులను భర్తీ చేయాల్సి ఉంది. ప్రస్తుతం వీరికి పని చేసే చోట కార్యాలయాలు, రవాణా సౌకర్యాలు కల్పించకుండా ప్రొటోకాల్ విధులు పురమాయిస్తుండటంతో సతమత మవుతున్నారు. అనేక సందర్భాల్లో ఉన్నతాధికారులు చేసిన తప్పులు వీఆర్వోల మీద తోసి వేసి డిసిప్లినరీ యాక్షన్ తీసుకుంటుండంతో ఉద్యోగం కత్తిమీద సాములా మారిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సర్వీస్ రెగ్యులైజేషనే ఊసే లేదు :**

2012 సంవత్సరంలో డైరెక్ట్ రిక్రూట్స్ 246 మందితో పాటు, ఇతర గ్రౌడ్స్ మీద వచ్చిన వారికి ప్రొబిషనరీ పీరియడ్ ప్రకటించాలి. అయితే ప్రభుత్వం వీరికి నిర్వహించాల్సిన పరీక్షలు జాప్యం చేస్తోంది. అందుకు ప్రత్యామ్నాయంగా ఇక్రిమెంట్లు ఇవ్వాలనే ఉద్దేశంతో సర్వీస్ రెగ్యులరైజేషన్ చేయమని అన్ని జిల్లా ఉన్నతాధికారులకు అనుమతి ఇచ్చింది. దీంతో అనేక జిల్లాల్లో సర్వీస్ రెగ్యులరైజేషన్ చేశారు. రెండేళ్ల నుంచి జిల్లా అధికారులు ఈ అంశాన్ని పూర్తిగా పక్కన పెట్టారు. 'ఇదేమిటని వీఆర్వోలు అడిగిన ప్పుడు సర్వే ట్రైనింగ్ ఇచ్చి పరీక్ష పెడతాం, ఒకే సారి ప్రొబిషనరీ పీరియడ్ డిక్లేర్ చేస్తామని చెబుతున్నారు. సంవత్సరం క్రితం సర్వే శిక్షణ ప్రారంభిస్తామని చెప్పి ఆరు నెలల తరువాత ప్రారంభించారు. కేవలం రెండు బ్యాచ్‌లకు శిక్షణ ఇచ్చి దీర్ఘకాలికంగా శిక్షణ వాయిదా వేశారు. ఆరేళ్లు సర్వీసు పూర్తి చేసుకున్న వారికి ఇవ్వాల్సిన స్పెషల్ ఇంక్రిమెంట్లు కలెక్టరేట్‌లో పెండింగ్‌లో ఇబ్బందులు పడుతున్నారు.

**ప్రాథమిక సౌకర్యాలలేమి:**

విధులు నిర్వహించాల్సిన గ్రామంలోనే ఎక్కువ సమయం పని చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు. ఆ గ్రామంల్లో ఎక్కడా కార్యాలయాలు గానీ, ప్రాథమిక సౌకర్యాలుగానీ కల్పించ లేదు. తమకు అవకాశం ఉన్నచోట ఉండి పని చేస్తుంటే రాజకీయంగా వచ్చే అపవాదులతో వీఆర్వోలు నలిగిపోతున్నారు. కంప్యూటరీకరణ నేపథ్యంలో సంబంధిత శిక్షణ లేకపోవడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడుతున్నారు. వీఆర్వోల సమస్యలపై డీఆర్వో నాగబాబును వివరణ కోరగా ఏవో నుంచి వివరణ తీసుకోవాలని చెప్పి సమాధానాన్ని దాట వేశారు.

**ఇంక్రిమెంట్లు కోల్పోయాం:**

నాలుగేళ్ల తర్వాత సర్వీస్ రెగ్యులర్ అయిన వారికి శిక్షణ ఇచ్చారు. దీంతో ఒక్కో వీఆర్వో సుమారు రూ.80 వేల వరకు ఇంక్రిమెంట్లు కోల్పోయాడు. డీఆర్వో నాగబాబు సర్వీసు రూల్స్‌ను హరించాడు. ఈ విషయాన్ని త్వరలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం. ఇతర జిల్లాల్లో 2012 బ్యాచ్ వారికి రెగ్యులరైజేషన్ అయింది.

**ప్రొబేషనరీ పీరియడ్ తర్వాతే ఇంక్రిమెంట్లు :**

ఇతర జిల్లాల్లో ఏం చేస్తున్నారో మాకు తెలియదు.సర్వే శిక్షణ పూర్తయిన తరువాతే ప్రొబేషనరీ పీరియడ్ డిక్లరేషన్ చేయాలి. ఆ తరువాతనే ఇంక్రిమెంట్లు. వీఆర్వోల కోసం క్లస్టర్ల కార్యాలయాలు ఏర్పాటు చేస్తున్నారు.

## అమరావతికి మైగ్రేషన్ రీసోర్స్ సెంటర్ కావాలి

### కేంద్రాన్ని కోరిన మంత్రి పల్లె రఘునాథ రెడ్డి

**అమరావతి :** ఏపీ రాజధాని అమరావతిలో మైగ్రేషన్ రిసోర్స్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని సమాచార, ఎన్‌ఆర్‌ఐ వ్యవహారాల శాఖ మంత్రి పల్లె రఘునాథరెడ్డి కేంద్రాన్ని కోరారు. ఢిల్లీలో 'ఈసీఆర్ (ఇమ్మిగ్రేషన్ చెక్ రీక్వైర్డ్) దేశాలకు వలసల నిర్వహణ ' అంశంపై కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమరావతిలో రీజనల్ పాస్‌పోర్ట్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. గల్ఫ్ బాధితుల కోసం ఉన్న కాల్ సెంటర్లలో తెలుగు విభాగం ఏర్పాటు చేయాలని సూచించారు.

## పోలీస్‌శాఖలో కొత్త సర్కిళ్లు,సబ్ డివిజన్లు



**అమరావతి :** పరిపాలనా సౌలభ్యం కోసం పోలీస్ శాఖలో మార్పులు, చేర్పులు చేస్తున్నామని, కొత్త సర్కిళ్లు, సబ్ డివిజన్లు ఏర్పాటు చేస్తున్నట్టు రాష్ట్ర హోంశాఖ మంత్రి చినరాజప్ప తెలిపారు. విశాఖ జిల్లా ఎస్.రాయవరానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో పేట్రేగిపోతున్న ఎర్రచందనం, ఆర్థిక నేరాలపై ప్రత్యేక దృష్టితో ఇప్పటికే పలు చట్టాలు చేశామని, మహిళలపై దాడుల నివారణకు అభయ చట్టం తీసుకొచ్చామన్నారు. పోలీస్ శాఖను బలోపేతం చేసేందుకు త్వరలో ఎస్ఐ,ఆర్ఎస్ఐ, కానిస్టేబుల్ తదితర సిబ్బందిన పోలీస్ రిక్రూట్‌మెంట్ ద్వారా తీసుకోనున్నామన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణ, రహదారి వెంట మద్యం షాపుల తొలగింపునకు ప్రయత్నం చేస్తామన్నారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే అనిత, డీఐజీ శ్రీకాంత్, ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ నర్సీపట్నం ఏఎస్పీ ఐశ్వర్యరత్తోగీ పాల్గొన్నారు.

## సీఎల్ఐఎస్‌సీ పరీక్షల షెడ్యూల్ విడుదల

### జూలై 18 నుంచి 25 వరకు పరీక్షలు

**హైదరాబాద్ :** లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు (సీఎల్ఐఎస్‌సీ) పరీక్షల షెడ్యూల్‌ను ప్రభుత్వ పరీక్షల సంచాలకులు ఎంఆర్ ప్రసన్నకుమార్ విడుదల చేశారు. ఈ పరీక్షలను సాధారణ అభ్యర్థులతో పాటు ఓసారి పరీక్ష తప్పిన ప్రైవేటు అభ్యర్థులకు జూలై 18 నుంచి 25వ తేది వరకు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. 18న వర్గీకరణ జాబితా తయారీపై (పేపర్–1), 19న లైబ్రరీ సంస్థ మరియు నిర్వహణ (పేపర్ –2), 20న సూచన సేవను బిబిలోగ్రఫీ పుస్తకం ఎంపిక (పేపర్–3) , 21న కంప్యూటర్ బేసిక్స్ (పేపర్–4), 22న ఆచరణాత్మక జాబితా (పేపర్–5) , 23న పేపర్–6లో బ్యాచ్ –1కి లైబ్రరీ వర్గీకరణ (ప్రాక్టికల్స్), 25న బ్యాచ్–2కి లైబ్రరీ వర్గీకరణ (ప్రాక్టికల్స్) పై పరీక్షలు జరుగుతాయని వివరించారు.

## వెబ్‌ల్యాండ్‌లో అర్జీలపై అవగాహన కల్పించాలి

**విజయవాడ :** మండలంలో ఇప్పటికి వెబ్‌ల్యాండ్‌లో నమోదుకాని దస్తావేజులకు సంబంధించి రైతులు వెబ్‌ల్యాండ్‌లో నమోదుకు అర్జీలు పెట్టుకునేలా అవగాహన కల్పించాలని తహసీల్దారు జి.అనిల్ కుమార్ ఆదేశించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన వీఆర్వోల సమావేశంలో మాట్లాడారు. వెబ్‌ల్యాండ్‌లో నమోదైతే అడంగళ్ కాపీలు వస్తాయని చెప్పారు. కుటుంబ యజమాని ఆస్తి పంపకాలు చేయకుండా మృతి చెందితే నేటికీ వారసులు భాగ పంపిణీ చేసుకోకుండా ఉన్నట్లయితే వెంటనే ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేయించాలని పేర్కొన్నారు. తద్వారా వారసుల భాగపంపిణీ సమస్య పరిష్కారమవుతుందని చెప్పారు. అడంగళ్‌లో ఇతరుల కాలం కనిపించకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దారు. జె.మధుబాబు, ఆర్ఐలు కోటేశ్వరరావు, వీఆర్వోలు పాల్గొన్నారు.

# ఆంధ్రాకు 1000 జనరిక్ షాపులు

- 653 మండలాల్లో ఏర్పాటు
- షాపునకు 2.5 లక్షల ఆర్థిక సాయం
- కేంద్ర,రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందం
- 42 రకాల మందుల ధరల తగ్గింపు



**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** రాష్ట్రంలో తక్కువ ధరలకే నాణ్యమైన మందులను జనరిక్ (జనఔషధి) దుకాణాల ద్వారా సంబంధిత అనేక దీర్ఘకాలిక వ్యాధులను నయంచేసేందుకు ఈ మందులు ఉపకరిస్తాయి. ఢిల్లీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. రాష్ట్రంలో వెయ్యి జనరిక్ దుకాణాలను ఏర్పాటు చేసేందుకు కేంద్రం సంసిద్ధత వ్యక్తం చేసింది. వీటిని రాష్ట్రంలోని 653 మండలాలతోపాటు అనేక పట్టణాలు, నగరాల్లో ఏర్పాటు చేయ నున్నారు. ఒక్కోదుకాణానికి రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం అంద నుంది. ఈ విధంగా మొత్తం వెయ్యి దుకాణాలకు రూ.25 కోట్ల వరకూ సమకూర్చనుంది. జనరిక్ దుకాణాలు ఆగస్టు 15వ తేదీ నుండి అందుబాటులోకి రానున్నాయి. కేంద్ర రసాయన, ఎరువులశాఖ మంత్రి అనంతకుమార్, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి కామినేని శ్రీనివాస్ సమక్షంలో అధికారులు ఒప్పందానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని మాట్లాడుతూ రాష్ట్రానికి వెయ్యి జనరిక్ దుకాణాలను మంజూరు చేయడం సంతోషదాయకమన్నారు. కేంద్రం ఏటా 500 రకాల ఔషధాలను రాష్ట్రానికి సరఫరా చేస్తోందన్నారు. కేన్సర్ వంటి వ్యాధుల నివారణకు ఉపయోగించే మందులను కూడా సరఫరా చేయాలని కేంద్రాన్ని కోరామని, దీనిపై సానుకూలంగా స్పందన లభించినట్లు ఆయన వివరించారు.

**42 రకాల మందుల ధరలు తగ్గింపు :** క్షయ, ఉబ్బసం, కేన్సర్, హృదయ సంబంధిత సమస్యలు, కుంగుబాటు తదితర వ్యాధులను నయం చేసేందుకు ఉపయోగించే 42 అత్యవసర మందుల ధరలను 15శాతం వరకూ తగ్గిస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఔషధాల ధరల నియంత్రణ సవరణ చట్టంలోని షెడ్యూల్ ఒకటి ప్రకారం 42 రకాల ఔషధాల ధరలను సమీక్షించినట్లు జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) ఒక ప్రకటనలో తెలిపింది.

వీటిలో 42 రకాల ఔషధాల ధరలను తగ్గించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అదే విధంగా 32 ఐవీ ఫ్లూయిడ్ ధరలను కూడా సమీక్షించడం జరిగిందని వేరొక నోటిఫికేషన్‌లో సంస్థ వెల్లడించింది. ఔషధ తయారీదారులు ధరల్లో మార్పులు చేయని పక్షంలో ఎక్కువగా తీసుకున్న మొత్తాన్ని వడ్డీలో సహా ప్రభుత్వానికి చెల్లించాల్సి ఉంటుందని సంస్థ స్పష్టం చేసింది.

# ప్రభుత్వ లక్ష్యాలను నిలబెట్టాలి

### ఉద్యోగులను కోరిన ఎపి.ఎన్.జి.ఓ విద్యాసాగర్



**రాజధాని, ప్రతినిధి– విజయవాడ :** ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వానికి సానుకూలంగా ఉందని దీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ ఉద్యోగిపై ఉందని ఎపి.ఎన్.జి.ఓ పశ్చిమకృష్ణ అధ్యక్షుడు ఎ విద్యాసాగర్ సూచించారు. ప్రభుత్వ లక్షాలను నిలబెట్టాలని ఉద్యోగులను కోరారు. ప్రభుత్వ ఉద్యోగులు అడిగిన ప్రతి ఒక్కటి ప్రభుత్వం కాదనకుండా ప్రభుత్వం నేరవేర్చిందన్నారు. విజయవాడలోని ఎపి.ఎన్.జి.ఓ కార్యాలయంలో పశ్చిమకృష్ణ, విజయవాడ నగరశాఖ కార్యవర్గ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎన్.జి.ఓ ఆసోషియేషన్ బిల్డింగ్ మౌలికసదుపాయాల కోసం యువజన విభాగం లక్ష రూపాయల చెక్కును విద్యాసాగర్‌కు అందించారు. ఈ సమావేశంలో ఎన్.జి.ఓ నాయకులను ఉద్దేశించి సాగర్ మాట్లాడుతూ అమరావతి రాజధానిలో పనిచేయడానికి తరలి వచ్చిన ఉద్యోగులందరికి అభినందనలు తెలిపారు. ఇప్పటికే 2000 మంది ఉద్యోగులు తరలివచ్చారని, అమరావతి సచివాలయ సిబ్బంది రాజధానిలోకి ఆడుగుపెట్టడం శుభపరిణామమని అన్నారు. ఉద్యోగులు కోరిన ప్రతిఒక్కటి ప్రభుత్వం కల్పించిందని, దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వ పేరు ప్రఖ్యాతలు ఇనుమడించేలా ఉద్యోగులు పనిచేయాలని కోరారు. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు, ఫిట్‌మెంట్, వేతనసవరణ, 5 రోజులు పనిదినాలకు అంగీకరించిన ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎ.పి ఉద్యోగులు జెండా పట్టుకోకుండా ప్రతి విషయంలోను ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, దీనిని ఉద్యో గులందరూ కాపాడు కోవాలని విద్యాసాగర్ అన్నారు. రాజధాని రాక నేపథ్యంలో ఎన్.జి.ఓ.ల అందరి మీద గురుతర బాధ్యత ఉందని, ఇప్పటికే ఎన్.జి.ఓ తాలుకా యూనిట్ల ఎన్నికలు పూర్తయ్యాయని సిటీ పశ్చిమకృష్ణ ఆసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరగనున్నాయన్నారు. నూతన కార్యవర్గం ఉద్యోగుల సమస్యలు పరిష్కరించే విధంగా ఉండాలన్నారు. సమర్ధవంతమైన నాయకులను కార్యవర్గానికి ఎన్నుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎపి.ఎన్.జి.ఓ ఆసోసియేషన్ పశ్చిమకృష్ణా,కార్యదర్శి ఎం.డి ఇక్బాల్, ఆసోసియేటెడ్ ప్రెసిడెంట్ డి.సత్య నారాయణ రెడ్డి, కోశాధికారి బి.ఆనంద్, నగర అధ్యక్షుడు కోనేరు రవి, కార్యదర్శి పి.రమేష్, మహిళా విభాగం నాయకులు విజయకుమారి పాల్గొన్నారు.

## మంత్రి ఇంట్లో సౌర విద్యుత్



**విశాఖపట్నం :** కాలుష్య నియంత్రణ తనతోనే ప్రారంభించాలనే సంకల్పంలో రాష్ట్ర మానవ వనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు విశాఖలోని తన నివాసంలో సరికొత్త సౌర విద్యుత్ వినియోగానికి శ్రీకారం చుట్టారు. ఐదు కిలోవాట్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్ పరికరాలను రామ్ అండ్ శ్యామ్ అసోసియేట్స్ ఇండియా లిమిటెడ్ సంస్థ రూ.4 లక్షల వ్యయంతో ఇంటి పైకప్పు పై ఏర్పాటు చేసింది. ఉదయం మంత్రి తన నివాసంలో ఏర్పాటు చేసిన విద్యుత్ పరికరాలను లాంఛనంగా ప్రారంభించారు.

రాష్ట్రంలో పదివేల మెగావాట్ల సౌర విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని,ఇందులో భాగంగానే కడప జిల్లాల్లో సోలార్ పార్కులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే రెహమాన్, నెడ్‌క్యాప్ జిల్లా మేనేజర్ పీవీ రామరాజు పాల్గొన్నారు.

# ప్రకాశం బ్యారేజీపై రాకపోకలుపునరుద్ధరణ




**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** ప్రకాశం బ్యారేజీ మరమ్మతుల కారణంగా అర్ధ రాత్రి నుంచి పనులు పూర్తయ్యే వరకూ అన్ని రకాల వాహనాల రాకపోకలను నిషేధించామని విజయవాడ నగర పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. బందర్ రోడ్డు, ఏలూరు రోడ్డు, కృష్ణలంక (సీతమ్మవారి పాదాలు), కుమ్మరిపాలెం, వన్‌టౌన్ వైపు నుంచి, తాడేపల్లి, సీతానగరం వైపు నుంచి ప్రకాశం బ్యారేజీవైపు రాకపోకలు సాగించే వాహనదారులు ఈ మార్పును గమనించాలని, పాదచారులను కూడా అనుమతించ బోమని పేర్కొన్నారు.

**ట్రాపిక్ మళ్లింపు ఇలా...**

గొల్లపూడి,కుమ్మరిపాలెం, వన్‌టూన్ ప్రాంతాల నుంచి వచ్చే అన్ని రకాల వాహనాలు గొల్లపూడి వద్ద నుంచి సితార సెంటర్, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్ మీదుగా పంజా సెంటర్, రైల్వే వెస్ట్ బుకింగ్, ఆర్టీసీ టెర్మినల్, లోబ్రిడ్జి, పోలీస్ కంట్రోల్ రూమ్, బందరు లాకులు మీదుగా తొమ్మిదో నంబరు జాతీయ రహదారికి చేరుకుని... అక్కడి నుంచి కననదుర్గమ్మ వారధి మీదుగా ప్రయాణించాలి. ఏలూరు రోడ్డు, బందరు రోడ్డు వైపు నుంచి వచ్చే అన్ని రకాల వాహనాలు బందర్ లాకుల మీదుగా తొమ్మిదో నంబరు జాతీయ రహదారికి చేరుకుని అక్కడి నుంచి కనకదుర్గమ్మ వారిధి మీదుగా ప్రయాణించాలి. గుంటూరు, తాడేపల్లి, సీతానగరంవైపు నుంచి వచ్చే వాహనాలు, పాదాచారులను ప్రకాశం బ్యారేజీపైకి అనుమతించరు.

**స్కవర్ గేట్ల మర్మతుల కోసమే...**

ప్రకాశం బ్యారేజీ ప్రధాన గేట్లకు ఇరువైపులా ఉండే స్కవర్ గేట్ల మరమ్మతులకు ఇరిగేషన్ అధికారులు శ్రీకారం చుట్టారు. నదికి వరద ఎక్కువ వచ్చిన పుడు ఇసుక, ఒండ్రు కొట్టుకొస్తోంది. ఇలాంటి సమయంలో గేట్లు తెరవాల్సి వస్తోంది. నదికి కృష్ణాజిల్లా వైపు ఆరు, గుంటూరు జిల్లా వైపు ఎనిమిది స్కవర్ గేట్లు ఉన్నాయి. స్కవర్ గేట్లను 1998 తరువాత తీయ లేదు. నీటి అడుగున ఉండటంతో గేట్లు బాగా తుప్పుపట్టిపోయాయి. వీటిని తరచూ తీయకపోవడంతో బ్యారేజీ ఎగువన రిజర్వాయర్‌లో ఇసుక నిండిపోతోంది.

దీంతో ఈ ఏడాది స్కవర్ గేట్లు తీసి మరమ్మతులు చేయాలని, లేదంటే కొత్త గేట్లు ఏర్పాటుచేయాలని ఇంజినీర్లు నిర్ణయించారు. కృష్ణాడెల్టా ఆధునికీకరణకు కేటా యించిన నిధుల్లోనే స్కవర్ గేట్ల మరమ్మతులకూ నిధులు కేటాయించి నట్లు ఇంజినీర్లు చెబుతున్నారు. మొత్తానికి బ్యారేజీపై కొంత మేరకు పనులు పూర్తికావడంతో వాహానాలను మళ్లీ అనుమతిస్తున్నారు.

# రాజధాని వార్తలు రంజాన్ శుభాకాంక్షలు

## రంజాన్ తోఫా అందజేత !



**తాళం హనుమంతరావు, రా.వా. ఉండి :** ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలుగు దేశం ప్రభుత్వం కట్టుబడి ఉందని, సిఎం చంద్రబాబు ముస్లింల అభివృద్ధి, సంక్షేమాలకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని ఉండి ఎంపిపి దలియ లక్ష్మి అన్నారు. ఉండి రెవెన్యూ కార్యాలయంలో రంజాన్ పర్వ దినాల సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాను అందజేసారు. ఈసందర్భంగా జరిగిన సభకు తహసీల్దారు వై దుర్గాకిశోర్ అధ్యక్షత వహించారు. ఎంపిపి మాట్లాడుతూ రాష్ట్రంలో 11లక్షల ముస్లిం కుటుంబాలకు తమకు ఇష్టమైన ఇఫ్తార్ విందు చేసుకోవడానికి ఉచితంగా 5కిలోల గోధుమ పిండి, 2కిలోల చక్కెర, 1కేజీ సేమ్యా, 100గ్రాములు నెయ్యిలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా కూడా హిందువులతో బాటు ముస్లిం సోదరులకు ఉచితంగా చంద్రన్న కానుక పేరుతో సరుకులను అందిస్తున్నట్లు గుర్తు చేసారు. అంటే ప్రతి ఏడాది రెండు పర్యాయాలు వీటిని అందిస్తున్నామన్నారు. సభాధ్యక్షులు తహసిల్దారు మాట్లాడుతూ ముస్లింల విద్యాధికులుగా తీర్చిదిద్దేందుకు, ఆర్థికాభవృద్ధి సాధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

మసీదుల మరమ్మతులకు, సదుపాయాల కల్పనకు రూ3.50కోట్లు మంజూరు చేస్తుందన్నారు. మండలంలోని 10 గ్రామాల్లో 140 ముస్లిం కుటుంబాలున్నాయన్నారు. అనంతరం ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను అందజేసారు.

ఈకార్యక్రమంలో జడ్పీటీసీ కరిమెరక తులసి, శ్రీనివాస్, ఎంపిటిసిలు మోపిదేవి మంగమణి, నాగ శ్రీనివాస్, కాగిత బుజ్జి, సర్పంచ్ ముదునూరి విజయకృష్ణరాజు, సూపరిండెంట్ మోహనరావు, డీలర్ల యూనియన్ నాయకులు యర్రా కేశవరావు, కొమ్మన నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడు రైల్వేస్టేషన్‌లో జన్మభూమి ఎక్స్‌ప్రెస్



**రాజధానిప్రతినిధి, దేవసహాయం -హనుమాన్‌జంక్షన్ :** నూజివీడు రైల్వేస్టేషన్ నందు జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఆపటానికి కేంద్ర రైల్వే మంత్రి సురేష్‌ప్రభు ఉత్వర్వులు ఇచ్చారు.గత 15 సం గా దీనికై తీవ్రకృషి ఫలితంగా నేడు కల ఫలించింది. కేవలం రూ14కే హైదరాబాద్,సికింద్రాబాద్ వెళ్ళే అవకాశం రూ120కే విశాఖపట్నం వెళ్ళే సౌకర్యం కలిగింది. మ.1:30లకు విశాఖపట్నం నుండి నూజివీడు రైల్వేస్టేషన్‌కు వచ్చి విజయవాడ, తెనాలి, గుంటూరు సత్తెనపల్లి,పిడుగురాళ్ళ నల్గోండ మిదుగా హైద్రాబాద్ చేరుకుంటుంది. అలాగే మ.2:30లకు హైదరాబాద్ నుండి నూజివీడు రైల్వే స్టేషన్‌కు చేరుకుని విశాఖపట్నం వెళ్తుంది.నూజివీడు రైల్వేస్టేషన్‌లో సౌకర్యాలు మెరుగుకై 2వనెంబర్ ప్లాట్ ఫామ్ పోడవు పెంచటానికి 30లక్షలు మంజూరు అయ్యాయి. మచిలీపట్నం ఎమ్.పి కొనకళ్ళ నారాయణ, దెందులూరు ఎమ్.ఎల్.ఎచింతమనేని ప్రభాకర్ కృషి ఫలితమేనని అట్లూరి రమేష్ అన్నారు.7వతేది ఉ:10:30లకు ఏలూరు, మచిలీపట్నం, ఎమ్.పిలు గన్నవరం,దెందులూరు,ఎమ్.ఎల్.ఎలు జెండా ఊపి నూజివీడు నుండి హైద్రాబాద్ వెళ్ళే రైలునుప్రారంభ కార్యక్రమము జరుగుతుందని అట్లూరి రమేష్,వేములపల్లి శ్రీనివాసరావు తెలిపారు.

## బాపులపాడులో పట్టపగలే చోరి



**దేవసహాయం, హను మాన్‌జంక్షన్ :** బాపులపాడు గ్రామంలోని గుడివాడ రోడ్డులోని కామినేని ఉషావసుంధర ఇంటిలో గురువారం మధ్యాహ్నం సమయంలో చోరి జరిగింది. ఇంటిలో ఎవరు లేని సమయంలో కిటికీ తలుపులు విరగగోట్టి దుండగులు ఇంటిలోనికి ప్రవేశించి బీరువా తలుపులు పగులకొట్టి 50 కాసుల బంగారం,5కేజీల వెండి ప్లేటులు, 7వెండి గ్లాసులు,15జతల పట్టీలు, 4వేల రూ లు దోంగిలించారు.

ఆ ఇంటి వారు ఊరి నుండి వచ్చి చూసేసరికి కిటికీ తలుపులు విరిగి ఉండటంతో పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై తులసీధర్ సిబ్బందితో ఇంటిని పరిశీలించారు. కేసు దర్యాస్తు చేస్తున్నామని ఆయన తెలిపారు.

## మాదిగల సత్తా చూపుతాం



**రాజధాని ప్రతినిధి,దేవసహాయం-హనుమాన్‌జంక్షన్ :** ఎస్.సీ వర్గికరణ సాధని లక్ష్యముగా పార్లమెంట్ ఎస్.సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని డిమాండ్ చేస్తు ఎమ్.ఆర్.పి.ఎస్ ఆధ్వర్యంలో ఎ.పిరాష్ట్ర వ్యాప్తంగా రధయాత్రకు పిలుపునిచ్చారు. ఎమ్.ఆర్.పి.ఎస్ ఎ.పి రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి.బ్రహ్మయ్య మాదిగ నేతృత్యంలో రధయాత్ర 18వ తేదిన శ్రీకాకుళంలో ప్రారంభంమై రాష్ట్రం అంతట పాటిస్తున్నారు ఈకార్యక్రమములో భాగంగా ఈరోజు ఉదయం రధయాత్ర ఏపూరు నుండి కృష్ణ జిల్లా హనుమాన్‌జంక్షన్‌కు చేరుకుంది. ఎమ్.ఆర్.పి.ఎస్ బాపులపాడు మండల కమిటీ ఘనస్వాగతం పలికింది ఈసంధర్భంగా నాలుగు రోడ్ల కూడలిలో సభ ఏర్పాటు చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో టి.డి.పి ప్రభుత్వం మాదిగల పట్ల తీవ్రమైన నిరంకుశ వైఖరితో ఉందని మాదిగలను అంటరాని వారిగా చూస్తున్నారని అన్నారు.చంద్రబాబుకి మాదిగలు చేసిన ద్రోహం ఏమిటని ప్రశ్నించారు.2014లో నేను ముఖ్యమంత్రిని అయితే ఎస్.సీ వర్గికరణ చేస్తానన్న మాట నిజం కాదా.అనిఅన్నారు. 2013లో పాదయాత్ర చేసినపుడు నీకు అండగా అన్న మాదిగలు నేడు నీకు దండగా అనిఅన్నట్లు చంద్రబాబు వైఖరి ఉందని అన్నారు. ఎస్.సీ వర్గికరణ చేయకపోతే రానున్న రోజులలో మాదిగల సత్తా ఏంటో చుపిస్తామని అన్నారు.మాదిగల చివరి రక్తపు బొట్టు వరకు ఎస్.సి వర్గికరణ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమములో ఎమ్.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు వి. వేంకటేశ్వరరావు, వై.ఎస్.రాజు,జిల్లా నాయకులు ఐనంపూడి ఆశీ ర్వాదం, నిమ్మకురి ప్రసాద్, చోవ్వటపల్లి జమి, తోమ్మద్రు బుచ్చిబాబు, పి.నాగరాజు,డి. ఏసుపాం, ఎమ్.కిషోర్, పాలబాబు, ఎమ్.ఎస్.ఎఫ్ నాయకులలు పింగలి జోజిబాబు,చోవ్వటపల్లి చిరంజీవి, ఆశోక్,మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు పుస్తకాల వితరణ



**రాజధాని ప్రతినిధి, తుళ్లూరు :** స్థానిక మేరిమాత, ప్రభుత్వ పాఠశాలలోని పేద విద్యార్థులకు ఫాదర్ ఫ్రాన్సిస్ పుస్తకాలు , యూనిఫారాలు, స్కూలు బ్యాగులు అందించారు. దీంతో దాదాపు 50 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరింది. ఈ అవకాశాన్ని వినియోగించుకొని విద్యార్థులంతా కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తుళ్లూరు మండలాన్ని రాజధానిగా ప్రకటించడంతో పనులు లేని మహిళాకూలీలకు నాబార్డు సభ్యులు సర్ఫ్, షాంపూలు, వాషింగ్ లిక్విడ్‌లు, జామ్ తయారీలను నేర్పారని ఆయన తెలిపారు. అయితే వీరికి ఆర్థిక వనరులు లేనందున గుంటూరు మేత్రాసన సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఒక్కొక్కరికీ రూ.10 వేలను రుణాలుగా అందించామన్నారు. మండలంలోని పేదల కోసం మరిన్ని పథకాలను రూపొందిస్తున్నామని ఈ సందర్భంగా ఫాదర్ ఫ్రాన్సిస్ వెల్లడించారు.

## ఉపశమన అర్హత పత్రాలు పంపిణీ

**దేవసహాయం -హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం కోడురుపాడు గ్రామంలో రైతు రుణమాఫి కార్యక్రమము జరిగింది.కోడురుపాడు పంచాయితీ రైతులకు 19లక్షల రూ.లు మంజూరు చేయటం జరిగింది. రుణమాఫి పత్రాలకు రైతులకు అందించటం జరిగింది. ఈకార్యక్రమములో సర్పంచ్ వేమూరి అగస్టనమ్మ, ఎమ్.పి.పి తుమ్మల కోమలి,వైస్ ఎమ్.పి.పి గరికపాటి శ్రీనివాసులు, బాపులపాడు తెలుగుదేశం అధ్యక్షులు చెన్ను బోయిన శివయ్య, ఎమ్.ఎ,ఓ శ్రీనివాసరావు,ఎ.ఎ.ఓ దివ్య, జన్మభూమి కమిటి సభ్యులు అర్నేపల్లి వెంకటేశ్వరరావు,ఇ.నాగు,కె. గురునాధం, మాజీ సర్పంచ్ అర్నేపల్లి సూరిబాబు,వార్డు సభ్యులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు తల్లీ,దండ్రులను గౌరవించాలి

### సీ.ఐ జయకుమార్



**రాజధానిప్రతినిధి,దేవసహాయం -హనుమాన్‌జంక్షన్ :** జమాతే ఇస్లాం హిందూ హనుమాన్‌జంక్షన్ శాఖా ఆధ్వర్యంలో ఇఫ్తార్ పార్టీ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యప్రసంగికులు మహ్మద్ రసీద్,రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ అలీమ్, పాల్గోని, ఖురన్ గురించి ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా హనుమాన్‌జంక్షన్ సీ.ఐ జయ కుమార్, ఎస్సై తులసీధర్ పాల్గొన్నారు. జయకుమార్ మాట్లాడుతూ ఇస్లాం ధర్మం అందరి కోసం తోటి మానవులందరూ ఒకటిగా ఏక మనసుతో ఉండాలని ప్రజల విధానంతో మార్పులు వచ్చి ఒకరితో ఒకరు ప్రేమ పూర్వకంగా ఉండి మంచి మనస్సు కల్గి జీవించాలని ప్రతి ఒక్కరూ తల్లి దండ్రులను గౌరవించాలని తల్లి,తండ్రి పిల్లల దగ్గర తమ ప్రవర్తనను కాపాడుకోవాలని,మన ప్రవర్తన మన పిల్లలకు జీవన విధానంలో రంజాన్ మాసం మార్గదర్శకంగా ఉండాలని ఆయన అన్నారు.ఎస్సై తులసీధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెల్పుతూ ప్రతి ఒక్క ముస్లిం మక్కా చేరుకోవాలని ఆశపడతారని ఈకార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి భగవంతుడు తన ఆశీస్సులతో మక్కా చేర్చాలని కోరుకోనుచున్నాను అన్నారు. ఈకార్యక్రమానికి ముస్లిం సోదరులు,పోలీస్ సిబ్బంది,కోనకళ్ళ నారాయణ,చలమలశెట్టి రమేష్‌బాబు,మహ్మద్ అక్బర్ భాషా,షేక్ నజీర్,పైజమ్,తదితరులు పాల్గొన్నారు.

• రంజాన్ తోఫా






సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ, వారపత్రిక
రాజధాని వార్తలు
ఉంగరాల బడే మియా
ఉంగరాల ఖాజ ఖాజి
ఉంగరాల హుస్సేన్ టెంట్‌హౌస్
వివాహాది శుభకార్యాలకు కావలసిన అన్నీ రకముల సామానులు సప్లై చూయబడును కాటరింగ్ మా ప్రత్యేకత.
సెల్ నెం: 9441275466, 8897017411
చిరునామా: ఎంపీపీ స్కూల్,వాటర్ టాంక్ వద్ద, రాయపూడి పోస్ట్,తుళ్ళూరు మండలం, గుంటూరు జిల్లా

ముస్లీం సోదరులకు
مدرسہ مدینۃ العلوم
Madrasa Madeenatul Uloom
Gulshan-e-Imam Ahmed Raza
Rayapudi, Guntur Dist-522 237 (A.P.) Cell : 9493729266, 8106912834
ఈద్ ముబారక్

మాపత్రికపై ఆధరాభిమానాలుచూపిస్తున్న పాఠకులకు
రంజాన్ శుభాకాంక్షలు
రాజధాని వార్తలు
పఠాన్ యాసిర్ ఖాన్, రాహత్ రహమాన్, రాయపూడి, తుళ్ళూరు మండలం,గుంటూరు జిల్లా

ప్రారంభం: 1971
మాస్టార్: ఎస్.ఎమ్. జాని
SM STYLE FOR MEN
స్టైల్ ఫర్ మెన్
తుళ్ళూరు. THULLURU
సెల్: 9440307123

శ్రీ విజయలక్ష్మీ జనరల్ స్టోరు
చందోలు సత్యన్నారాయణ
మెయిన్ రోడ్డు, తుళ్ళూరు.
సెల్: 94414 11432
పులపాటి రాజేంద్రప్రసాదు
రాజధాని పరిసర ప్రాంతములో భూములు కొనదలచిన వారు అమ్మదలచిన వారు సంప్రదించగలరు
సెల్: 99480 04405
పులిపాటి శ్రీనివాసరావు
పి.ఎస్.ఆర్. జనరల్ స్టోర్స్
అన్ని రకముల కిరాణా వస్తువులు సరసమైన ధరలకు హోల్‌సేల్‌గా లభించును
తుళ్లూరు
సెల్: 9441128030
షాపు: 08645-244461

BEST-FOOD BEST-SERVICE BEST-PRICE
Enjoy Tasty.....
GOLDEN PAVILION'S
NAWABI BIRYANI FESTIVAL
FESTIVAL OFFER
30 Items of different tasty BIRYANI
SPECIAL OFFER
Get One 200ml Coca-Cola FREE with every BIRYANI
Introducing FIRST TIME in A.P.
CHICKEN BIRYANI MANDI
MUTTON BIRYANI MANDI
GOLDEN PAVILION FAMILY RESTAURANT
Opp: V.K.Super Bazar, Bandar Road, Vijayawada-2
Cell No. 90524 55540
Now FUNCTION HALL OPENED for 300 persons
food tastes better with coca-cola

Ph: 0863 - 2223316
Cell: 94907 23316
90303 32093
JK JEWELLERS
The Silver Emporium
D.No: 5-37-26, 4/2, Brodipet, GUNTUR - 522 002.

Clinic : 0866-2471422
Resi : 0866-2540329
Cell: 94404 86055
Dr. M.A. Samad
M.S., F.I.C.S.,
E.N.T. Surgeon
#54-15-18A, Sri Nagar Colony, Ring Road, VIJAYAWADA - 520 008.

ఓం శ్రీ వెంకట్ హెయిర్ స్టైల్
అంబేద్కర్ సెంటర్, పి.పి.ఆర్. కాంప్లెక్స్, మంగళగిరి.
సెల్: 9059387383, 9885840026

## కృష్ణా విశ్వ విద్యాలయంలో..

# విద్యార్థుల సొమ్ము బొక్కేస్తున్నారు..!

- యూనివర్శిటీలో కార్యక్రమం ఉంటే పండగే
- ఉన్నతాధికారి అండదండలు ?
- ప్రశ్నిస్తే కక్ష సాధింపు ?

**రాజధాని వార్తలు ప్రతినిధి - మచిలీపట్నం :** పరీక్ష ఫీజులు, ప్రాక్టికల్ పరీక్ష ఫీజులు, శాశ్వత పట్టా ద్వారా రాబడి, గుర్తింపు విభాగం ద్వారా ఆదాయం.. ఇలా పలు రకాలుగా కాలేజీలో విద్యార్థుల నుండి ఆదాయం పొందుతోంది కృష్ణా విశ్వ విద్యాలయం. అయితే అక్కడే మాటు వేసి రకరకాల కార్యక్రమాలను అడ్డం పెట్టుకుని దొంగ బిల్లుల ద్వారా విద్యార్థుల సొమ్మును బొక్కేస్తున్నారు కొందరు పందికొక్కులు. గౌరవ ప్రదమైన అధ్యాపక వృత్తిలో ఉంటూ యూనివర్శిటి నిర్వహించే పలు కార్యక్రమాలను తమకు అనుకూలంగా మలచుకుంటూ పలు రకాల బిల్లులు పెట్టడం ద్వారా విద్యార్థుల సొమ్మును గుటకాయస్వాహా చేస్తున్నట్లు తెలుస్తోంది. అదెలా అనే అనుమానం ఎవరికైనా కలగకపోదు. విశ్వవిద్యాలయం నిర్వహించే పలు కార్యక్రమాలు విజయవంతం అవడానికి కమిటీలు నియమిస్తుంటారు. ఇక్కడ అధికారులు లేకపోవడంతో అధ్యాపకులే ఆయా కమిటీలకు ఛైర్మన్‌లుగా, కన్వీనర్లుగా ఉంటూ ఈ అక్రమ స్వాహాకు ఒడిగడుతున్నట్లు సమాచారం.




యువజనోత్సవాలు, సెమినార్లు, అంతర్ విశ్వవిద్యాలయాల ఆటల పోటీలు, కళాశాలల ప్రిన్సిపాల్స్ సమావేశాలు, పాలక మండలి సమావేశాలు లాంటి కార్యక్రమాలు ఉంటే దొంగబిల్లుల బాబులకు పండగే. విశ్వ విద్యాలయం పరిధిలో అరడజను మంది అధ్యాపకులు అసలు పాఠాలు చెప్పని వారుగా వీరికి పేరు ఉంది. అన్ని కమిటీలకు ఛైర్మన్‌లుగా, కన్వీనర్లుగా ఉంటూ యూనివర్శిటి ఖజానాకు చిల్లులు పెడుతున్నట్లు అక్కడి సిబ్బందే కోడై కూస్తోంది. స్టేజీ డెకరేషన్, షామియానాలు, ఆహారం, రవాణా, వసతి, వాటర్, మీడియా ఇలా రకరకాలుగా బాధ్యతలు తీసుకుని కార్యక్రమం పూర్తి అయిన పిదప బిల్లుల పర్వానికి తెరతీస్తారని తెలుస్తోంది. యూనివర్సిటిలో ఏం జరిగినా ఆ ఆరుగురిదే పెత్తనం. అందులో స్థానికుడిదే పైచేయి, అందునా సంఘ నేత కావడంతో కొంచెం ఓవరాక్షన్.

**దొంగ బిల్లులతో విద్యార్థుల సొమ్ము స్వాహా...**

యూనివర్శిటిలో ఇటీవల జరిగిన స్నాతకోత్సవానికి షామియానాల కింద ఎంత చెల్లించారో తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే. ఓ పూట కార్యక్రమానికి 40 వేలకు పైగా బిల్లులు పెట్టారంటే ఖర్చు చేసిందెంత ? స్వాహా చేసిందెంత? అలాగే దక్షిణ భారత రాష్ట్రాల స్థాయిలో నిర్వహించిన ఆటల పోటీలకు యూనివర్శిటి 25 లక్షలకు పైగా ఖర్చు చేశామని చెబుతున్నా, క్రీడా పోటీల నిర్వహణలో భాగమైన రిఫరీలు, సహాయకులు, ఇతరులకు ఒకరోజు భోజనం కూడా పెట్టకుండా కడుపు మాడ్చారంటే ఎంతలా యూనివర్శిటి (విద్యార్థుల) సొమ్ము స్వాహా చేస్తున్నారో ఊహించుకోవచ్చు.

ప్రయోగశాలలో ఉపయోగించు రసాయనాల కొనుగోళ్ళకు మరో మేధావి 10 లక్షలకు బిల్లులు పెట్టడంతో అనుమానంతో కొంతకాలంగా వాటిని మంజూరు చేయలేదని తెలుస్తోంది. అయితే కొత్త వీసీ రావడంతో ఆ దస్త్రానికి మోక్షం లభించినట్లు తెలుస్తోంది. ఇవన్నీ ఒకెత్తయితే యూనివర్శిటి గ్రాంట్స్ కమీషన్ నుండి జాతీయ సేవా శిబిరం విభాగానికి వచ్చిన నిధులకు సరైన లెక్కలు లేవని ఇటీవల జరిగిన ఏ.జె ఆడిట్ తనిఖీల్లో గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ బిల్లుల భాగోతాన్ని మాఫీ చేసేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన నలుగురు ఆడిట్ సిబ్బందికి నెల రోజుల్లో 50 వేలకు పైగా ఖర్చు చేసి సకల మర్యాదలు చేసినట్లు వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే దొంగబిల్లుల పర్వానికి అంతే లేదని తెలుస్తోంది.

---

## న(క)ష్టాల సేద్యం

# ప్రభుత్వం చోద్యం



కౌలురైతు ప్రతిఏడు నష్టాల్లో మునిగిపోతున్నాడు. వ్యయ ప్రయాసలకోర్చి పంటలు సాగు చేస్తున్నా కష్టాలు తొలగడంలేదు. పెరుగుతున్న పెట్టుబడులు ఓ వైపు, మరోవైపు పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం, ప్రభుత్వ ప్రోత్సాహం కొరవడడం తదితర కారణాలతో కౌలు రైతు కుదేలవుతున్నాడు. కౌలు రైతుల్లో అత్యధికులు దళితులు, సన్న,చిన్నకారు రైతులు ఉన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి సరైన ఆదరణ లేదన్న మాటలు సర్వసాధారణమయ్యాయి.

కౌలురైతు కుదేలు
రాజధానిలో
మూడు గ్రామాల్లో
వ్యవసాయం



**రాజధానిప్రతినిధి,తుళ్లూరు :** మండల పరిధిలో 21 గ్రామాలు (2 శివారు గ్రామాలు) ప్రభుత్వం 18 గ్రామాలలోని వ్యవసాయ భూములను రాజధాని నిర్మాణానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా సమీకరించింది.కేవలం మూడు గ్రామాలను మాత్రం మినహా యించింది. పెదపరిమి, వడ్డమాను, హరిశ్చంద్రపురంను ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయించడంతో పంటల సాగు ప్రక్రియ కొనసాగుతోంది. పెదపరిమిలో 6 వేల ఎకరాలు, వడ్డమానులో 2,125 ఎకరాలు, హరిశ్చంద్రపురంలో 1,875 ఎకరాలలో పంటలు పండిస్తున్నారు. అత్యధికంగా పత్తి, మిర్చి సాగు అవుతున్నాయి. వ్యవసాయశాఖ అధికారుల గణాంకాల ప్రకారం 3 గ్రామాల పరిధిలో వ్యవసాయ సీజన్‌లో పత్తి 5,940 ఎకరాలు మిర్చి 440 వరి 170 ఎకరాలలో సాగు కాగా మిగిలిన ఎకరాలలో ఇతర పంటలు సాగు చేశారు.కౌలు రైతులలో ఎక్కువ మందికి గుర్తింపు కార్డు లేకపోవడంతో వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రోత్సాహం అందడంలేదన్న మాటలు చోలు చేసుకుంటున్నాయి. బ్యాంక్ ఋణాలు, గిట్టుబాటు ధరలు, పంట నష్టపరిహారం సైతం అందక, ఏడాదికేడాది అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు.మండల పరిధిలోని పెదపరిమిలో ఏడాది కేవలం నెలరోజుల వ్యవధిలో అప్పుల బాధతో ఇద్దరు కౌలు రైతులు ఆత్మహత్య చేసుకోవడం సమస్య తీవ్రతకు అద్దం పడుతోందన్న వ్యాఖ్యానాలు వినవస్తున్నాయి. సెప్టెంబర్ 27 వతేదిన పెదపరిమి గ్రామానికి చెందిన కౌలు రైతు శిలార్ ఖాన్ వ్యవసాయంలో అప్పుల కారణంగా పురుగు మందు తాగి చనిపోగా, అదే గ్రామానికి చెందిన దళిత రైతు పాటిబండ్ల వీరయ్య అనే మరో కౌలు రైతు నవంబరు 1 న పురుగు మందు తాగి బలవన్మరణం చెందారు. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహం ఆత్మహత్యలకు ఒడిగడుతున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం స్పందించి కౌలు రైతులను ఆదుకునేలా తగు చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ రైతులు, రైతు సంఘాల నుంచి వినిపిస్తుందోంది.

---

- జంగారెడ్డిగూడెంలో సీటీవో కార్యాలయం



జంగారెడ్డిగూడెంలో వాణిజ్య పన్నుల శాఖా (సీటీవో) కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత

---

## తుళ్లూరులో వీఆర్వోఓ కార్యాలయం రెడీ

**రాజధాని, ప్రతినిధి - తుళ్ళూరు :** మండల కేంద్రమైన తుళ్లూరులో గ్రామ రెవెన్యూ (వీ.ఆర్.ఓ) కార్యాలయం ప్రారంభానికి సిద్ధమౌతోంది. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సుమారు 4 సెంట్ల స్థలములో కార్యాలయ నూతన భవనం నిర్మాణం జరుగుతోంది. వీ.ఆర్.వో లు విధులు నిర్వర్తించేందుకు అవసరమైన భవన నిర్మాణానికి గ్రామ మాజీ సర్పంచ్ ఆలూరి గోపాలరావు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు రావడంతో కార్యాలయం నిర్మాణం సాధ్యపడింది.స్థానిక శాసన సభ్యులు తెనాలి శ్రావణ్ కుమార్ కార్యాలయం నిర్మాణానికి గత ఏడాది ఏప్రిల్ 25 వ తేదిన భూమి పూజ చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ రెవెన్యూ అధికారులు సొంత భవనాలు లేకపోవడంతో ఇప్పటికీ అద్దె భవనాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. రాజధాని నేపథ్యంలో గ్రామ పరిపాలన సౌలభ్యం కోసం ప్రభుత్వం నూతన భవనం నిర్మించేందుకు సిద్ధం కావడంతో ఆలూరి గోపాలరావు ఆర్థిక సహాయం అందించేందుకు సంసిద్ధత తెలపడంతో పనులు ప్రారంభమయ్యాయి.ప్రస్తుతం భవనం నిర్మాణం పనులు పూర్తి కావచ్చిన నేపథ్యంలో సాధ్యమైనంత తొందరలో భవనాన్ని ప్రారంభించేందుకు అధికారులు అవసరమైన సన్నాహాలు జరుపుతున్నారు.



సిద్ధమవుతున్న గ్రామ రెవెన్యూ కార్యాలయం ఇదే...

---

## మద్ది ఈవోగా పెన్మెత్స విశ్వనాథరాజుకు ప్రత్యేక గుర్తింపు



**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :** జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయ కార్య నిర్వహణాధికారి పెన్మెత్స విశ్వనాథరాజు (శివ)కు ప్రత్యేక గుర్తింపు లభించింది. ఈ ఆలయం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధీనంలోకి వచ్చిన తర్వాత 19.05.1997 నుండి నేటి వరకు గత 20 సంవత్సరాలలో తొమ్మిది మంది కార్యనిర్వహణాధికారులు పనిచేశారు. 1976 నుండి ఇప్పటివరకు పది ధర్మకర్తల మండలి సభ్యులు పనిచేశారు. నూతనంగా గురువారం ఇందుకూరి రంగ రాజు (చంటిరాజు) 11వ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యనిర్వహణాధికారి విశ్వనాథరాజు గతంలో చైర్మన్‌లుగా పనిచేసిన దల్లి చినవీర్రాజురెడ్డి, విజ్జు రామ సుబ్బారావు, కొప్పుల నరశింహారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుల సహకారంతో దేవాలయాన్ని అభివృద్ధి చేశారు. ప్రస్తుతం విశ్వనాథరాజు గత ఏడాది ఆగష్టు నుంచి కార్యనిర్వహణాధి కారిగా సేవలందిస్తున్నారు. దీంతో నాలుగు ధర్మకర్తల మండలి సభ్యులతో వీరు ఆలయాన్ని అభివృద్ధి చేస్తుండటం ఆయన పాలనా సామర్థ్యానికి గీటురాయిగా ఉందని భక్తులు భావిస్తున్నారు.

---

## వెలగపూడికి రోజూ ఐదు ఆర్టీసీ బస్సులు

**రాజధాని ప్రతినిధి,(విజయవాడ) :** వెలగపూడిలో నిర్మిస్తున్న తాత్కాలిక సచివాలయానికి వెళ్లే ఉద్యోగుల సౌకర్యార్థం ఆర్టీసీ ఐదు బస్సులు నడుపుతోందని రీజనల్ మేనేజర్ పీవీ రామారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రోజూ నగరం నలువైపులా నుంచి వెళ్లే ఉద్యోగులకు మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఏర్పాటుచేసి, ఆయా సర్వీసులకు ప్రత్యేక రూట్‌ను కేటాయించి బస్టాప్‌లను ఏర్పాటుచేశారు. ఉద్యోగులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయా బస్సులు తిరిగి సాయంత్రం 5.30 వెలగపూడి నుంచి బయల్దేరతాయని వివరించారు.




---

# భక్తులకు సేవలందించాలి

- దేవాదాయ శాఖ మంత్రి మాణిక్యాలరావు
- మద్ది ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం

**కె.వి.రమణారావు, రాజధాని ప్రతినిధి, జంగారెడ్డిగూడెం :**

భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా సేవలందిస్తూ ధర్మకర్తలి మండలి సభ్యులు భక్తులకు స్వామి దర్శనం కలిగేలాగ చూడాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయగూడెంలోని శ్రీమద్ది ఆంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యుల ప్రమాణస్వీకారం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి మాణిక్యాలరావు, రాష్ట్ర స్త్రీశిశు సంక్షేమ శాఖా మంత్రి పీతల సుజాత పాల్గొన్నారు. మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ ధర్మకర్తల మండలి సభ్యులు సేవలకుగా భావించి దేవునికి సేవలందించాలని అన్నారు. తిరుపతిలో శ్రీకృష్ణదేవరాయలు ద్వారపాలకునిగా విగ్రహాలను ఏర్పాటుచేసుకుని భక్తులకు సేవలందించిన విషయాన్ని గుర్తుచేశారు. భక్తులకు సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో తమను నియమించారని భావించాలని ధర్మకర్తలకు హితవు పలికారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా తాడేపల్లిగూడెంకు చెందిన ఇందుకూరి రంగరాజు (చంటరాజు) ఎన్నిక కావడం హర్షించదగ్గ విషయమని అన్నారు.

ఆయన గతంలోనే మద్ది ఆలయానికి ఎ.2.89 సెంట్ల భూమిని దానంగా ఇచ్చారని తెలిపారు. ఆయనను నియమించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడుకు, సహకరించిన మంత్రి సుజాతకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా ధర్మకర్తగా నియమింపబడిన పంతెన సత్యనారాయణ పాపరాజు (రాజవరం) కూడా వారి స్వగ్రామంలో రామాలయం అభివృద్ధికి భూమిని విరాళంగా ఇచ్చి అందించిన సేవలను గుర్తుచేశారు. రాష్ట్ర మంత్రి పీతల సుజాత మాట్లాడుతూ దేశంలో ఆంజనేయస్వామి భక్తులు ఎక్కువని తెలియపరుస్తూ, మద్ది దేవాలయ ప్రాముఖ్యతను వివరించారు. నూతన ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో మరింత అభివృద్ధి చెందాలని తెలిపారు. భక్తులకు అన్ని సౌకర్యాలను కల్పించవలసి ఉందన్నారు.



మద్దిలో ప్రమాణ స్వీకారం చేస్తున్న నూతన ధర్మకర్తలి మండలి సభ్యులు

ఆలయ కార్య నిర్వహణా ధికారి పెన్మెత్స విశ్వ నాథరాజు (శివ) ఆలయ మర్యాదలతో రాష్ట్ర మంత్రులు మాణక్యాలరావు, సుజాతలకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. దేవాదాయ జిల్లా సహాయ కమిషనర్ సీహెచ్.ప్రసాద్ నూతన ధర్మకర్తల మండలి సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ధర్మకర్తల మండలి చైర్మన్‌గా ఇందకూరి రంగరాజు (చంటి రాజు), సభ్యులు వెంకటా చార్యులను ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శీలం రామచంద్రరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శరణాల మాలతీరాణి, బీజేపీ సీనియర్ నాయకులు మల్లాది సీతారామారావు, అర్జుల మురళి, పెనుమర్తి రామ్‌కుమార్, దల్లి కృష్ణారెడ్డి, గంటా రామారావు, అట్లూరి రామ్మోహన్‌రావు, ఎస్ఎస్ ఇస్మాయిల్, డీఎస్‌పీ జె.వెంకట్రావు, జంగారెడ్డిగూడెం ఛాంబర్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, కార్యదర్శులు చామర్తి శ్రీరాములు, రాజాన పండు, నంబూరి రామ చంద్రరాజు, అబ్బిన దత్తాత్రేయ, మద్దిపాటి నాగేశ్వరరావు, చిట్రోజు తాతాజి, బల్లిన నిర్మలాకిషోర్, పాల్గొన్నారు.

---

# రాజధానిలో కార్యాలయాల ఏర్పాటు ఎప్పటికి జరిగేనో?

**రాజధాని, ప్రతినిధి - తుళ్ళూరు :** రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల ఏర్పాటు ఎప్పటికి జరిగేనో అన్న చర్చ జోరుగా సాగుతోంది. రాజధాని ప్రాంతంలోని 29 గ్రామాలలో ప్రభుత్వం రాజధాని నిర్మాణ నిమిత్తం భూములను సమీకరించేందుకు సీఆర్‌డీఏ (రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ)ను ఏర్పాటు చేసింది. సీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ప్రభుత్వం 29 గ్రామలలో 33 వేలకు పైగా భూములను సమీకరించింది.ఈ నేపథ్యంలో రాజధాని ప్రాంతంలో, సంస్థలు, కార్యాలయాలను నెలకొల్పేందుకు ప్రభుత్వ, ప్రైవేట సంస్థలతో పాటు జాతీయ స్థాయి విద్యా సంస్థలను రాజధానిలో నెలకొల్పేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు చాలా కాలంగా ప్రచారం జరుగుతోంది. ప్రతిష్టాత్మకమైన యన్.ఐ.డి. క్యాంపస్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ తదితర సంస్థల ఏర్పాటుకు సంబంధించి సీఆర్‌డీఏకు ప్రతి పాదనలు అందినట్లు సమాచారం. గత ఏడాది ఎక్సైజ్ శాఖ రాష్ట్ర కార్యాలయాన్ని రాజధాని ప్రాంతంలో ఏర్పాటు చేసేందుకు అనువైన పరిస్థితులపై ఆ శాఖ ఉన్నతాధికారులు ప్రయత్నాలు జరిపారు.ఆ శాఖ రాష్ట్ర కమీషనర్ శ్రీనివాస, శ్రీనరేష్, డిప్యూటీ కమీషనర్ కొల్లాయప్ప తదితరులు రాజధాని ప్రాంతంలో పర్యటించారు. ఆ తరువాత కమ్యూనికేషన్ రంగంలో ప్రభుత్వ రంగం సంస్థ బిఎస్.ఎన్.యల్ కార్యాలయాన్ని కూడా ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇప్పటికే ప్రచారం జరుగుతోంది. రాజధాని ప్రాంతంలో ప్రతి 5 కి.మీ॥లకు ఒక సెల్ టవర్ నిర్మాణానికి భూమ కేటాయించాల్సినదిగా ఆ శాఖ ఉన్నతాధి కారులు సీఆర్‌డీఏ అధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు చెబుతున్నారు. పోలీసు శాఖ కూడా ఇదే యోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగు తోంది. పోలీసు ఉన్నతాధికారులు సమావేశాలు నిర్వ హించేందుకు వీలుగా రాజధాని ప్రాంతం తుళ్లూరులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. గుంటూరు రేంజ్ ఐజీ యన్. సంజయ్ గత ఏడాది తుళ్ళూరు పోలీసుస్టేషన్ పై అంతస్థులో నిర్మించిన కాన్ఫరెన్స్ హాలును ప్రారంభించిన అనంతరం కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన స్థలం కోసం అన్వేషణ జరిపిన విషయాన్ని పలువురు గుర్తుచేస్తున్నారు. రాజధానిలో నూతన హైకోర్టు నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించేందుకు ఇటీవల తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.భోసాలే రాజధాని ప్రాంతంలో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో గత నెలలో రాజధాని ప్రాంతంలో సీడ్ క్యాపిటల్ రహదారి నిర్మాణంకు శంకుస్థాపన, తాత్కాలిక సచివా లయానికి అనుసంధానంగా పలు రోడ్ల నిర్మాణం, రైతులకు ప్లాట్లు పంపిణీ తదితర కార్యా క్రమాల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని ప్రాంతంలో పలు సంస్థలు, కార్యాలయాలు ప్రారంభించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ప్రకటించారు.ఈ నేపథ్యంలో రాజధానిలో ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, సంస్థల ఏర్పాటు ఎప్పటికి జరిగేనో అన్న చర్చ రాజధాని ప్రాంతంలో జోరుగా సాగుతోంది.




## విలేకర్లు , అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు

# కావలెను

నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి ప్రాంతంలోని రాయపూడి నుంచి వెలువడుతున్న 'రాజధాని వార్తలు' తొలి తెలుగు మల్టీకలర్ వారపత్రికకు విలేకర్లు, అడ్వర్‌టైజ్‌మెంట్ ఎగ్జిక్యూటివ్‌లు కావలెను. వివరములకు సంప్రదించగలరు.

రాజధాని వార్తలు

E- mail : info@rajadhanivartalu.com
www.rajadhanivartalu.com
FB: facebook.com/rajadhaniv

cell
94406 62699,
96768 44442


Printed, Published and Owned by Pattan Hussain Khan, Published at 6-45/1, Rayapudi Post, Thullur Mandal, Guntur District, AP 522237. Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, AP. Editor : Pattan Hussain Khan, Cell: 9440662699, Email: info@rajadhanivartalu.com, RNI No. APTEL / 2015 / 66622.